www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

గురువారం | 11-9-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 164 | వరంగల్

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, భాద్రపదమాసం, బహుళపక్షం; తిథి: చవితి మ.12:46 తదుపరి పంచమి; నక్షత్రం: అశ్విని మ.1:58 తదుపరి భరణి; వర్జ్యం: ఉ.10:18-11:46, రా.10:46-రా.12:14, దుర్ముహూర్తం: ఉ.10:09-10:58, మ.3:02-3:50; అమృతఘడియలు: ఉ.7:23-8:51; రాహుకాలం: మ.1:30-3:00, సూర్యోదయం: 6:06; సూర్యాస్తమయం: 6:17

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

నేపాల్ తాత్కాలిక అధినేతగా సుశీల కర్కి!

ఆ దేశ సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్‌ను ఎంపిక చేసుకున్న ఆందోళనకారులు

- దేశవ్యాప్తంగా భద్రత సైన్యం చేతుల్లోకి
- నిరసనకారులు చర్చలకు రావాలని అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పిలుపు
- రాజ్యాంగాన్ని మార్చాలి.. నేతల ఆస్తుల్ని జాతీయం చేయాలి: ఆందోళనకారులు
- ఢిల్లీలో తెలంగాణ ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్



కఠ్మాండూ, సెప్టెంబర్ 10: యువత ఆందోళనలతో అట్టుడికిన నేపాల్‌లో పరిస్థితులు కుదుటపడుతున్నాయి. ప్రధాని కేపీ శర్మ ఓలి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని గద్దెదింపిన ఆందోళనకారులు.. ఆ దేశ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కిని తాత్కాలిక

మిగతా 2వ పేజీలో...

ఆ అధికారం

సుప్రీంకు ఉంది

రాష్ట్రపతి, గవర్నర్ల అధికారాల పరిధిపై సలహా ఇవ్వొచ్చు



- బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో ఉంచడం సరికాదు
- గవర్నర్‌కు విచక్షణాధికారాలు ఇచ్చి రాష్ట్రాల అధికారాలను పలుచన చేయకూడదు: సుప్రీంలో తెలంగాణ సర్కార్ వాదన
- 1970 నుంచి 90% బిల్లులకు నెలలోపే ఆమోదం
- 20 బిల్లులకు మాత్రమే గవర్నర్లు ఆమోదం ఇవ్వలేదు
- ఆర్టికల్ 200లోని 'ఆమోదం నిలిపివేత'.. తాత్కాలికం కాదు
- గవర్నర్లు కేవలం పోస్టుమ్యాన్లు కారు: ఎస్‌జీ తుషార్ మెహతా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల పరిధిపై సలహా ఇచ్చే అధికారం సుప్రీంకోర్టుకు ఉన్నదని తెలంగాణ సర్కారు సర్వోన్నత న్యాయస్థానంలో వినిపించిన వాదనల్లో పేర్కొంది. రాష్ట్రపతి, గవర్నర్ ఏ బిల్లుకైనా ఆమోదం తెలపకుండా నిరవధికంగా పెండింగ్‌లో ఉంచడం సరైంది కాదని స్పష్టం చేసింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతికి, గవర్నర్లకు గడువును విధించడంపై రాష్ట్రపతి లేవనెత్తిన ప్రశ్నలకు సంబంధించి సుప్రీంకోర్టు బుధవారం తన విచారణ కొనసాగించింది. భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఎదుట తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. గవర్నర్‌కు విచక్షణాధికారాలు ఇచ్చి రాష్ట్రాల అధికారాలను పలచన చేయడం సరికాదని ఆయన వాదించారు. మంత్రి మండలి సలహా మేరకే గవర్నర్ వ్యవహరించాలని ఆర్టికల్ 200తో సహా అన్ని అధికరణలూ సూచిస్తున్నాయని నిరంజన్ రెడ్డి గుర్తుచేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మంత్రి మండలి.. గవర్నర్‌కు తప్పుడు సలహా ఇచ్చే అవకాశమే లేదని ఆయన చెప్పారు. మంత్రి మండలి సలహా లభించని సమయంలోనే

మిగతా 14వ పేజీలో...

మన రాజ్యాంగాన్ని చూస్తే గర్వంగా ఉంది

నేపాల్‌లో పరిస్థితులను ప్రస్తావిస్తూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్య

2



కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి

'గాంధీ సరోవర్'కు 98.20 ఎకరాలు

ప్రాజెక్టు కోసం రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించండి

- రాజ్‌నాథ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ వినతి
- మూసీ, ఈసా సంగమం వద్ద ప్రాజెక్టు
- ధ్యాన గ్రామం, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మిస్తామని వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు కేటాయించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బుధవారం రక్షణ మంత్రిని ఆయన అధికారిక నివాసంలో రేవంత్‌రెడ్డి కలిశారు. మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు తెలిపారు. గాంధీసర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మించబోతున్నామని, ఇందుకోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో గాంధీ

మిగతా 14వ పేజీలో...

ఫ్యూచర్‌సిటీ టు అమరావతి

211 కి.మీ

గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే అలైన్‌మెంట్ దాదాపు ఖరారు



- ఫ్యూచర్ సిటీకి దగ్గర్లోని తిప్పారెడ్డిపల్లి వద్ద కుడివైపు నుంచి రోడ్డు ప్రారంభం
- అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు రోడ్డు
- మొత్తం పొడవు 297 కిలోమీటర్లు.. 2 కొత్త వంతెనలు
- ప్రస్తుత బెజవాడ మార్గంతో పోల్చితే 57 కి.మీ తక్కువ
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో డ్రైపోర్టు
- గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నుంచి డ్రై పోర్టుకు కొత్త రోడ్డు

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-అమరావతి మధ్య ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ మార్గందిశగా కీలక అడుగు పడింది. దీనికి సంబంధించిన అలైన్‌మెంట్ దాదాపు ఖరారైంది. ఎక్కడి నుంచి ఎక్కడివరకు, ఎటువైపు నుంచి నిర్మించనున్నదీ స్పష్టత వచ్చింది. ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్‌ఆర్)- రీజనల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) మధ్యలో ప్రభుత్వం ప్రతిపాదించిన భారత్ ఫ్యూచర్ సిటీ (ముచ్చర్ల)కు సమీపంలోని తిప్పారెడ్డిపల్లికి కొంత దూరంలో ఈ రహదారి ప్రారంభం కానుంది. ప్రస్తుత విజయవాడ రహదారికి కుడివైపుగా ఇది కొనసాగుతుంది. ఏపీలోని అమరావతి మీదుగా బందరు పోర్టుకు అనుసంధానం అవుతుంది. ఈ మేరకు ప్రాథమికంగా రూపొందించిన అలైన్‌మెంట్ వివరాలు 'ఆంధ్రజ్యోతి'కి లభించాయి. దాని ప్రకారం ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతి వరకు 211 కిలోమీటర్ల దూరమే ఉండనుంది. ప్రస్తుత హైదరాబాద్-విజయవాడ మార్గంతో పోలిస్తే ఇది 57 కి.మీ తక్కువ. ప్రస్తుత మార్గంలో ప్రయాణానికి నాలుగున్నర గంటలు పడుతోంది. కొత్త ఎక్స్‌ప్రెస్ వేలో రెండున్నర గంటల్లోనే చేరుకోవచ్చని అంచనా. కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్

మిగతా 9వ పేజీలో...

తెలంగాణ మీదుగా 3 హైస్పీడ్ రైలు మార్గాలు!

- ఇప్పటికే హైదరాబాద్- చెన్నై, హైదరాబాద్-బెంగళూరుకు ప్రాథమిక అలైన్‌మెంట్లు సిద్ధం
- హైదరాబాద్-అమరావతిపై ప్రతిపాదనలు.. నేడు సీఎం సమీక్ష

మూసీ అభివృద్ధికి ఏడీబీ నిధులు

- రుణం పొందేందుకు కేంద్రం సూత్రప్రాయ అనుమతి
- రూ.4100 కోట్ల రుణం తీసుకోనున్న తెలంగాణ సర్కార్
- ఏడీబీ ప్రతినిధులతో పురపాలక శాఖ ఒప్పందం

9



మోహన్ భగవత్.. కరుణార్ద్ర నేత!

- సామాజిక శ్రేయస్సు కోసం 'పంచ పరివర్తన్' అందించారు
- సంఘ్ ప్రస్థానంలో ఆయన పాత్ర విప్లవాత్మకం
- ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు
- ఆయనకు 75వ జన్మదిన శుభాకాంక్షలు

మోదీ ప్రత్యేక వ్యాసం.. ఎడిట్ పేజీలో

బిహార్‌పై కేంద్రం వరాల జల్లు

- రూ. 4,447 కోట్లతో 4 లేన్ల హై స్పీడ్ కారిడార్‌కు ఆమోదం
- రూ. 3,169 కోట్లతో రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు ఆమోదం

2

పిడుగుపాట్లకు 9 మంది బలి

- పొలం పనుల్లో ఉన్న రైతులు, కూలీలపై పిడుగుల మృత్యుపాశం
- గద్వాలలో ఒకేచోట ముగ్గురి మృతి
- నిర్మల్‌లో రైతు దంపతులతో పాటు వారి బంధువు మృత్యువాత.. వ్యక్తి ఫోన్లో మాట్లాడుతుండగా దగ్గర్లో పిడుగు.. మృతి

14

రాజీనామా చేసి.. పోటీ చేద్దాం.. గెలుపెవరిదో చూద్దాం

- కిషన్‌రెడ్డికి రాజాసింగ్ సవాల్
- ఆయన కనుసన్నల్లోనే కమిటీ ఏర్పాటు
- ఈ కమిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రతిన

14

మోదీతో మాట్లాడేందుకు

ఎదురుచూస్తున్నా



- వాణిజ్యంపై సంప్రదింపులు జరుగుతున్నాయ్
- ట్రూత్ సోషల్‌లో డొనాల్డ్ ట్రంప్ పోస్టులు
- భారత్-అమెరికా సహజ భాగస్వాములు
- ట్రంప్ పోస్టులపై మోదీ సానుకూల స్పందన

న్యూఢిల్లీ, వాషింగ్టన్, సెప్టెంబరు 10: భారత్‌పై సుంకాల రంకెలు వేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యమధ్యలో మెత్తటి మాటలు మాట్లాడుతున్నారు. ఇందులో భాగంగా.. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య చర్చల్లో అడ్డంకులను తొలగించడానికి తన యంత్రాంగం సంప్రదింపులు జరుపుతోందంటూ ట్రూత్ సోషల్‌లో తాజాగా పోస్ట్ పెట్టారు. దీనిపై రాబోయే వారాల్లో తన స్నేహితుడైన ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానంటూ పోస్ట్‌లో ప్రస్తావించారు. చర్చలు రెండు దేశాలకూ సత్ఫలితాలిస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రంప్ చేసిన సోషల్ మీడియా పోస్ట్‌పై మోదీ స్పందించారు. భారత్-అమెరికా సన్నిహిత స్నేహితులని, సహజ భాగస్వాములని ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. వాణిజ్య చర్చలు త్వరగా ముగించేందుకు రెండు దేశాలు యత్నిస్తున్నాయని చెప్పారు. తాను కూడా ట్రంప్‌తో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానన్నారు. రెండు దేశాల ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తామని చెప్పారు.

భారత్-చైనాలపై 100% సుంకాలు వేయండి

- ఈయూను కోరిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- భారత్‌తో అసంబద్ధమైన వాణిజ్యం కోరుకోం
- మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేసిన పీటర్ నవారో

2



గ్రూప్-1పై అప్పీలుకు!

- హైకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం
- అదే దారిలో తుది జాబితా అభ్యర్థులు.. సుప్రీంకోర్టుకూ వెళ్లేందుకూ సన్నద్ధం
- గుదిబండలా మారిన గ్రూప్-1.. స్వరాష్ట్రంలో ఒక్క నియామకమూ లేదు
- పరీక్ష నిర్వహణలో కమిషన్ ఘోర వైఫల్యం
- గ్రూప్-1పై కేసులతో గ్రూప్-2, 3 నియామకాలూ జాప్యం

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీలుకు వెళ్లాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్ణయించింది. ప్రిలిమినరీ పరీక్షలు, మెయిన్ పరీక్షలు పూర్తయి.. అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత మాత్రమే మిగిలి ఉన్న దశలో ఈ తీర్పు రావడంతో.. దీనిపై కమిషన్ బుధవారం న్యాయనిపుణులతో చర్చించింది. అనంతరం హైకోర్టు తీర్పు, దాని పర్యవసానాలపై కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిసింది. దీనిపై ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే కమిషన్ రివ్యూ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. మరోవైపు గ్రూప్-1 తుది జాబితాలో చోటు సాధించిన అభ్యర్థులు కూడా సింగిల్ జడ్జి ధర్మాసనం తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లే యోచనలో ఉన్నారు. అక్కడ కూడా న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టుకూ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా.. గ్రూప్-1 పరీక్ష ఫలితాల రద్దుతో గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల

మిగతా 9వ పేజీలో...



సన్నన్నం మస్త్ సుమీ

మార్కెట్లో తగ్గిన సన్నబియ్యం ధరలు

- సగటున క్వింటాలుకు రూ.వెయ్యి దాకా..
- ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం వల్లే..
- రేషన్‌లో దొరుకుతుండడంతో తగ్గిన సన్నాల కొనుగోళ్లు

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సన్నబియ్యం కొనుగోలుదారులకు గొప్ప ఊరట. బహిరంగ మార్కెట్లో సన్నబియ్యం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఆరు నెలల క్రితం క్వింటాలుకు రూ.ఐదారు వేలు పెడితేగానీ దొరకని సన్నబియ్యం.. ఇప్పుడు రూ.నాలుగైదు వేల లోపే లభ్యమవుతున్నాయి. సగటున అన్నిరకాల సన్నబియ్యం ధర క్వింటాలుకు రూ.వెయ్యి దాకా తగ్గింది. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుండడమే ఇందుకు కారణం. ఇదివరకు రేషన్ షాపుల్లో ఇచ్చే దొడ్డుబియ్యం తీసుకొని, దళారులకు అమ్ముకొని, ఆ డబ్బులకు మరింత సొమ్ము జమచేసి.. సన్నబియ్యం కొనుగోలు చేసే వారంతా ఈ ప్రక్రియకు స్వస్తి చెప్పారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యాన్నే తింటున్నారు. ఈ ప్రభావం

మిగతా 3వ పేజీలో...



రాజీపడని జాతీయవాదిని

- గవర్నర్‌గా జ్ఞాపకాలు పదిలం: సీపీ రాధాకృష్ణన్
- ఉప రాష్ట్రపతిగా రేపు ప్రమాణ స్వీకారం
- రాధాకృష్ణన్‌ను కలిసిన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్.. తనను తాను 'రాజీపడని జాతీయవాది'గా పేర్కొన్నారు. మహారాష్ట్ర గవర్నర్‌గా 13నెలల పదవీ కాలం.. తన ప్రజా జీవితంలో అత్యంత సంతోషకరమైన దశగా మిగిలిపోతుందని, ఆ జ్ఞాపకాలు తనతోనే ఉంటాయని అన్నారు. 67 ఏళ్ల రాధా కృష్ణన్ మంగళవారం జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డిని 152ఓట్ల తేడాతో

మిగతా 2వ పేజీలో...

నిష్పక్షపాతంగా వ్యవహరించండి

- ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు కాంగ్రెస్ విజ్ఞప్తి
- భారత్, అమెరికాలు సహజ భాగస్వాములన్న ప్రధాని వ్యాఖ్యలపై ఎద్దేవా

2

బోధన్‌లో ఐఎస్ లింకులు!

- పట్టణ యువకుడికి ఉగ్రవాద సంస్థతో సంబంధాలు!
- రాంచీ వ్యక్తి ఇచ్చిన సమాచారంతో ఆ యువకుడి అరెస్టు.. పిస్టల్ స్వాధీనం
- విచారణకు ఢిల్లీకి తీసుకెళ్లిన పోలీసులు

నిజామాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఉగ్ర లింకులు కలకలం సృష్టించాయి. ఉగ్రసంస్థ ఐఎస్‌తో సంబంధాలు ఉన్నాయన్న కారణంతో బోధన్ పట్టణం ఆచన్‌పల్లిలోని ఆనీసా నగర్ కాలనీకి చెందిన ఓ యువకుడిని బుధవారం ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. జులాయిగా తిరిగే ఆ యువకుడు ఆన్‌లైన్ ద్వారా ఉగ్రసంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో అషర్ డానిష్ అనే వ్యక్తిని అరెస్టు చేయగా అతడు ఇచ్చిన సమాచారం మేరకు.. ఢిల్లీ పోలీసులు నెల రోజులుగా బోధన్‌లో నిఘా పెట్టారు. ఈ క్రమంలో యువకుడిని

మిగతా 14వ పేజీలో...

రాజీపడని జాతీయవాదిని

(మొదటిపేజీ తరువాయి)

ఓడించిన సంగతి తెలిసిందే. ఆయన ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టడానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ నెల 12న రాష్ట్రపతి ముర్ము రాధాకృష్ణన్‌తో ప్రమాణస్వీకారం చేయిస్తారని అధికారులు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రపతిభవన్‌లో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా, ఉపరాష్ట్రపతి రాధా కృష్ణన్‌తో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బుధవారం న్యూఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో వీరి భేటీ జరిగింది. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా రాధాకృష్ణన్‌కు.. సుదర్శన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించండి: కాంగ్రెస్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కు కాంగ్రెస్ పార్టీ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రాజ్యసభ ఛైర్మన్‌గా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరింది. ఈమేరకు ఆ పార్టీ జనరల్ సెక్రటరీ, కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జైరాం రమేష్ బుధవారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సమయంలో దేశ ప్రథమ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విలువైన మాటలను ఆయన గుర్తు చేశారు. 1952 మే 16న రాజ్యసభ తొలి సమావేశంలో సర్వేపల్లి మాట్లాడుతూ.. "నేను ఏ పార్టీకి చెందిన వాడిని కాదు.. సభ సంప్రదాయాలు, పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఉన్నత విలువలు కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది" అని పేర్కొన్నారని జైరాం వివరించారు. ఇలా తాను చెప్పినదాన్ని సర్వేపల్లి తుచ తప్పకుండా ఆచరించారని గుర్తుచేశారు. కాగా భారత్, అమెరికా సహజ భాగస్వాములని మోదీ పేర్కొనడంపై బుధవారం కాంగ్రెస్ పార్టీ స్పందించింది. అదే నిజమైతే ట్రంప్ తాను వాణిజ్యాన్ని ఆయుధంగా ఉపయోగించి భారత్-పాకిస్థాన్‌లను కాల్పుల విరమణకు ఒప్పించానని 35 సందర్భాల్లో ఎలా పేర్కొన్నారని ప్రశ్నించింది. ఇది కూడా సహజ భాగస్వామ్యమేనా.. అని ఎద్దేవా చేసింది.

ఉపరాష్ట్రపతి భద్రత బాధ్యత సీఆర్‌పీఎఫ్‌కు

▸ ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికలతో చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ఉపరాష్ట్రపతి భద్రత బాధ్యతను కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (సీఆర్‌పీఎఫ్)కు అప్పగించారు. ఇకపై సీఆర్‌పీఎఫ్ సాయుధ దళాలు ఉపరాష్ట్రపతికి జెడ్ ప్లస్ భద్రతను కల్పించనున్నాయి. ఈ విషయంలో కేంద్ర సాయుధ పోలీసు దళానికి (సీఏపీఎఫ్) కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. ఉపరాష్ట్రపతికి దాడుల ముప్పు పొంచి ఉందన్న నిఘా విభాగం హెచ్చరికల నేపథ్యంలో సెక్యూరిటీ బాధ్యతను ఢిల్లీ పోలీసుల నుంచి సీఆర్‌పీఎఫ్‌కు బదలాయించారు. బుధవారం నుంచే సీఆర్‌పీఎఫ్ బాధ్యత తీసుకుంటుందని సమాచారం. ఇకపై 24 గంటలూ ఉపరాష్ట్రపతికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన సీఆర్‌పీఎఫ్ కమాండోలు జడ్ ప్లస్ రక్షణ కల్పిస్తారు. జెడ్ ప్లస్ సెక్యూరిటీలో 55 మందికి పైగా సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో పాటు ఎస్కార్ట్, సహకార సిబ్బంది కూడా ఉంటారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ: రాహుల్

న్యూఢిల్లీ/రాయ్‌బరేలీ, సెప్టెంబరు 10: ఉపరాష్ట్రపతి ఎన్నికలో కూడా ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఎన్‌డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 'ఇండీ' కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంపై బుధవారం రాయ్‌బరేలీలో ఓ ఆంగ్ల చానల్ ప్రతినిధి ఆయన్ను ప్రశ్నించగా.. బీజేపీ దేశవ్యాప్తంగా ఓట్లు దొంగిలిస్తోందని ఆయన బదులిచ్చారు. ఓట్ల దొంగ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. మరోవైపు, ఉపరాష్ట్రపతి ఎన్నికలో 'ఇండీ' కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి అనుకున్నదాని కంటే తక్కువ ఓట్లు రావడంపై కాంగ్రెస్ అసంతృప్తిగా ఉంది. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఉద్ధవ్ శివసేన, డీఎంకే ఎంపీల్లో కొందరు క్రాస్‌ఓటింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై విచారణ జరపాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మహారాష్ట్ర నుంచి 7 ఓట్లు ఎన్‌డీఏకి క్రాస్ అయినట్లు సమాచారం. కాంగ్రెస్ నుంచి నలుగురు, ఉద్ధవ్ సేన నుంచి ముగ్గురు రాధాకృష్ణన్‌కు ఓటేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన తమిళనాడువాసి కావడంతో.. కొందరు డీఎంకే సభ్యులు కూడా ఆయనకు ఓటేసి ఉంటారని తెలుస్తోంది.

ఏడాదిలో ఆటగాళ్ల అరటిపండ్ల కోసం 35 లక్షలు

డెహ్రాడూన్, సెప్టెంబరు 10: ఉత్తరాఖండ్ క్రికెట్ అసోసియేషన్ (సీఏయూ) దుబారా ఖర్చులపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆటగాళ్ల కోసం అరటిపండ్లపై ఏకంగా రూ.35 లక్షలు ఖర్చు చేశారంటూ ఆడిట్ నివేదికలో పేర్కొనడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. క్రికెట్ టోర్నమెంట్ల నిర్వహణకు ప్రభుత్వం కేటాయించిన రూ.12 కోట్ల నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలను పరిశీలించిన హైకోర్టు మంగళవారం బీసీసీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై పూర్తి వివరాలతో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

బిహార్‌పై కేంద్రం వరాల జల్లు

నూఢిల్లీ, సెప్టెంబరు 10: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌పై కేంద్రం వరాల జల్లు కురిపించింది. న్యూఢిల్లీలో మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ 2 కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.4,447 కోట్లతో బక్సర్-భగల్పూర్ హై స్పీడ్ కారిడార్‌లో భాగంగా మొకమా-ముంగేర్ సెక్షన్‌లో 4 లేన్ల కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 82.4 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తారు. మరోవైపు రూ.3,169 కోట్లతో భగల్పూర్-దుమ్‌కా-రామ్‌పుర్‌హట్ రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.



పారిస్‌లో ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

రాజకీయ అస్థిరతపై ఫ్రాన్స్‌లో ప్రజాగ్రహం

▸ బ్లాక్ ఎవ్రీథింగ్ పేరుతో దేశవ్యాప్తంగా ఆందోళనలు
▸ 300మంది నిరసనకారుల అరెస్టు.. టియర్‌గ్యాస్ ప్రయోగం
▸ ఫ్రాన్స్‌లో ఏడాది కాలంలోనే నలుగురు ప్రధానుల మార్పు
▸ కొత్త ప్రధానిగా సెబాస్టియన్‌ను నియమించిన మేక్రాన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ఫ్రాన్స్‌లో ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరతలు దేశవ్యాప్త ఆందోళనలకు దారితీశాయి. బుధవారం ఆందోళనకారులు 'అన్నింటినీ అడ్డుకోండి'(బ్లాక్ ఎవ్రీథింగ్) అన్న నినాదంతో ఫ్రాన్స్ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలను నిర్వహించారు. రోడ్లను బ్లాక్ చేశారు. రైళ్లను అడ్డుకున్నారు. పోలీసులతో ఘర్షణలకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులు దాదాపు 300మంది నిరసనకారులను అరెస్టు చేశారు. దేశవ్యాప్తంగా 80వేల మంది పోలీసులు ఆందోళలను అదుపు చేసే విధుల్లో ఉన్నారు. ఒక్క పారిస్ నగరంలోనే 6వేల మందిని మోహరించారు. ఫ్రాన్స్ కొత్త ప్రధానిగా సెబాస్టియన్ బాధ్యతలు చేపట్టిన రోజే 'బ్లాక్ ఎవ్రీథింగ్' ఉద్యమం ఊపందుకోవడం గమనార్హం. 2024లో అధ్యక్షుడు మేక్రాన్ మధ్యంతర ఎన్నికలకు వెళ్లినప్పటి నుంచి ఫ్రాన్స్‌లో రాజకీయ అస్థిరత నెలకొంది. సెబాస్టియన్‌తో కలిపితే ఏడాది కాలంలో ఫ్రాన్స్‌లో నలుగురు ప్రధాన మంత్రులు మారారు. మరోవైపు, ఫ్రాన్స్ ద్రవ్య లోటు రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సెబాస్టియన్‌కు ముందున్న ప్రధాని ఫ్రాంకోయిస్.. పెన్షన్లు నిలిపివేయడం, ప్రభుత్వ సెలవు దినాలను తగ్గించడం లాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. తర్వాత పార్లమెంటులో విశ్వాస పరీక్షలో ఆయన ఓడిపోయారు. ఫలితంగా ఆయన ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. తర్వాత అధ్యక్షుడు మేక్రాన్ రక్షణ మంత్రి, తనకు నమ్మకస్థుడైన సెబాస్టియన్‌ను ప్రధానిగా నియమించారు.

నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ
అధినేతగా సుశీల కర్కి!

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ నేతగా ఎంపిక చేసుకున్నారు. ఆమె ఆధ్వర్యంలోనే సైన్యంతో చర్చలు జరపాలని నిర్ణయించారు. నేపాల్‌లో హింసాత్మక రూపం తీసుకున్న ఆందోళనలను నియంత్రించేందుకు నేపాల్ సైన్యం పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. మంగళవారం అర్ధరాత్రి నుంచే దేశవ్యాప్తంగా భద్రతను తమ చేతిలోకి తీసుకుంది. ఆందోళనలపై ఆంక్షలు విధించింది. గురువారం ఉదయం వరకు అమల్లో ఉండేలా కర్ఫ్యూ ప్రకటించింది. ఆందోళనకారులే కాదు ప్రజలెవరూ బయటికి రావొద్దని హెచ్చరించింది. ఈ క్లిష్ట సమయంలో కొందరు సంఘ విద్రోహ శక్తులు దోపిడీలు, విధ్వంసాలకు పాల్పడుతున్నారని.. సాధారణ ప్రజలకు, ప్రభుత్వ ఆస్తులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఇలాంటివి జరగకుండా ఉండేందుకే కర్ఫ్యూ తదితర చర్యలు చేపట్టినట్టు ప్రకటించింది. ఆందోళన సమయంలో ఎత్తుకుపోయిన తుపాకులు, బుల్లెట్లు, ఇతర ఆయుధాలను సమీపంలోని పోలీస్ స్టేషన్లలో అప్పగించాలని, లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. శాంతిని పునరుద్ధరించడంలో ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేసింది. సైన్యం చేపట్టిన చర్యలతో బుధవారం నేపాల్ రాజధాని కాఠ్మండూ నిర్మానుష్యంగా మారింది. ఎక్కడ చూసినా సాయుధ బలగాలు కాపలా కాస్తూ కనిపించాయి. ఇక వ్యాపార సంస్థల్లో దోపిడీలు, ఆయుధాల అపహరణ, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి పాల్పడిన 27 మందిని అరెస్టు చేశామని, 31 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని అధికారులు ప్రకటించారు. మరోవైపు ఆందోళనల సమయంలో నేపాల్‌లోని జైళ్ల నుంచి 13.5 వేల మంది ఖైదీలు తప్పించుకున్నట్టు నేపాల్ పోలీసులు ప్రకటించారు. వారిలో కొందరు సరిహద్దుల మీదుగా భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అలా వస్తున్న ఐదుగురిని భారత బలగాలు పట్టుకుని నేపాల్‌కు అప్పగించాయి. ఇక బైజ్‌నాథ్ పట్టణంలో తప్పించుకునే క్రమంలో ఐదుగురు బాల నేరస్తులు మరణించారు. కాగా, ఆందోళనకారుల దాడి భయంతో నేపాల్ మంత్రి భండారీ అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను ఇంట్లోనే వదిలేసి పారిపోయారు. ఆయన కోసం వచ్చిన ఆందోళనకారులు.. ఆమె దుస్థితి చూసి, తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్పించడం గమనార్హం.

చర్చలకు రావాలని పిలుపు

ఇంకా రక్తపాతం వద్దని, తమ డిమాండ్లపై చర్చలకు రావాలని ఆందోళనకారులకు నేపాల్ అధ్యక్షుడు రాంచంద్ర పౌడెల్ విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాలు ప్రశాంతంగా ఉండాలని, దేశానికి మరింత నష్టం కలగకుండా చూడాలని కోరారు. ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ కూడా ఆందోళనకారులు చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. ఆందోళనల్లో మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.



జైలు నుంచి పారిపోయిన ఖైదీలను అదుపులోకి తీసుకున్న నేపాల్ సైన్యం

మన రాజ్యాంగాన్ని చూస్తే గర్వంగా ఉంది

▸ నేపాల్‌లో పరిస్థితులను ప్రస్తావిస్తూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: నేపాల్‌లో ఆందోళనలు, హింసాత్మక ఘటనలపై సీజేఐ జస్టిస్ గవాయ్ స్పందించారు. బిల్లులను గవర్నర్లు ఆమోదించడం, ఇందుకు కాలపరిమితి విధింపునకు సంబంధించిన అంశంపై బుధవారం విచారణ జరుగుతుండగా ఆయన నేపాల్‌లో ఆందోళలను ప్రస్తావించారు. "పొరుగుదేశాల్లో పరిస్థితులను చూడండి. నేపాల్‌లో ఏం జరుగుతుందో గమనించండి. వాటిని చూస్తుంటే మన రాజ్యాంగం గొప్పతనం అర్థం అవుతుంది. రాజ్యాంగం పట్ల గర్వంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. గతంలో బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వం కూలిపోవడం, ప్రస్తుతం నేపాల్‌లో పరిస్థితులపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

విమానాశ్రయంలో రాకపోకలు ప్రారంభం

నేపాల్‌లోని కీలకమైన త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాకపోకలను బుధవారం సాయంత్రం నుంచి పునరుద్ధరించారు. అల్లర్లతో నేపాల్‌లో చిక్కుకుపోయిన విదేశీయులు, పర్యాటకులు తిరిగి వెళ్లేందుకు మార్గం సుగమమైంది. నేపాల్‌లో చిక్కుకుపోయిన విదేశీయులు సమీపంలోని పోలీస్ స్టేషన్లతో, విమాన యాన సంస్థలతో సంప్రదించాలని అధికారులు సూచించారు.

ఆ ఒక్క ప్రమాదంతో.. ఆగ్రహం అగ్నిపర్వతమైంది!

సోషల్ మీడియా వేదికలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంపై మొదట సాధారణంగా నిరసనలు సాగాయి. 'జనరేషన్ జెడ్' పేరుతో యువత ర్యాలీలు తీశారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 6న ఆ దేశ మంత్రి రామ్ బహదూర్ ప్రయాణిస్తున్న కారు 11 ఏళ్ల ఉషా మగర్ అనే బాలికను ఢీకొట్టింది. ఆమెకు తీవ్రంగా గాయాలయ్యాయి. కానీ మంత్రి పట్టించుకోకుండా వెళ్లిపోయారు. ఈ ఘటన వీడియో వైరల్‌గా మారింది. దీనికితోడు "ఇలాంటి ప్రమాదాలు మామూలే. ఆమెకు తగిన వైద్యం చేయిస్తాం" అని ప్రధాని కేపీ శర్మ ఓలి చులకనగా మాట్లాడటంతో యువతలో ఆగ్రహం పెల్లుబికింది. అప్పటికే ప్రభుత్వంలో అవినీతి, బంధుప్రీతి, నిరుద్యోగంతో నెలకొన్న ఆగ్రహం ఈ పరిణామాలతో అగ్నిపర్వతంలా మారింది.

నేపాల్‌లో చిక్కుకున్న మాడభూషి శ్రీధర్

నేపాల్‌లో తెలంగాణకు చెందిన ఇద్దరు ప్రముఖులు చిక్కుకుపోయారు. వేర్వేరు పనుల నిమిత్తం నేపాల్ వెళ్లిన కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నిరూప్ రెడ్డి.. ఆందోళనకర పరిస్థితుల వల్ల అక్కడ హోటళ్లలో తలదాచుకున్నారు. మాడభూషి శ్రీధర్ కుటుంబంతో సహా మొత్తం 27 మంది హైదరాబాద్ నుంచి తీర్థయాత్రలకు నేపాల్ వెళ్లారు. తాము కాఠ్‌మాండూ దగ్గరలో ఉన్న హోటల్‌లో క్షేమంగా ఉన్నట్లు శ్రీధర్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

నేపాల్ తొలి మహిళా చీఫ్ జస్టిస్ సుశీల



నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా ఆ దేశ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కిని ఆందోళనకారులు ఎన్నుకున్నారు. ఆందోళనకారుల గ్రూపులు, నిర్వాహకుల మధ్య సుమారు 4గంటల పాటు వర్చువల్‌గా జరిగిన సమావేశంలో ఈ నిర్ణయానికి వచ్చినట్టు కాఠ్మండూ స్థానిక వార్తా సంస్థ 'ఖబర్‌హబ్' వెల్లడించింది. నేపాల్ సుప్రీంకోర్టుకు మొదటి మహిళా చీఫ్ జస్టిస్ సుశీల కర్కి. 2016 జులైలో బాధ్యతలు చేపట్టిన ఆమె పలు ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబట్టారు. ముఖ్యంగా సీనియారిటీని పట్టించుకోకుండా చేసిన పోలీస్ చీఫ్ నియామకాన్ని కొట్టివేశారు. పాలన వ్యవస్థలో అతిగా జోక్యం చేసుకుంటున్నారంటూ అప్పటి ప్రభుత్వం.. సుశీల కర్కిపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టింది. కానీ అది ఆమోదం పొందలేదు. 2017 జూన్‌లో సుశీల రిటైరయ్యారు. నేపాల్‌లోని బిరాత్‌నగర్‌లో 1952లో జన్మించిన సుశీల కర్కి.. ఉత్తరప్రదేశ్‌లోని బనారస్ హిందూ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ డిగ్రీ చేశారు. తర్వాత నేపాల్‌లోని త్రిభువన్ వర్సిటీలో న్యాయశాస్త్రం చదివారు. చాలాకాలం మానవ హక్కుల సంఘాల్లో సభ్యురాలిగా పనిచేశారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడి గుర్తింపు పొందారు.



రాజ్యాంగాన్ని తిరగ రాయాల్సిందే..

దేశంలో భారీ స్థాయిలో సంస్కరణలు తీసుకురావాలని, వ్యవస్థలను మార్చాలని జెనరేషన్ జెడ్ ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన ఆందోళనకారులు అమరవీరులని, వారి కుటుంబాలకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కాలని పేర్కొన్నారు. నిరుద్యోగం, వలసలను అరికట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఆందోళనకారులు ప్రధానంగా ఆరు డిమాండ్లు పెట్టారు. అవి.. ప్రస్తుతమున్న ప్రజాప్రతినిధులు వెంటనే చట్టసభలన్నీ రద్దు చేయాలి. పారదర్శకంగా, స్వతంత్రంగా ఎన్నికలను నిర్వహించాలి. ప్రజలు నేరుగా ఎన్నుకునే వ్యక్తి ప్రభుత్వాధినేతగా ఉండాలి. పౌరులు, నిపుణులు, యువతకు భాగస్వామ్యం ఉండేలా రాజ్యాంగాన్ని పూర్తిగా తిరగరాయాలి. అక్రమ ఆస్తులన్నీ జాతీయం చేయాలి. విద్య, ఆరోగ్యం, న్యాయం, భద్రత, సమాచార వ్యవస్థల్లో సంస్కరణలు అమలు చేయాలి.

ఢిల్లీలో తెలంగాణ హెల్ప్‌లైన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. నేపాల్‌లో ఉంటున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు తమకు ఏదైనా సహాయం కావాలంటే తెలంగాణ భవన్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్(లైజన్ హెడ్) వందన(98719 99044), లైజన్ ఆఫీసర్ రక్షిత్(96437 23157), ప్రజా సంబంధాల అధికారి సీహెచ్ చక్రవర్తి(99493 51270) తమతమ ఫోన్ నెంబర్లలో అందుబాటులో ఉంటారని పేర్కొంది. బుధవారం వరకు అందిన సమాచారం ప్రకారం నేపాల్‌లోని తెలంగాణ పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల్లో అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, తప్పుడు ప్రచారాన్ని పట్టించుకోవద్దని సూచించింది.

రిటైర్మెంట్‌కు ఏడాది ముందు ఎన్‌పీఎస్‌లోకి మారొచ్చు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : యూపీఎస్(యనిఫైడ్ పెన్షన్ స్కీమ్) విధానాన్ని ఎంపిక చేసుకున్న ఉద్యోగులు తిరిగి ఎన్‌పీఎస్(నేషనల్ పెన్షన్ సిస్టమ్)లోకి మారవచ్చునని ఈపీఎఫ్‌వో బుధవారం వెల్లడించింది. ఓ ఉద్యోగి తన పదవీ విరమణకు ఏడాది ముందు లేదా స్వచ్ఛంద పదవీ విరమణకు మూడు నెలల ముందు మాత్రమే తిరిగి ఎన్‌పీఎస్ విధానంలోకి మారే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

హాల్‌కు ఎస్ఎస్ఎల్వీ టెక్నాలజీ బదిలీ

▸ ఇన్‌స్పేస్ ఆధ్వర్యంలో ఇస్రో కీలక ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: అంతరిక్ష రంగంలో పరిశ్రమ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఇస్రో కీలక ముందడుగు వేసింది. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతిక బదిలీకి సంబంధించి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. భారత్‌లో అంతరిక్ష రంగాన్ని ప్రోత్సహిస్తున్న ఇన్‌స్పేస్ ఆధ్వర్యంలో జరిగిన 100వ సాంకేతిక బదిలీ ఒప్పందమిది. బెంగళూరులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇస్రో, న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్), ఇన్‌స్పేస్, హాల్... ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి. దీనికోసం రేసులో ఉన్న అదానీ గ్రూప్ మద్దతుగల సంస్థ ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్ నేతృత్వంలోని కన్సార్టియంను వెనక్కు నెట్టి హాల్ ఈ ఒప్పందం చేసుకుంది. కాగా, ఎస్ఎస్ఎల్వీ టెక్నాలజీ బదిలీ కోసం ఇస్రో, హాల్, ఎన్ఎస్ఐఎల్ సంస్థలు కలిసిరావడం శుభపరిణామమని ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్ కుమార్ గోయెంకా అన్నారు. ఒప్పందంపై సంతకం చేసిన 24 నెలల్లోగా ఇస్రో ఎస్ఎస్ఎల్వీ టెక్నాలజీని హాల్‌కు బదలాయిస్తుంది.

భారత్,చైనాలపై 100% సుంకాలు వేయండి

▸ ఈయూను కోరిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
▸ భారత్‌తో అసంబద్ధమైన వాణిజ్యం కోరుకోం
▸ మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేసిన నవారో



వాషింగ్టన్, సెప్టెంబరు 10: భారత్‌తో సత్సంబంధాలు కోరుకుంటున్నామంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాలపై భిన్నంగా వ్యవహరిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణం చూపుతూ భారత్, చైనాలపై వంద శాతం సుంకాలు విధించాలని యూరోపియన్ యూనియన్‌ను కోరారు. ఈయూ కూడా కలిసి వస్తే తాము కూడా భారత్, చైనాలపై 100% సుంకాలు విధించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అమెరికా, ఈయూ అధికారులతో వాషింగ్టన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు ఆపేస్తామనే వరకు రెండు దేశాలపై సుంకాలు కొనసాగించాలని, ఈ విషయంలో కలిసి రావాలని అమెరికా సూచించగా ఈయూ అధికారులు సానుకూలంగా స్పందించారంటూ ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రచురించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు పుతిన్‌పై ఒత్తిడి తెచ్చే వ్యూహంగా దీన్ని చూడాలని అమెరికా వింతవాదన చేస్తోంది.

మళ్లీ నోరుపారేసుకున్న నవారో

భారత్‌తో అసంబద్ధమైన వాణిజ్యాన్ని అమెరికా కోరుకోవడం లేదని ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో వ్యాఖ్యానించారు. అమెరికాలో ఉద్యోగాలతో పాటు అమెరికా మార్కెట్ల వైపు భారత్ ఆత్రంగా చూస్తోందన్నారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేయడానికి భారత్ చమురు కొనుగోలు చేయడమే కారణమంటూ నవారో కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. ఈ యుద్ధం మోదీ యుద్ధమని కూడా ఆయన వ్యాఖ్యానించారు. నవారో వ్యాఖ్యలను భారత్ ఇప్పటికే గట్టిగా తిప్పికొట్టింది. అయినా ఆయన తన ఆరోపణలు కొనసాగిస్తూనే ఉన్నారు.

దోహాలో దాడి.. ఖతార్ సార్వభౌమత్వ ధిక్కరణే

▸ ఖతార్ అమీర్‌తో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, వాషింగ్టన్, సెప్టెంబరు 10: ఖతార్ రాజధాని దోహాలో ఉన్న హమాస్ శ్రేణులే లక్ష్యంగా ఇజ్రాయెల్ మంగళవారం జరిపిన దాడులను భారత్ ఖండించింది. ఈ మేరకు ఖతార్ అమీర్.. షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ తహానీతో భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దోహాలో జరిగిన దాడులపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఖతార్ సార్వభౌమత్వాన్ని ధిక్కరించేలా జరిగిన ఆ దాడులను భారత్ ఖండిస్తోందని తహానీతో అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టే ఎలాంటి కార్యాచరణకైనా భారత్ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. ఇక, భారత ప్రధాని మోదీ తమకు సంఘీభావం తెలపడం పట్ల ఖతార్ అమీర్ తహానీ ధన్యవాదాలు తెలియజేశారు. మరోపక్క, దోహాలో జరిగిన దాడి ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు నిర్ణయమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ తమకు మిత్రదేశమే అయినా దాడిపై తనకు ముందస్తు సమాచారం లేదని వాషింగ్టన్‌లో విలేకరులతో అన్నారు. అలాగే, దోహాలో ఇజ్రాయెల్ చేసిన దాడి తన నిర్ణయం కాదంటూ ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో కూడా పోస్టు చేశారు. తమకు మిత్రదేశమైన ఖతార్‌లో దాడి జరగడం దురదృష్టకరమని కూడా పేర్కొన్నారు. మరోపక్క, ఖతార్‌లో ఇజ్రాయెల్ చేసిన దాడి వల్ల గాజా యుద్ధాన్ని ఆపేందుకు తాను చేసిన ప్రయత్నాలకు జరిగిన నష్టంపై అమెరికా అధ్యక్షుడు దృష్టి సారించారని వైట్ హౌస్ ఓ ప్రకటన చేసింది. అమెరికాకు మిత్రదేశం, సార్వభౌమత్వ దేశమైన ఖతార్‌లో ఏకపక్షంగా జరిపిన దాడులు అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆ ప్రకటనలో పేర్కొంది. కాగా, దోహాలో ఇజ్రాయెల్ చేసిన దాడి నేపథ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ బుధవారం ఖతార్‌లో పర్యటించారు.

నిమిషంలోపే కుల ధ్రువీకరణ పత్రం

నూతన విధానంలో 15 రోజుల్లో 17,500 మందికి సర్టిఫికెట్లు.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కుల ధ్రువీకరణ పత్రాల జారీని వేగవంతం, సులభతరం చేశామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు సమర్పించిన నిమిషంలోపే పత్రాలు జారీ అవుతున్నాయని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించిన నూతన విధానంపై సచివాలయంలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి రాష్ట్రంలో 15 రోజుల క్రితం కొత్త విధానం అమలులోకి తెచ్చామని తెలిపారు. ఈ 15 రోజుల్లో 17,500 మందికి పైగా కులధ్రువీకరణ పత్రాలు పొందారని పేర్కొన్నారు. మారిన విధానం వల్ల ఏటా సుమారు 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుందని చెప్పారు. కొత్త విధానంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు కుల ధ్రువీకరణ పత్రం తీసుకునేటప్పుడు ప్రతిసారి ఆమోద ప్రక్రియకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. కొత్తగా జారీ చేసే కుల ధ్రువీకరణ పత్రంలో మొదటిసారి ఆమోదం తెలిపిన అధికారి పేరు, కొత్త జారీ తేదీ ఉంటాయన్నారు. పాత సర్టిఫికెట్ నెంబర్ తెలిసినవారు దాని ఆధారంగా వెంటనే కొత్త సర్టిఫికెట్ పొందచ్చని తెలిపారు. ఆ నెంబరు తెలియకపోతే జిల్లా, మండలం, గ్రామం, ఉప జాతి, పేరుతో శోధన చేసి ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారని చెప్పారు. పేరు, ఇంటిపేరు, తండ్రి పేరు వంటి సవరణలకు మాత్రం జిల్లా అధికారికి ఫిర్యాదు చేసి, దరఖాస్తు చేసుకోవాల్సిందేనని తెలిపారు. కాగా, 2020 సెప్టెంబర్ 9న జారీ చేసిన జీ.ఓ.ఎమ్.సంఖ్య 3 ప్రకారం హిందూ ఎస్సీ వర్గానికి చెందిన వారు క్రైస్తవ మతంలోకి మారి బీసీ-సీ వర్గంలోకి వచ్చే ప్రత్యేక సందర్భాల్లో మాత్రం పూర్వపు ఆమోద విధానమే అమల్లో ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

ఖైదీలకు డిజిటల్ విద్య



రాష్ట్రంలోని కారాగారాల్లో ఉంటున్న ఖైదీలకు డిజిటల్ విద్య, నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఖైదీల ఆరోగ్యం, మానసిక స్థితి పర్యవేక్షణకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెట్టామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరుగుతున్న 7వ ఆలిఇండియా ప్రిజన్స్ డ్యూటీ మీట్-2025లో రెండో రోజు, బుధవారం నిర్వహించిన 'కల్చరల్ నైట్'కు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైళ్లను శిక్షా కేంద్రాలుగా కాక సంస్కరణ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఖైదీల్లో మార్పు తెచ్చేందుకు తెలంగాణ జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్.. సంపన్న పార్టీ!

▸ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.685 కోట్ల విరాళాలు
▸ దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో ఫస్ట్ ప్లేస్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: దేశంలోని ప్రాంతీయ రాజకీయ పార్టీల్లో తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అత్యంత సంపన్న పార్టీగా నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. ప్రాంతీయ పార్టీలు వెల్లడించిన ఆదాయాలపై అధ్యయనం చేసిన ఏడీఆర్ తాజాగా వెలువరించిన నివేదికలో ఈ మేరకు పేర్కొంది. దేశంలోని తొలి 5 సంపన్న ప్రాంతీయ పార్టీల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 3 పార్టీలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో బీఆర్ఎస్ రూ.685.51 కోట్ల ఆదాయంతో తొలిస్థానంలో ఉండగా, ఏపీ అధికార పార్టీ తెలుగుదేశం(టీడీపీ) రూ.285.07 కోట్లతో నాలుగోస్థానంలోను, ఏపీ విపక్ష పార్టీ(ప్రధాన కాదు) వైసీపీ రూ.191.04 కోట్లతో ఐదోస్థానంలో నిలిచింది. ఇక, పశ్చిమబెంగాల్ అధికార పార్టీ టీఎంసీ రూ.646.39 కోట్లతో రెండోస్థానంలోను, ఒడిశా ప్రధాన ప్రతిపక్షం బీజేడీ రూ.297.81 కోట్లతో మూడోస్థానంలోను నిలిచింది. 2023-24 మధ్య దాదాపు 40 ప్రాంతీయ పార్టీల ఆదాయం రూ.2,532.09 కోట్లుగా ఉందని నివేదిక తెలిపింది. ఈ మొత్తం ఆదాయంలో తొలి ఐదుస్థానాల్లో ఉన్న పార్టీల వాటా 83.17% ఉంది.

నిమ్మకాయలు తొక్కించి.. థార్‌ను షోరూం ఫస్ట్‌ఫ్లోర్ నుంచి దూకించి


పై అంతస్తు నుంచి షోరూం పేవ్‌మెంట్‌పై పల్టీకొట్టిన కారు

- వాహనం కొన్న ఉత్సాహంలో యాక్సిలరేటర్ ఒక్కసారిగా తొక్కిన మహిళ
- నేరుగా షోరూం మొదటి అంతస్తు నుంచి పేవ్‌మెంట్‌పై పల్టీకొట్టిన కారు... ఢిల్లీలో ఘటన
- కారు లోపల ఆమె భర్త, షోరూం ఉద్యోగి.. బెలూన్లు తెరుచుకోవడంతో తప్పిన ముప్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: కొత్తకారు కొన్నానన్న మురిపెం ఆమెకు క్షణాల్లోనే భయానక అనుభవాన్ని మిగిల్చింది. షోరూం ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న కారును నిమ్మకాయలు తొక్కించడం ద్వారా తానే తొలుత కదిలించాలని ఆమె ఉబలాటపడింది. డ్రైవింగ్ సీట్లో కూర్చుని, యాక్సిలరేటర్‌ను ఒక్కసారిగా తొక్కడంతో షోరూం అద్దాలను బద్దలు కొట్టుకుంటూ కారు ఫస్ట్‌ఫ్లోర్ నుంచి బయటకు దూసుకెళ్లి పల్టీకొట్టింది. ఢిల్లీలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితురాలు ఘాజియాబాద్‌కు చెందిన 29 ఏళ్ల మానీ పవార్. రూ.27 లక్షల విలువైన థార్ ఎస్‌యూవీ వాహనాన్ని తీసుకునేందుకు సోమవారం భర్త ప్రదీప్‌తో కలిసి ఆమె ఢిల్లీలోని మహీంద్రా షోరూంకు వెళ్లింది. వాహనపూజ చేశాకే షోరూం నుంచి ఎస్‌యూవీని బయటకు తీయాలనుకొని.. టైర్ల కింద నిమ్మకాయలను ఉంచింది. భర్తను వాహనంలో తన పక్కన కూర్చోబెట్టుకొని, తాను స్టీరింగ్ పట్టింది. షోరూం ఉద్యోగి వెనుక సీట్లో కూర్చున్నాడు. కారును స్టార్ట్ చేసి, యాక్సిలరేటర్‌ను ఒక్కసారిగా తొక్కింది. వాహనం వేగంగా దూసుకెళ్లి.. ఫస్ట్‌ఫ్లోర్ నుంచి కింద షోరూం పేవ్‌మెంట్‌పై పడింది. బెలూన్లు తెరుచుకోవడంతో లోపల ఉన్న ముగ్గురికి ఎలాంటి ప్రమాదం జరగలేదని పోలీసులు వెల్లడించారు. బాధితులను వెంటనే దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు.


ఉదయ్ మృతదేహం వద్ద కన్నీరు పెడుతున్న హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీదేవి

సహాయకుడి మృతితో తల్లడిల్లిన న్యాయమూర్తి

- కన్నీరు పెట్టిన హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీదేవి

మామడ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి వద్ద సహాయకుడిగా పని చేస్తున్న కొత్తపల్లి ఉదయ్ కుమార్ (23)మంగళవారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం కనకాపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి రావు, ఆయన సతీమణి హైకోర్టు జడ్జి జువ్వాడి శ్రీదేవి వద్ద కొన్నేళ్లుగా ఉదయ్ పని చేస్తున్నాడు. సమాచారం తెలిసిన వెంటనే భార్యాభర్తలు ఉదయ్ స్వగ్రామం మామడ మండలం నల్దుర్తికి చేరుకున్నారు. తీవ్ర భావోద్వేగానికి గురైన జస్టిస్ శ్రీదేవి, ఆమె భర్త శ్రీహరిరావు.. ఉదయ్ కుటుంబసభ్యుల రోదనలు చూసి దుఃఖం ఆపుకోలేక బోరున విలపించారు. తమ కుటుంబంతో ఉదయ్‌కు విడదీయలేని అనుబంధం ఉందని, పిన్నవయస్సులోనే దూరంకావడం తీవ్రంగా కలచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించేందుకు మార్గం సుగమమైంది. ఇటీవల కోర్టు కూడా సాదాబైనామాల క్రమబద్ధీకరణపై విధించిన స్టేను తొలగించింది. ఈ నేపథ్యంలో 12-10-2020 నుంచి 10-11-2020 మధ్య జరిగిన అనధికారిక భూ లావాదేవీలకు సంబంధించిన(సాదాబైనామా) దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులిచ్చింది. తెలంగాణ భూ భారతి చట్టంలోని సెక్షన్ 6, సబ్ సెక్షన్ 1 ద్వారా దరఖాస్తులను పరిష్కరించాలని సూచించింది.

స్నేహా సర్దా... రూ.6 కోట్లు సర్దేసింది..!

- వాట్సా్‌పలో అమ్మాయి పేరుతో చాటింగ్
- ట్రేడింగ్‌లో లాభాల పేరుతో సైబర్ మోసం

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. అమ్మాయిల పేరుతో వాట్సాప్ చాటింగ్ చేసి బాధితుల నుంచి కోట్లు కొల్లగొడుతున్నారు. రెండు వేర్వేరు కేసుల్లో పెట్టుబడుల పేరుతో రూ.6 కోట్లపైగా పోగొట్టుకున్న బాధితులు సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు కేసుల్లోనూ బాధితులతో వాట్సా‌ప్‌లో చాటింగ్ చేసింది స్నేహా సర్దా అనే పేరుతోనే కావడం విశేషం. మణికొండ ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి ఫోన్ నెంబరును నేరగాళ్లు ఓ వాట్సాప్ గ్రూపులో యాడ్ చేశారు. స్నేహా సర్దా అనే అమ్మాయి పేరుతో చాటింగ్ చేసి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మించారు. నెలన్నర వ్యవధిలో అతడి నుంచి దశల వారిగా రూ.3 కోట్ల వరకు వసూలు చేశారు. ఖాతాలో లాభాలు చూపిస్తున్నా... డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సీఎస్‌బీ పోలీసులను ఆశ్రయించాడు. మరో కేసులోనూ ఇదే తరహాలో శేరిలింగంపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్‌ను సైబర్ నేరగాళ్లు రూ.3 కోట్ల పైగా మోసగించారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సన్నన్నం మస్త్ సుమీ

(మొదటి పేజీ తరువాయి)



బహిరంగ మార్కెట్‌పై పడటంతో సన్నబియ్యం కొనుగోళ్లు, ధరలు తగ్గిపోయాయి. ఆరు నెలల క్రితం సన్నబియ్యం ధరలు భారీగా ఉండేవి. సామాన్యులు కొనుగోలు చేయాలంటే కష్టంగా ఉండేది. మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉండే జైశ్రీరాం నాణ్యమైన పాత బియ్యమైతే క్వింటాలుకు రూ.7 వేల నుంచి రూ.7,600 వరకు ఉండేది. ఇప్పుడు ఆ బియ్యం ధర రూ.6 వేలకు పడిపోయింది. కాస్త తక్కువ నాణ్యత ఉన్న కొత్త బియ్యమైతే ఇదివరకు క్వింటాలుకు రూ.6,500 ఉండేది. ఇప్పుడవే బియ్యం రూ.5,500 నుంచి రూ.5,600కు లభ్యమవుతున్నాయి. ఇక హెచ్ఎంటీ బియ్యం ధర ఆరు నెలల క్రితం క్వింటాలుకు రూ.6 వేలు ఉండగా.. ఇప్పుడు రూ.4,500 నుంచి రూ.4,700 కు పడిపోయింది. బీపీటీ ధర ఇదివరకు రూ.5 వేల నుంచి రూ.5,500 వరకు ఉండగా.. ఇప్పుడు రూ.4,300 నుంచి రూ.4,400కు మార్కెట్లో దొరుకుతున్నాయి. మార్కెట్లో సింహభాగం అమ్ముడుపోయే ఆర్ఎన్ఆర్ (తెలంగాణ సోనా) బియ్యం రూ.4,600 నుంచి రూ.4,700 వరకు లభ్యమవుతున్నాయి. ఆరు నెలల క్రితం వరకు ఆర్ఎన్ఆర్ ధర క్వింటాలుకు రూ.5,500 నుంచి రూ.6 వేల వరకు ఉండేది. ఇక సోనా మసూరి బియ్యమైతే క్వింటాలుకు రూ.4,300 చొప్పున దొరుకుతుండడం గమనార్హం. అయినా.. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు సన్నబియ్యం కొనుగోళ్లకు దాదాపుగా దూరమయ్యారు. రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే సన్నబియ్యం ఉచితంగా ఇస్తుండటంతో.. ప్రజలు వాటినే తింటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 99,70,832 తెల్ల రేషన్ కార్డులుండగా.. వీటిపై 3,20,57,710 మంది లబ్ధిదారులున్నారు. వీరికి ప్రతి నెలా 2 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ అవుతున్నాయి.

నిల్వలు, ధరలు తగ్గించిన బియ్యం వ్యాపారులు..

గతంలో ట్రేడర్లు కనీసం రెండు నెలలకు సరిపడా స్టాక్ (బియ్యం నిల్వలు) చేసేవారు. ఇప్పుడు కొనుగోళ్లు తగ్గిపోవడంతో నిల్వలు తగ్గించారు. ఒక నెలకు సరిపడే బియ్యం నిల్వలతోనే అమ్మకాలు సాగిస్తున్నారు. సాధారణంగా జూలై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో మార్కెట్లో బియ్యానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయని, కానీ.. ఇప్పుడు సన్నబియ్యం కొనుగోళ్లు మందగించాయని ఈసీఐఎల్‌కు చెందిన బియ్యం వ్యాపారి వెంకటేశ్వర రావు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. గతంలో నెలకు 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1,500 మెట్రిక్ టన్నుల బియ్యం విక్రయించేవాడినని, ఇప్పుడు కొనుగోళ్లు తగ్గటంతో 60 రోజుల స్టాక్‌కు బదులుగా 30 రోజుల స్టాక్ మాత్రమే మెయింటెయిన్ చేస్తున్నామని సదరు వ్యాపారి చెప్పారు. గతంలో జైశ్రీరాం పాత (రెండేళ్ల) బియ్యం క్వింటాలుకు రూ.7,100 చొప్పున అమ్మిన దాఖలాలు ఉన్నాయని, కానీ.. ఇప్పుడు పాత బియ్యం ధరలు కూడా క్వింటాలుకు రూ.1000 చొప్పున తగ్గిపోయాయని మియాపూర్‌కు చెందిన మరో బియ్యం వ్యాపారి రాము తెలిపారు. అయితే ఉన్నత వర్గాలకు చెందిన ప్రజలు సన్న బియ్యం కొనుగోళ్లు యథావిధిగా చేస్తున్నారని, మార్కెట్లో ధరలు తగ్గిపోవటంతో వారికి కూడా లాభం కలుగుతోందని బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. కాగా, గత జూన్‌లో మూడు నెలల (జూన్, జూలై, ఆగస్టు) బియ్యం కోటా ఏకకాలంలో పంపిణీ చేయగా.. తాజాగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ మళ్లీ ప్రారంభమైంది.

నిలిచిపోయిన బియ్యం రీ-సైక్లింగ్..

ప్రజలు తినగలిగే బియ్యాన్నే ప్రభుత్వం పంపిణీ చేస్తుండటంతో.. లబ్ధిదారులు అవే బియ్యం తింటున్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు కిలోకు రూ.9 నుంచి రూ.10 చొప్పున దళారులకు అమ్ముకునేవారు. రేషన్ డీలర్లు కూడా కిలోకు రూ.10 చొప్పున చేతిలో పెట్టి లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని వారే తీసుకునేవారు. ఆ బియ్యాన్ని దళారులు, ట్రేడర్లు, రైస్‌మిల్లర్లకు విక్రయించేవారు. చివరకు భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ)కి కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) రూపంలో ఇవే పీడీఎస్ బియ్యాన్ని రైస్‌మిల్లర్లు అంటగట్టేవారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున రీ-సైక్లింగ్ బియ్యం దందా జరిగేది. 70 శాతం నుంచి 80 శాతం దొడ్డుబియ్యం బ్లాక్ మార్కెట్లోకి వెళ్లేవి. ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ పథకం గేమ్ చేంజర్‌లా వచ్చింది. ప్రస్తుతం 80 శాతం మంది వినియోగదారులు పీడీఎస్ ద్వారా పంపిణీ చేసిన సన్నబియ్యమే తింటున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. రేషన్ కార్డులున్న రైతులు మాత్రం తమ పొలాల్లో పండించిన సన్నబియ్యాన్నే తినటానికి ఇష్టపడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన సన్నబియ్యాన్ని ఇతర పిండి వంటలకు వినియోగిస్తున్నారు. అయితే 25 శాతం నూకలతో రాష్ట్ర ప్రభుత్వం రైస్‌మిల్లర్ల నుంచి సన్న బియ్యం సేకరణ చేస్తోంది. బియ్యంలో నూకల శాతాన్ని 25 నుంచి 10 శాతానికి తగ్గిస్తే లబ్ధిదారులకు మరింత మేలు జరుగుతుందని, ఒక సీజన్‌లో ఉత్పత్తి చేసిన బియ్యాన్ని వెంటనే పంపిణీ చేయకుండా, నాలుగైదు నెలల తర్వాత పంపిణీ చేయటం ద్వారా అన్నం నాణ్యంగా ఉంటుందని, ముద్దలాగా మారదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రూ. 5.9 కోట్ల సీఎంఆర్ పక్కదారి!

- పౌర సరఫరాల సంస్థకు రైస్‌మిల్లు లీజు హోల్డర్ల బురిడీ
- తాండూరులో ఘటన.. ఇద్దరి అరెస్టు, రిమాండ్

తాండూరు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పౌరసరఫరాల సంస్థకు వికారాబాద్ జిల్లా తాండూరులోని మిల్లు లీజు హోల్డర్లు బురిడి కొట్టించారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు పంపించాల్సి ఉండగా వాటిని పక్కదారి పట్టించడంతో కటకటాల పాలయ్యారు. యలాల మండలం చెన్నారం సమీపంలో డీసీసీబీ వైస్ ఛైర్మన్ రవిగౌడ్‌కు కృష్ణసాయి రైస్ ఇండస్ట్రీస్ ఉంది. ఈ మిల్లును 2022లో సంగెం కుర్దుకు చెందిన సంతోశ్ కుమార్, అక్కంపల్లికి చెందిన చల్లా వెంకటేశ్‌కు లీజ్‌కు ఇచ్చారు. వారు రూ.5.9 కోట్ల విలువ చేసే బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థకు సరఫరా చేయకుండా కర్ణాటకకు, ఇతర మిల్లర్లకు విక్రయించి డబ్బులను సొంతానికి వాడుకున్నారు. సీఎంఆర్ రైస్‌ను పంపడం లేదని రైస్‌మిల్ యజమాని రవిగౌడ్‌కు సివిల్ సప్లయి శాఖ జూలై 26న నోటీసులు పంపింది. దీంతో రవిగౌడ్ లీజు హోల్డర్లను నిలదీయగా చెల్లని చెక్కులను అందించారు. దీంతో అధికారులు జరిమానాతో నోటీసు పంపారు. ప్రభుత్వానికి రూ.5.9 కోట్లు చెల్లించాల్సి ఉందని లీజుదారులపై రవిగౌడ్ గతనెల 26న ఫిర్యాదు చేయగా యాలాల పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

చమురు, గ్యాస్ రంగ భద్రతకు పటిష్ఠ చర్యలు : డీజీపీ

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చమురు, గ్యాస్ రంగ భద్రతకు మరిన్ని పటిష్ఠ చర్యలు చేపట్టనున్నట్లు డీజీపీ జితేందర్ తెలిపారు. డీజీపీ అధ్యక్షతన పోలీస్ ప్రధాన కార్యాలయంలో తీర ప్రాంత భద్రతా సమన్వయ కమిటీ(ఓఎస్‌సీసీ) సమావేశం బుధవారం జరిగింది. గెయిల్ ఇండియా భద్రతా సలహాదారు సౌరభ టోలుంబియా, అదనపు డీజీపీ మహేష్ భగవత్, సీఐడీ చీఫ్ చారు సిన్హా ఈ సమావేశానికి హాజరయ్యారు. చమురు, గ్యాస్ రంగానికి భద్రతాపరంగా ఎదురవుతున్న సమస్యలు, వాటిని అధిగమించేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించారు. కాగా, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఓఎస్‌సీసీ కమిటీకి జితేందర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

99 శాతం వానాకాలం పంటల సాగు!

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటల సాగు ముగింపు దశకు చేరుకుంది. సాధారణ సాగు విస్తీర్ణంలో సుమారు 99 శాతం పంటల సాగు పూర్తయినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ బుధవారం ఓ నివేదికలో వెల్లడించింది. మొత్తం సాధారణ సాగు విస్తీర్ణం 1,32,44,305 ఎకరాలు కాగా.. ఇప్పటివరకు 1,30,94,934 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసినట్లు పేర్కొంది. ఇందులో ప్రధాన పంట వరి సాధారణ విస్తీర్ణం 62,47,868 ఎకరాలు కాగా... 65,52,000 ఎకరాల్లో రైతులు సాగుచేశారు. పత్తి సాధారణ విస్తీర్ణం 48,93,016 ఎకరాలు కాగా... 45,76,992 ఎకరాల్లో (93.54 శాతం విస్తీర్ణంలో) రైతులు పత్తి సాగుచేశారు.

డబ్బుల కోసం వేధిస్తున్నాడని.. యువకుడిని చంపింది కుటుంబ సభ్యులే!

- తండ్రి, పెద్ద కుమారుడు, సమీప బంధువు కలిసి హత్య

వెంకటాపూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలో అనుమానాస్పద స్థితిలో మరణించిన యువకుడి కేసును పోలీసులు ఛేదించారు. గ్రామానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు దుర్గం సూరయ్య ములుగులో నివాసం ఉంటున్నాడు. చిన్న కుమారుడు అశోక్ మద్యానికి బానిసై ఆన్‌లైన్ బెట్టింగులు, జూదానికి అలవాటు పడ్డాడు. తన వాటాగా సంక్రమించిన భూమిని కూడా విక్రయించా డు. ఆపై తల్లిదండ్రులను బెదిరించి డబ్బులు తీసుకెళ్లేవాడు. ఈ క్రమంలో ఈనెల 7న మద్యం మత్తులో ఇంటికి వచ్చిన అశోక్ డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని తండ్రిని బెదిరించాడు. దీంతో తండ్రి సూరయ్య, సోదరుడు సంపత్, చిన్నాన్న సాంబయ్య కలిసి అశోక్‌ను హత్య చేశారు. పోలీసులు విచారిస్తున్న క్రమంలోనే కాంగ్రెస్ నాయకుడొకరి ద్వారా నలుగురు నిందితు లు లొంగిపోయినట్లు ములుగు సీఐ సురేశ్ తెలిపారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు మళ్లీ గుర్తింపు

2014లో రద్దు చేసిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. 9 సంఘాలకు గుర్తింపు.. ఉద్యోగ సంఘాల్లో హర్షం

- మరో 6 సంఘాలకు రొటేషన్ పద్ధతిన సభ్యత్వం
- సర్వీసు అంశాలపై సూచనలకు 'జాయింట్ స్టాఫ్ కౌన్సిల్' ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అంశాలపై చర్చించి, తగిన సూచనలు ఇవ్వడానికి ప్రభుత్వం బుధవారం రాష్ట్ర స్థాయి 'తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌'ను ఏర్పాటు చేసింది. దీంతో పాటు చాలా కాలం తర్వాత 9 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు గుర్తింపునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు దీనికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ సంఘాల గుర్తింపును రద్దు చేసింది. దాంతో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో సంఘాలు ప్రాతినిధ్యం చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యక్తమవుతున్న నిరసనను గమనించిన ఆనాటి ప్రభుత్వం.. ఉద్యోగులను సంతృప్తిపర్చడానికి 2015లో ఏకంగా 43% ఫిట్‌మెంట్‌ను ప్రకటించింది. కానీ.. బదిలీలు, పదోన్నతులు, 317 జీవో, డీఏలు, కారుణ్య నియామకాలు, సప్లిమెంటరీ బిల్లుల చెల్లింపు వంటి సమస్యలను పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వంతో ప్రాతినిధ్యం చేయడం ప్రారంభించాయి. బిల్లుల క్లియరెన్స్‌లో కొంత అసంతృప్తి ఉన్నా.. ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటున్నాయి. అందులో భాగంగానే తాజాగా సంఘాలకు ప్రభుత్వ గుర్తింపును, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటును సాధించాయి. 'తెలంగాణ సివిల్ సర్వీసెస్ (రికగ్నిషన్ ఆఫ్ సర్వీస్ అసోసియేషన్స్) రూల్స్-2001' ప్రకారం 9 సంఘాలకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యులుగా గుర్తింపునిచ్చింది. మరో ఆరు సంఘాలకు రొటేషన్ పద్ధతిలో సభ్యత్వం కల్పించింది. ప్రభుత్వం తరపున 12 మంది అధికారులను సభ్యులుగా నియమించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేదా ఆయన నామినేట్ చేసే ప్రత్యేక ప్రధాన/ముఖ్యకార్యదర్శి, కార్యదర్శి కౌన్సిల్ ఛైర్మన్‌గా ఉంటారని ప్రభుత్వం తెలిపింది. భూపరిపాలనా ప్రధాన కమిషనర్, ఆర్థిక, పురపాలక-పట్టణాభివృద్ధి, సాధారణ పరిపాలన, విద్య, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, న్యాయ, షెడ్యూల్డు కులాల సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన/ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, పాఠశాల విద్యా సంచాలకులు, ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్, సాధారణ పరిపాలన(సర్వీస్)శాఖ అదనపు/సంయుక్త/ఉప కార్యదర్శిలను జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్ సభ్యులుగా నియమించింది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఈ క్యాలెండర్ సంవత్సరం అంటే.. 2025 డిసెంబరు 31 వరకు మనుగడలో ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఈ కౌన్సిల్ ప్రతి 4 నెలలకోసారి సమావేశమై ఉద్యోగుల సమస్యలను చర్చిస్తుంది. ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య సహకారాత్మక వాతావరణాన్ని కల్పించడం, ప్రజాసేవల్లో నాణ్యతను పెంపొందించడం, ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోవడం, ఉద్యోగుల విజ్ఞప్తులను పరిష్కరించడానికి యంత్రాంగం ఏర్పాటు వంటి విధులను కౌన్సిల్ నిర్వహించాల్సి ఉంటుంది. ఉద్యోగుల విధుల్లో మార్పులు, పనివేళలు, క్రమశిక్షణ, గౌరవ వేతనం, పదవీ విరమణలకు సంబంధించిన నియమాలను రూపొందించడం, ప్రభుత్వ యంత్రాంగ పనితనాన్ని పెంచడం వంటి సలహాలు, సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది.

గుర్తింపు పొందిన సంఘాలు

1. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్‌జీవో సెంట్రల్ యూనియన్)
2. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (కేంద్ర సంఘం)
3. డా.బి.ఆర్.అంబేడ్కర్ తెలంగాణ సెక్రటరియేట్ అసోసియేషన్ (టీజీఎస్ఏ)
4. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్‌డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ టీఎస్)
5. స్టేట్ టీచర్స్ యూనియన్, తెలంగాణ స్టేట్ (ఎస్‌టీయూ టీఎస్)
6. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా)
7. తెలంగాణ క్లాస్ - 4 సెంట్రల్ అసోసియేషన్
8. తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్)
9. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్)

రొటేషన్ పద్ధతిలో సభ్యత్వం పొందిన సంఘాలు

1. తెలంగాణ సెక్రటరియేట్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీఎస్ఓఏ)
2. డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్
3. తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ)
4. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్)
5. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టీఎఫ్)
6. గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్

ఉద్యోగుల జేఏసీ హర్షం

ఉద్యోగ సంఘాలకు గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి(టీజీఈజేఏసీ) ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావు హర్షంవ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

'సీతారామ' ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్‌కు త్వరలో దరఖాస్తు!

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కేంద్ర జలసంఘానికి(సీడబ్ల్యూసీ)కి దరఖాస్తు చేయనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రాజెక్టు అధికారులు ఇటీవల నీటిపారుదల శాఖ ఈఎన్సీ(జనరల్)కి సమర్పించారు. ప్రాజెక్టుకి ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ లభిస్తే కేంద్ర జలవనరుల శాఖ ద్వారా ప్రధాన మంత్రి క్రిషి సించాయి యోజన(పీఎంకేఎస్‌వై) పథకం కింద నిధులు పొందే అవకాశం ఉంది. ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ కోసం రాష్ట్రం నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి సీడబ్ల్యూసీ చేసే సిఫారసులు ఆధారంగా కేంద్ర జలశక్తి శాఖ పరిధిలోని కేంద్ర జలవనరుల శాఖ తుది నిర్ణయం తీసుకుంటుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు ద్వారా 67.05 టీఎంసీల గోదావరి జలాలను తరలించి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్ జిల్లాల్లో సాగు, తాగు నీటి అవసరాలు తీర్చడం లక్ష్యం. కాగా, ఇప్పటిదాకా రూ.11,320 కోట్ల వ్యయంతో ప్రాజెక్టుకు సంబంధించిన 57శాతం పనులు పూర్తి చేశారు. ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ లభిస్తే పీఎంకేఎస్‌వై కింద కేంద్ర ప్రభుత్వ నిధులను రాబట్టుకుని మిగిలిన పనులు పూర్తి చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

ఉపరాష్ట్రపతికి సమున్నత బాధ్యత!

'మాన్యత, ఉదాత్తత, విజ్ఞత, వివేకం, ఘనత, గాంభీర్యం ఆయనతో పాటుగానే సభామందిరంలోకి పాదం పెట్టేవి'– తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సభా సారథ్యం గురించి ఆయన హయాంలో రాజ్యసభ సభ్యుడుగా ఉన్న ఈ దినపత్రిక సంస్థాపక సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు రాసిన మాటలవి. మంగళవారం నాడు మన 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ తన కొత్త విధులను ఆ దార్శనిక పథ నిర్దేశకుడి స్ఫూర్తితో నిర్వర్తించినప్పుడే, తన బిడ్డ సార్థకనామధేయుడు కావాలన్న మాతృమూర్తి జానకీ అమ్మాళ్ మనోభీష్టాన్ని నెరవేర్చినవారవుతారు.


భారత రాజ్యాంగం ఆవిష్కరించిన ఉత్తమ పాత్ర ఉపరాష్ట్రపతి పదవి. మన అధికార వ్యవస్థలో రెండో అత్యున్నత పదవి అయిన ఉపరాష్ట్రపతి భావనను అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించినప్పటికీ మన పార్లమెంటరీ పాలనా వ్యవస్థ పరిధిలో ఒక విశిష్టతను సంతరించుకున్న రాజ్యాంగ బాధ్యత అది. ఉపరాష్ట్రపతి ప్రాథమిక విధి రాజ్యసభ (పార్లమెంటు ఎగువసభ)కు అధ్యక్షత వహించడం, దాని కార్యకలాపాలకు పక్షపాత రహితంగా మార్గనిర్దేశం చేయడం. ఈ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడంలో సర్వేపల్లిదే సమున్నత స్థానం. ఆయన తరువాత ఆ పదవిని అధిష్ఠించిన వారిలో ఒక్కరు మినహా తమ బాధ్యతలను ప్రశస్తంగా నిర్వహించినవారే. 14వ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దురదృష్టవశాత్తు తన వ్యవహార సరళితో వివాదాస్పదుడై పదవీకాలం మధ్యలోనే నిష్క్రమించవలసివచ్చింది. ఆ రాజ్యాంగ పదవి మాన్యతను వివాదాల గ్రహణం నుంచి విడిపించి సమున్నతపరచవలసిన బృహత్తర బాధ్యత కొత్త ఉపరాష్ట్రపతిపై ఉన్నది.

ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకొనే లోక్‌సభ (పార్లమెంటు దిగువసభ) సభ్యులకు భిన్నంగా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యసభ సభ్యులు దేశ సమస్యలు, పాలనా వ్యవహారాలు, విస్తృత సమాజ సంబంధ విషయాలపై భావావేశరహిత, విజ్ఞాన సాధికారతతో. సమగ్ర చర్చలు జరిపి ప్రభుత్వానికి సరైన విధాన నిర్దేశం చేస్తూ ప్రజాస్వామ్య పరిపూర్ణతకు దోహదం చేయగలరని మన రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ఈ కారణంగానే సాధారణ రాజకీయవేత్తలకు బదులుగా వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులు సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఎగువ సభలో ఉండాలని ఆశించారు. అయితే ఇటీవలి కాలంలో రాజ్యసభ సమావేశాలు రాజ్యాంగ నిర్మాతల అభిమతానికి భిన్నంగా ఉంటున్నాయనేది సామాన్యులూ గ్రహించిన సత్యం. పార్లమెంటరీ చర్చలు ప్రభావదాయకంగా, ప్రయోజనకరంగా ఉండాలంటే సభాపతులు తమ విధులు నిష్పాక్షికంగా నిర్వర్తించడంతో పాటు సభా కార్యక్రమాల నిర్వహణలో పాటిస్తున్న నియమ నిబంధనల్లో మౌలిక మార్పులు తీసుకురావలసిన అవసరమున్నది. ఇప్పుడు అనుసరిస్తున్న ఈ నియమ నిబంధనలు వలసపాలకుల కాలం నాటి నిబంధనావళి నవీకరణలే. స్వాతంత్ర్యానికి పూర్వం చట్టసభలు పరిపాలకులకే అనుకూలంగా ఉండేవి. పాలనాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పార్లమెంటరీ చర్చలను నియంత్రించడమే ఆ నియమ నిబంధనల లక్ష్యంగా ఉండేది. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్యంలో మన చట్టసభలు అసంకల్పితంగా వలసపాలకుల లక్ష్యపరిపూర్తికి అనుకూలమైనవిగా మారిపోవడం మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య దౌర్భాగ్యం. ఈ శోచనీయ పరిస్థితిని తొలగించి, రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించిన విధంగా రాజ్యసభను 'వివేచనా నిలయం' (హౌస్ ఆఫ్ రీజన్)గా తీర్చిదిద్దాలి. ఇందుకు గౌరవనీయ సభ్యులతో సంప్రతింపులు, సమాలోచనలు జరిపి, సభా కార్యక్రమాల కొత్త నిబంధనావళి రూపకల్పనకు కొత్త ఉపరాష్ట్రపతి పూనుకోవాలి. గతం (2007–17)లో ఈ అత్యున్నత పదవిని నిర్వహించిన హమీద్ అన్సారీ తన పదవీ విరమణ చివరిరోజున ఇలా అన్నారు: 'ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యంలో ప్రజాస్వామ్యం బాగా వేళ్లూనుకున్నది. ఓటర్లు మరింత అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొంటున్నారు. రాజకీయ రంగంలో పరిణామాలపై సామాన్యులూ విశేష శ్రద్ధ చూపుతున్నారు. అయితే దేశంలో వివిధ స్థాయిలలో రాజకీయ సంస్థలు పనిచేస్తున్న తీరు ఉండవల్సిన విధంగా ఉండడం లేదు'. తన కర్తవ్య పాలనలో సీపీ రాధాకృష్ణన్ ఈ మాటలను సదా గుర్తుంచుకోవాలి.

స్వాతంత్ర్యోద్యమంలోను, ఆ తరువాత మన నాయకులు అనుసరించిన భావసమైక్యతా విధానం మరింత పరిపుష్టమయ్యేందుకు రాజ్యసభ చర్చలు దోహదం చేయాలి. గాంధీజీ ప్రాధాన్యమిచ్చిన వికేంద్రీకరణ పద్ధతులు, పూలే–అంబేడ్కర్‌ల సామాజిక న్యాయ దార్శనికత, గ్రామీణ ఉపాధి కల్పనకు చేతివృత్తులను అభివృద్ధిపరచాలనే కమలాదేవి ఛటోపాధ్యాయ ఆలోచన, లౌకికతత్వంలో నెహ్రూ అచంచల విశ్వాసం మొదలైన భావ స్రవంతులు ప్రజా జీవితంలో మరింతగా అంతర్భాగమయ్యేందుకు కృషి చేసేలా పార్లమెంటరీ పెద్దలను కొత్త ఉపరాష్ట్రపతి పురిగొల్పాలి.

మోహన్ భగవత్... కరుణార్ద్ర నేత!





ఈ రోజు సెప్టెంబరు 11.. 'వసుధైవ కుటుంబకం' సూత్రంతో ప్రేరణ పొంది, సామాజిక మార్పు–సామరస్యం, సోదరభావ స్ఫూర్తి బలోపేతం లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన ఒక మహనీయుడి జన్మదినమిది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)తో అనుబంధంగల లక్షలాది మంది ఆయనను సగౌరవంగా.. ప్రేమాభిమానాలతో పరమ 'పూజ్య సర్‌సంఘ్‌చాలక్' అని పిలుచుకుంటారు. అవును.. నేను చెబుతున్నది మోహన్ భగవత్ గురించే! ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఆయన 75వ జన్మదిన వేడుక నిర్వహించుకోవడం యాదృచ్ఛికం. ఈ సందర్భంగా నా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ దైవం ఆయనకు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

మోహన్ భగవత్ కుటుంబంతో నా అనుబంధం ఎంతో లోతైనది. ఆయన తండ్రి దివంగత మధుకర్ రావు భగవత్‌తో సన్నిహితంగా పనిచేసే అదృష్టం నాకు దక్కింది. ఈ అనుభవాన్ని నా రచన 'జ్యోతిపుంజ్'లో విస్తృతంగా వివరించాను. న్యాయ వ్యవస్థతో తన అనుబంధంతో పాటు, దేశ ప్రగతి కోసం ఆయన తనను తాను అంకితం చేసుకున్నారు. గుజరాత్ రాష్ట్రవ్యాప్తంగా 'ఆర్ఎస్ఎస్'ను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. దేశ పురోగమనంపై మధుకర్ రావు తపన ఎంతటిదంటే– తన కుమారుడు మోహన్ రావును భారత పునరుజ్జీవనం దిశగా కృషికి పురిగొల్పింది. మధుకర్ రావు ఒక పరుసవేది కాగా, మోహన్ రావు రూపంలో మరో 'మణి'ని తీర్చిదిద్దారు.

మోహన్ 1970 దశకం మధ్య భాగంలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అయ్యారు. 'ప్రచారక్' అంటే– ఏదో ఒక సిద్ధాంతం ఆధారంగా సంబంధిత ప్రబోధాలను ప్రచారం చేసే బాధ్యతగా కొందరు అపార్థం చేసుకోవచ్చు. కానీ, ఆర్ఎస్ఎస్ పనితీరు గురించి తెలిసిన వారికి 'ప్రచారక్' అనేది సంస్థలో కీలక పని సంప్రదాయమనే వాస్తవం చక్కగా తెలుసు. గడచిన వంద సంవత్సరాలుగా దేశభక్తి ప్రేరణగా వేలాది యువత 'భారతదేశమే ప్రధానం' లక్ష్యంగా దాన్ని సాకారం చేసే దిశగా తమ జీవితాలను అంకితం చేశారు. ఇందుకోసం వారు ఇల్లూవాకిలీ సహా కుటుంబ బంధాలన్నిటినీ వదులుకుని దేశమాత సేవలో తరించారు.

ఆయన 'ఆర్ఎస్ఎస్'లో ప్రవేశించిన తొలినాళ్ల సమయాన్ని భారత చరిత్రలో అంధకార యుగంగా అభివర్ణించవచ్చు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత క్రూర ఎమర్జెన్సీ విధించిన సమయమది. ప్రజాస్వామ్య సూత్రాలను గౌరవిస్తూ, దేశం ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించే ప్రతి వ్యక్తీ దీన్ని ప్రతిఘటిస్తూ ఉద్యమంలో దూకడం అత్యంత సహజం. అదే తరహాలో మోహన్ సహా అసంఖ్యాక 'ఆర్ఎస్ఎస్' స్వయంసేవకులు కూడా ఇలాగే చేశారు. మహారాష్ట్రలోని గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో... ముఖ్యంగా విదర్భలో ఆయన విస్తృతంగా పనిచేశారు. తద్వారా పేదలు, అణగారిన వర్గాల సమస్యలను ఆకళింపు చేసుకునే అవకాశం ఆయనకు లభించింది.

> అవిచ్ఛిన్నత, అన్వయం.. మోహన్ జీ మనఃపూర్వకంగా భావించిన, తన కార్యశైలిలో ఇముడ్చుకున్న ముఖ్యమైన అంశాలపై ఆలోచిస్తే ఈ రెండూ నాకు స్ఫురిస్తాయి. మనం గర్వించే సంస్థాగత భావజాలపరంగా రాజీపడకుండా, అదే సమయంలో మారుతున్న సామాజిక అవసరాలకూ అనుగుణంగా.. సంక్లిష్టమైన అంశాల్లోనూ ఆయన సమర్థంగా సంస్థను ముందుకు నడిపారు.

అనంతర కాలంలో భగవత్ 'ఆర్ఎస్ఎస్'లో వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ఆయా విధుల నిర్వహణలో ఆయన అసమాన నైపుణ్యం ప్రదర్శించారు. ముఖ్యంగా 1990 దశకంలో 'అఖిల భారతీయ శారీరక్ ప్రముఖ్' అధిపతిగా మోహన్ పనిచేసిన కాలాన్ని చాలామంది స్వయంసేవకులు నేటికీ ఎంతో ప్రేమాభిమానాలతో స్మరించుకుంటుంటారు. ఆ సమయంలో ఆయన బిహార్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సంఘ్ నిర్మాణం కోసం అవిరళ కృషి చేశారు. జనజీవనంలోని క్షేత్రస్థాయి సమస్యలపై ఆయన అవగాహనను ఈ అనుభవాలు మరింత పెంచాయి. అటుపైన 21వ శతాబ్దారంభంలో ఆయన 'అఖిల భారతీయ ప్రచార ప్రముఖ్'గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 2000లో 'సర్‌కార్యవాహ్' అయ్యారు. ఈ రెండు పదవుల్లోనూ తనదంటూ ప్రత్యేక పనిశైలిని ఆచరణలో పెట్టారు. అత్యంత సంక్లిష్ట పరిస్థితులను సులువుగా, కచ్చితత్వంతో నిభాయించారు. ఆ తర్వాత 2009లో 'సర్‌సంఘ్‌చాలక్'గా ఆర్ఎస్ఎస్ పగ్గాలు చేపట్టిన నాటి నుంచీ అందరికీ ఉత్తేజమిచ్చే విధంగా పనిచేస్తున్నారు.

ఈ పదవీ నిర్వహణ సంస్థాగత బాధ్యతను మించిన కర్తవ్యం. సంస్థ ఉద్దేశాలు, నిర్దేశాలపై స్పష్టత, భరతమాతపై అపార ప్రేమగల అసాధారణ వ్యక్తులు త్యాగం, అచంచల నిబద్ధతతో ఈ బాధ్యతలకు కొత్త నిర్వచనమిచ్చారు. మోహన్ భగవత్ ఈ గురుతర బాధ్యతను అనితర సాధ్యంగా నిర్వహించడంతోపాటు స్వీయ శక్తిసామర్థ్యాలు, మేధస్సు జోడించి కరుణార్ద్ర నాయకత్వాన్ని ఆచరణాత్మకంగా చూపారు. 'దేశమే ప్రధానం' అన్న సూత్రమే వీటన్నిటికీ ప్రేరణ!

అవిచ్ఛిన్నత, అన్వయం.. మోహన్ జీ మనఃపూర్వకంగా భావించిన, తన కార్యశైలిలో ఇముడ్చుకున్న ముఖ్యమైన అంశాలపై ఆలోచిస్తే ఈ రెండూ నాకు స్ఫురిస్తాయి. మనం గర్వించే సంస్థాగత భావజాలపరంగా రాజీపడకుండా, అదే సమయంలో మారుతున్న సామాజిక అవసరాలకూ అనుగుణంగా.. సంక్లిష్టమైన అంశాల్లోనూ ఆయన సమర్థంగా సంస్థను ముందుకు నడిపారు. ఆయనకు యువతతో సహజమైన అనుబంధం ఉంది. ఎప్పుడూ పెద్ద సంఖ్యలో యువతను సంఘ్‌పరివార్‌లో భాగస్వాములను చేయడంపై దృష్టి సారించారు. ఆయనెప్పుడూ బహిరంగ చర్చల్లో పాల్గొంటూ, ప్రజలతో సంభాషిస్తూ కనిపిస్తారు. నేటి గతిశీల, డిజిటల్ ప్రపంచంలో ఇది అత్యంత ప్రయోజనకరమైన అంశం.

స్థూలంగా చెప్పాలంటే, వందేళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానంలో భగవత్ జీ బాధ్యతలు నిర్వర్తించిన కాలం అత్యంత విప్లవాత్మక సమయమని చెప్పక తప్పదు. యూనిఫాంలో మార్పు నుంచి శిక్షా వర్గలలో (శిక్షణ శిబిరాలు) మార్పుల వరకు.. ఆయన నేతృత్వంలో అనేక ముఖ్యమైన మార్పులు వచ్చాయి.

మానవత్వం విపత్తుతో తలపడిన కోవిడ్ కాలంలో మోహన్ జీ కృషి నాకు ఎప్పటికీ గుర్తుంటుంది. మన జీవితకాలంలో మునుపెన్నడూ చూడని ఆ విపత్తు వేళ ఆర్ఎస్ఎస్ సాంప్రదాయక కార్యకలాపాల కొనసాగింపు సవాలుగా మారింది. సాంకేతికత వినియోగాన్ని పెంచాలని మోహన్ జీ సూచించారు. ప్రపంచవ్యాప్త సవాళ్ల నేపథ్యంలో.. సంస్థాగత యంత్రాంగాలను అభివృద్ధి చేస్తూనే, అంతర్జాతీయ పరిణామాలనూ నిశితంగా పరిశీలించారు. స్వీయ రక్షణ చర్యలతోపాటు ప్రజా రక్షణను కర్తవ్యంగా భావిస్తూ.. ఆపన్నులను ఆదుకునేందుకు ఆ సమయంలో స్వయంసేవకులంతా శక్తివంచన లేకుండా కృషి చేశారు. అనేకచోట్ల వైద్య శిబిరాలు నిర్వహించాం. కష్టపడి పనిచేసే మా స్వయంసేవకులను కూడా మేం కోల్పోయాం. కానీ మోహన్ జీ స్ఫూర్తి వల్ల వారి దృఢ సంకల్పం ఎప్పుడూ సడలలేదు.

> సామాజిక శ్రేయస్సు కోసం మోహన్ జీ 'పంచ పరివర్తన్' అందించారు. సామాజిక సామరస్యం, కుటుంబ విలువలు, పర్యావరణ అవగాహన, జాతీయ భావన, పౌర విధులు ఇందులోని అంశాలు. జీవితంలోని ప్రతి దశలో ఇవి భారతీయులకు స్ఫూర్తినిస్తాయి. బలమైన, సంపన్నమైన దేశాన్ని చూడాలని ప్రతి స్వయంసేవక్ కలలుగంటాడు. దాన్ని సాకారం చేయడం కోసం.. స్పష్టమైన దార్శనికత, నిర్ణయాత్మక కార్యాచరణ రెండూ కావాలి. మోహన్ జీలో ఈ రెండు లక్షణాలను పుష్కలంగా ఉన్నాయి.

ఈ ఏడాది మొదట్లో నాగ్‌పూర్‌లో మాధవ్ నేత్ర చికిత్సాలయ ప్రారంభోత్సవం సందర్భంగా.. ఆర్ఎస్ఎస్ ఒక అక్షయవటం (మర్రివృక్షం) లాంటిదని, అది మన దేశ సంస్కృతిని, సామూహిక చైతన్యాన్ని శక్తిమంతం చేస్తుందని నేను వ్యాఖ్యానించాను. ఈ అక్షయవట మూలాలు లోతైనవి, బలమైనవి. ఎందుకంటే అవి విలువలతో కూడుకున్నవి. ఈ విలువలను పెంపొందించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి మోహన్ భగవత్ జీ అంకితభావంతో వ్యవహరించిన విధానం నిజంగా స్ఫూర్తిదాయకం.


మోహన్ జీ వ్యక్తిత్వంలో మరో అద్భుత లక్షణం ఆయన మృదుభాషణం. ఆయన అందరి మాటా వింటారు. ఈ లక్షణం విస్తృత దృక్పథానికి నిదర్శనం. ఇదే ఆయన వ్యక్తిత్వానికి, నాయకత్వానికి శోభనిచ్చింది.

వివిధ ప్రజా కార్యక్రమాలపై ఆయన చూపించిన ఆసక్తి గురించి కూడా నేను రాయాలనుకుంటున్నాను. స్వచ్ఛ భారత్ మిషన్ నుంచి బేటీ బచావో బేటీ పడావో వరకు.. ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా భాగస్వామ్యం వహించాలని మొత్తం ఆర్ఎస్ఎస్ కుటుంబానికీ ఆయన ఎప్పుడూ చెప్పేవారు. సామాజిక శ్రేయస్సు కోసం మోహన్ జీ 'పంచ పరివర్తన్' అందించారు. సామాజిక సామరస్యం, కుటుంబ విలువలు, పర్యావరణ అవగాహన, జాతీయ భావన, పౌర విధులు ఇందులోని అంశాలు. జీవితంలోని ప్రతి దశలో ఇవి భారతీయులకు స్ఫూర్తినిస్తాయి. బలమైన, సంపన్నమైన దేశాన్ని చూడాలని ప్రతి స్వయంసేవక్ కలలుగంటాడు. దాన్ని సాకారం చేయడం కోసం.. స్పష్టమైన దార్శనికత, నిర్ణయాత్మక కార్యాచరణ రెండూ కావాలి. మోహన్ జీలో ఈ రెండు లక్షణాలను పుష్కలంగా ఉన్నాయి. భగవత్ జీ ఎప్పుడూ 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' గురించి బలంగా చెప్తారు. భారతదేశ వైవిధ్యాన్ని గట్టిగా నమ్మే వ్యక్తి. దేశంలో భాగమైన అనేక విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ఘనంగా చాటుతారు.

> భగవత్ జీ ఎప్పుడూ 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' గురించి బలంగా చెప్తారు. భారతదేశ వైవిధ్యాన్ని గట్టిగా నమ్మే వ్యక్తి. దేశంలో భాగమైన అనేక విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ఘనంగా చాటుతారు.

తన షెడ్యూల్ ఎంత బిజీగా ఉన్నా.. మోహన్ జీ సంగీతం, పాటల వంటి అభిరుచులకు ఎప్పుడూ సమయం కేటాయించారు. వివిధ భారతీయ సంగీత వాయిద్యాలలో ఆయన చాలా ప్రజ్ఞాశాలి అని కొద్ది మందికే తెలుసు. చదవడం పట్ల ఆయనకున్న మక్కువ ఆయన ప్రసంగాలు, సంభాషణలలో కనిపిస్తుంది.

మరి కొన్ని రోజుల్లో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. ఈ సంవత్సరం విజయదశమి, గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఒకే రోజున జరగడం కూడా ఒక ఆనందకరమైన యాదృచ్ఛికం. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఉన్న లక్షలాది మందికి ఇది ఒక చరిత్రాత్మక ఘట్టం అవుతుంది. ఈ సమయంలో మోహన్ జీ వంటి తెలివైన, కష్టపడి పనిచేసే సర్ సంఘచాలక్ సంస్థను నడిపిస్తున్నారు. మనం అంతరాలకూ హద్దులకూ అతీతంగా ఎదిగి, ప్రతి ఒక్కరినీ మనవారిగా భావిస్తే సమాజంలో నమ్మకం, సోదరభావం, సమానత్వం బలపడుతుందని చాటిన మోహన్ జీ వసుధైక కుటుంబానికి సజీవ ఉదాహరణగా చెబుతూ నేను ముగిస్తున్నాను. దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంతో మోహన్ జీ భరతమాత సేవలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.



> మరికొన్ని రోజుల్లో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. ఈ సంవత్సరం విజయ దశమి, గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఒకే రోజున జరగడం కూడా ఒక ఆనందకరమైన యాదృచ్ఛికం. భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఉన్న లక్షలాది మందికి ఇది ఒక చరిత్రాత్మక ఘట్టం అవుతుంది. ఈ సమయంలో మోహన్ జీ వంటి తెలివైన, కష్టపడి పనిచేసే సర్ సంఘచాలక్ సంస్థను నడిపిస్తున్నారు.

• నరేంద్ర మోదీ
భారత ప్రధానమంత్రి

నాటి సంస్కరణలను సమీక్షించాల్సిన తరుణం

ఆర్థిక వ్యవస్థలో సంభవిస్తున్న పరిణామాలు పేద మధ్య తరగతి ప్రజల వాస్తవ ఆర్థిక స్థితిని మరింత దిగజార్చుతున్నాయి. 1974లో డబుల్ డిజిట్ (28శాతం)లో ఉన్న ధరల పెరుగుదల సూచిక (ద్రవ్యోల్బణం) క్రమంగా తగ్గుతూ 2002లో 4.30శాతంగా నమోదయింది. రెండు సంవత్సరాల నుంచి మరీ తగ్గుతూ గత మే నెలలో 2.59శాతం మాత్రమే నమోదు అయిందని రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానకర్తలు హర్షిస్తూ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి వచ్చింది వాస్తవమే కానీ అది ఆర్థిక వ్యవస్థ స్తబ్ధతకు నిదర్శనమని ప్రభుత్వ ఆర్థికవేత్తలు గుర్తుచేయడం లేదు.

ధరలు నియంత్రణలో ఉండడం వినియోగదారుల పక్షాన ఆహ్వానించదగిన అంశమే అయినప్పటికీ ద్రవ్యోల్బణ ప్రభావం నగర ప్రజలకు, గ్రామీణ ప్రజలకు ఒకే తీరుగా ఉండదు. ఆహార ధాన్యాల ధరల సూచికలు పారిశ్రామిక ఇతర వినియోగ వస్తువుల ధరలు సూచికలు రంగాల వారీగా వేరువేరుగా ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ సాధారణ వినియోగదారుల ధరల సూచికను మాత్రమే పరిగణిస్తున్నది. కొద్ది సంవత్సరాల నుంచి దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధిరేటుతో పాటు మొత్తం ఉత్పత్తి పెరుగుతూ వస్తున్నది. 1950లో కేవలం 50 మిలియన్ టన్నుల ఆహార ఉత్పత్తి జరగగా అది ప్రస్తుత సంవత్సరం 330 మిలియన్ టన్నులకు చేరింది. ఇది దేశ చరిత్రలోనే అత్యధిక ఉత్పత్తి. వ్యవసాయ ఉత్పత్తి పెరగడం వలన వాటి ధరలు నియంత్రణలో ఉండడం, ఆహార ధాన్యాల ధరల సూచిక కేవలం 0.95 శాతం మాత్రమే నమోదు కావడం విశేషమే. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం కూడా ఒక కారణం కావచ్చు. సాధారణ ధరల సూచిక నిర్మాణంలో కేవలం సంప్రదాయంగా ఆహార ఉత్పత్తులు ఇతర అత్యవసర సరుకులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు. మన ప్రజలు విద్య, వైద్య రంగాలపై చేస్తున్న ఖర్చును నగరాలలో ద్రవ్యోల్బణం సూచికలో పరిగణించడం లేదు. ప్రభుత్వ రంగ విద్య, వైద్య రంగాలు నిర్వీర్యమై పేద వర్గాలు కూడా అత్యధిక డబ్బు చెల్లిస్తూ ఆయా సేవలు కొనుగోలు చేసుకుంటున్నారు. ప్రజలు చేస్తున్న ఈ వ్యయాన్ని ధరల సూచిక అంచనాలో పరిగణించడం లేదు.



> పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ మన దేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల గురించి ఇప్పుడు మారుతున్న పరిస్థితులలో పునరాలోచించాలి. వివిధ వర్గాల ప్రజలపై ఆర్థిక సంస్కరణల మంచీ చెడులను అంచనా వేయాలి. వ్యవస్థ మొత్తం ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోకముందే తగిన దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. మధ్యతరగతి ప్రజలపై ప్రత్యక్ష పన్నులను తగ్గించి ప్రభుత్వ, ప్రైవేటు అసంఘటిత రంగాలలో కనీస వేతనాలను, రైతులకు గిట్టుబాటు ధరలను పెంచాలి.

దేశంలో 50 శాతం ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. కోవిడ్ తర్వాత ప్రైవేట్ విద్య, వైద్య రంగాల సేవలతో పాటు మందుల ధరలు అనేక రెట్లు పెరిగినప్పటికీ దాన్ని ధరల సూచిక అంచనాలలో పరిగణించడం లేదు. ఉన్నత విద్యను అభ్యసించిన దేశ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ ఆదాయ అవకాశాలను కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి. అసంఘటితరంగాలలో కూడా ముఖ్యంగా నిర్మాణ రంగంలో శ్రామికుల అడ్డాల వద్ద ఉపాధి లభించక నిరాశకు గురవుతున్నారు. కొనుగోలు శక్తి లేక రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కుప్పకూలినాయి. సాంఘిక భద్రత లేక కోట్లాది శ్రామికులు అశాంతికి లోనవుతున్నారు. ఇది ఆర్థిక వ్యవస్థకు శుభ సూచకం కాదు. గత రెండు దశాబ్దాల నుంచి వివిధ రంగాలలో కార్పొరేటీకరణ జరుగుతున్న పరిస్థితులలో వేతనాలు నియంత్రించబడుతున్నాయి, అదనపు పని గంటలు కూడా పెరుగుతున్నాయి. కార్పొరేట్ – అసంఘటిత రంగంలో ఒకటి రెండు శాతం ఉద్యోగులకు మాత్రమే ఒక మోస్తరు స్థాయి వేతనాలు చెల్లిస్తున్నారు, అత్యధిక శాతం కార్మికులకు వేతనాలు తగ్గిపోతున్నాయి. మరోపక్క కార్పొరేట్ సంస్థల వార్షిక నికరాదాయాలు అనేక రెట్లు పెరుగుతున్నాయి. ఇదే మన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అని పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నారు.

పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ మన దేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల గురించి ఇప్పుడు మారుతున్న పరిస్థితులలో పునరాలోచించాలి. వివిధ వర్గాల ప్రజలపై ఆర్థిక సంస్కరణల మంచీ చెడులను అంచనా వేయాలి. వ్యవస్థ మొత్తం ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోకముందే తగిన దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. మధ్యతరగతి ప్రజలపై ప్రత్యక్ష పన్నులను తగ్గించి ప్రభుత్వ, ప్రైవేటు అసంఘటిత రంగాలలో కనీస వేతనాలను, రైతులకు గిట్టుబాటు ధరలను పెంచాలి.

ప్రధానమంత్రి మోదీ మన ఆర్థిక వ్యవస్థలో, ఆదాయ పంపిణీలో గల లోపాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూనే తగిన స్థాయిలో వేతనాలు చెల్లించనిదే సమగ్ర డిమాండ్ పెరగడం సాధ్యపడదనీ 1929–30 నాటి మహా ఆర్థిక మాంద్యం సందర్భంలో ప్రముఖ ఇంగ్లీష్ అర్థశాస్త్రవేత్త జె.ఎం.కీన్స్ చెప్పిన విధంగా కార్పొరేటు సంస్థలకు ఊడిగం చేయడం కాస్త మాని, అసంఘటిత శ్రామికుల పనిగంటలు తగ్గిస్తూ వేతనాలు పెంచడం ద్వారానే ఆర్థిక వ్యవస్థలో ఏర్పడుతున్న మాంద్యం లక్షణాలను నివారించడానికి వీలవుతుందని విధానకర్తలు గుర్తెరగాలి. నిర్లక్ష్యం చేస్తే నిరాటంకంగా దోపిడీ చేసే కార్పొరేట్ వ్యవస్థతో పాటు, దాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు కూడా ప్రజల ఆగ్రహానికి మట్టికరిచే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి.

○ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ

ఆధిపత్యం కోసం అసంబద్ధ వాదనలు!

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లయినా అన్ని రంగాల్లో ఆంధ్రాధిపత్యం కొనసాగుతున్న నేపథ్యంలో, అదనంగా ఉత్తరాది ఆధిపత్యం చొచ్చుకొస్తున్న సందర్భంలో, 'తెలంగాణ పరిరక్షణ వేదిక' ఏర్పడిన సంగతి, నెల నెలా ఒక్కొక్క రంగంలో ఆంధ్రాధిపత్యం గురించి రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ పరంపరలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం ఏర్పాటు, మరో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్మృతి వనంకు స్థలం ఇస్తున్నట్లు గత నెలలో వార్తలు వచ్చిన నేపథ్యంలో 'మాకెందుకు మీ విగ్రహాలు' అనే శీర్షికన పైన పేర్కొన్న కొన్ని తీర్మానాలు చేసింది పాఠకులు గమనించి ఉంటారు.

ఈ తీర్మానాలకు స్పందనగా బి.ఆర్. బాపూజీ జూలై 29న ఆంధ్రజ్యోతి పత్రికలో రాసిన 'ప్రాంతీయ అస్తిత్వం: భ్రమలూ, వాస్తవాలూ!' అనే వ్యాసంలో పాత వాదననే మళ్ళీ వినిపించినారు. ఆ పాచి వాదనకు కొత్త పాఠకుల కోసం పాత సమాధానాన్నే మళ్ళీ ఇవ్వాల్సి వస్తున్నది.

ఒకటి– 'ప్రాంతీయ అస్తిత్వ స్పృహ కలిగించే భ్రమ' ఆ ప్రాంతంలో ఉన్న అసమానతలను (వర్గ, కుల, లింగ, తదితర) వైరుధ్యాలను చూడనివ్వదు. 'స్థానికంగా ఉన్న ఇన్ని రకాల అసమానతల్ని వైరుధ్యాల్ని ప్రాంతీయ అస్తిత్వ స్పృహ అనే మాయ తెర కప్పివేస్తుంది' ఇదీ బాపూజీగారి వాదన.

ఈ ఎరుక మాకు తెలియనిది కాదు. ఈ అసమానతల వల్ల క్షోభపడే ప్రతి వర్గం తన అస్తిత్వ రక్షణ కోసం పోరాడుతూనే ఉన్నది. ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమం, బి.సి. రిజర్వేషన్ల కోసం నడుస్తున్న ఉద్యమం అందుకు ప్రబల నిదర్శనాలు. అలాగే ముస్లింలు, స్త్రీలు, ఆదివాసీలు ఎవరైనా, అందరూ అన్ని పోరాటాలను చేయరు. తమ పోరాటం తాము చేస్తరు. మేం ప్రాంత అసమానత గురించి చేస్తున్నం. వర్గ ప్రాతిపదికన చేసే పోరాటానికి ఇవేవీ ఆటంకం కాదు.

రెండు– ఉద్యమ కాలంలోని 'సామాజిక తెలంగాణ', 'ప్రజాస్వామిక తెలంగాణ' నినాదాలు తెరమరుగైనవి అనేది ఆయన వాదన. జాతీయోద్యమ కాలంలో కూడ దేశ స్వాతంత్ర్యానికంటే సామాజిక అసమానతల పరిష్కరణ ముఖ్యమనీ, ఆర్థిక అసమానతల నిర్మూలన ముఖ్యమనీ వాదనలు వచ్చినవి. (అందుకే అంబేడ్కరిస్టుల మీద, కమ్యూనిస్టుల మీద జాతీయోద్యమ వ్యతిరేకులనే నింద వేసినారు). దేశ విముక్తి తర్వాత ఈ వాదనలు కనుమరుగు కాలేదు. అట్లాగే తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడ పైన పేర్కొన్న నినాదాలు కొనసాగుతూనే ఉన్నవి. మరి బి.ఆర్. బాపూజీ బాధ ఏమిటి? ఆ నినాదాల లక్ష్యంమీద దృష్టిపెడితే తమ ప్రాంత ఆధిపత్యం మీద దృష్టి తగ్గుతది అనే.

మూడు– అంబేడ్కర్, పూలే, జగ్జీవన్‌రామ్, గాంధీలు కూడా స్థానికేతరులే కాబట్టి వాళ్ల విగ్రహాల్ని కూడా వారి ప్రాంతాలకు తరలించాలి కదా అన్నది బి.ఆర్. బాపూజీ మరో వాదన.

అంబేడ్కర్ తదితరులు ప్రాంతాలకతీతంగా దేశం మొత్తానికీ ఐకన్స్. వాళ్లెవరూ మా ఐడెంటిటీని భంగపరిచే సమస్యతో సంబంధం ఉన్నవారు కాదు. పైగా అంబేడ్కర్ చిన్న రాష్ట్రాల అనుకూలవాది. పూలే సకల ఆధిపత్యాలను ధిక్కరించిన యోధ.

మా అస్తిత్వాన్ని ఏనుగు తొక్కినట్టు తొక్కిన వారితోనే మా పేచీ అంతా. 369 మందిని పొట్టనబెట్టుకున్న కాసు బ్రహ్మానందరెడ్డికి ఆ మహానుభావులకి పోలిక ఏమిటి? "తెలుగు తేజం" పేరుతో తెలంగాణ ఆక్రమణకు నాలుగులేన్ల దారి వేసిన ఎన్టీఆర్‌కు, ఆ శిఖర సమానులకు పోలిక ఏమిటి? తెలంగాణ ఉద్యమాన్ని చీల్చి చెండాడిన రాజశేఖరరెడ్డికి ఆ దార్శనికులకు పోలిక ఏమిటి?

> ఆధిపత్య అహంకారానికి 'అస్తిత్వం మత్తే' సరైన జవాబు. టాంక్ బండ్ మీద మీ విగ్రహాలు మీరు తీసుకెళ్తే తెలంగాణ స్ఫూర్తిదాతల విగ్రహాలు నెలకొల్పే విషయంలో మా లిస్ట్ తయారుగా ఉంది. అందులో వివిధ సామాజిక వర్గాల నిష్పత్తి కూడ సిద్ధంగా ఉంది.



తెలంగాణలో ఉన్న విగ్రహ వ్యక్తుల పట్ల మాకు వ్యతిరేకత లేదు. వాళ్ళు మీ ప్రాంత ఆధిపత్య ప్రతీకలు, మీ భావజాల ప్రతీకలు కావడం పట్లనే మా వ్యతిరేకత. వాళ్ళు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కాబట్టి ఇక్కడ స్థానం ఉండాలంటే, మా ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, మా పి.వి. నరసింహారావు, మా అంజయ్య విగ్రహాలెన్ని ఉన్నవి మీ ప్రాంతంల?

నాలుగు – '2009 టాంక్‌బండ్ ఘటన తర్వాత (మిలియన్ మార్చ్), ఈ వార్తవల్ల (తెలంగాణ పరిరక్షణ వేదిక తీర్మానాల వార్త) మరోసారి తేలింది ఏమంటే విగ్రహాలకు ప్రాంతీయ భేదాలుంటాయ'ని, ఆయన మరో ఉవాచ.

అవును కచ్చితంగా ఉంటయ్. ఉండగూడదనేది ఆదర్శవాద ముసుగులోని ఆధిపత్య భావన.


అయిదు– "ప్రాంతీయ అస్తిత్వ మత్తులో అందరినీ నెత్తిన పెట్టుకోవాలా" అనేది ఇంకో వక్రీకరణ.

ఆధిపత్య అహంకారానికి 'అస్తిత్వం మత్తే' సరైన జవాబు. ఎవరిని నెత్తిన పెట్టుకోవాలో మేం నిర్ణయించుకుంటం. అడగడానికి మీరెవరు? టాంక్ బండ్ మీద మీ విగ్రహాలు మీరు తీసుకెళ్తే తెలంగాణ స్ఫూర్తిదాతల విగ్రహాలు నెలకొల్పే విషయంలో మా లిస్ట్ తయారుగా ఉంది. అందులో వివిధ సామాజిక వర్గాల (కుల, లింగ, మత) నిష్పత్తి కూడ సిద్ధంగా ఉంది. చరిత్రలో 'ఎవరిని తిరస్కరించాలో, ఎవరిని ప్రతిష్ఠించాలో' మాకు తెలుసు. మీ లాంటి వాళ్ల పిడివాదనా తెలుసు. తెలంగాణ అస్తిత్వం మత్తు అని, భారతదేశ స్వాతంత్ర్యం బూటకం అని మీరు అంటే అది భౌగోళిక విముక్తి అని మేం అంటం. మేం గతంలోని (భారతదేశ, తెలంగాణ) మంచిని స్వీకరిస్తం. అందుకే మిలియన్ మార్చ్‌లో శ్రీశ్రీ, జాషువా విగ్రహాలను కూలగొట్టేందుకు సందేహించినారు మావారు.

ఆరు– రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, పౌరహక్కుల వ్యతిరేక తదితర చట్టాల గురించి, ప్రస్తావించినారు. యెస్, వాటి గురించి పోరాడాలె. పోరాడుతం. ప్రాదేశిక అసమానతల గురించీ పోరాడుతం.

■ తెలంగాణ పరిరక్షణ వేదిక

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY హనుమకొండ HANUMAKONDA
గురువారం 11 సెప్టెంబరు 2025





పంటలకు శ్వాస.. రైతులకు ప్రయాస..

పంటల దిగుబడిపై యూరియా ప్రభావం

- వరి నాట్లు వేసినప్పటి నుంచే అవసరం
- పత్తి పంట పచ్చగా, ఏపుగా పెరిగేందుకు కీలకం
- మొక్కజొన్నతోపాటు ఇతర పంటలపై ప్రభావం
- కీలక దశలో యూరియా లేక రైతన్నలు ఆగమాగం
- సొసైటీల వద్ద అర్ధరాత్రి నుంచే పడిగాపులు
- బస్తాల కోసం రోడ్డెక్కుతున్న అన్నదాతలు
- ప్రత్యామ్నాయ, కృత్రిమ ఎరువులనూ వాడొచ్చంటున్న శాస్త్రవేత్తలు

■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

యూరియా కొరత కర్షకులకు కన్నీళ్లు తెప్పిస్తోంది. అదను దాటుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రాణం పెట్టి సాగు చేస్తున్న పంట.. యూరియా లేక దెబ్బతింటోందని ఆవేదన చెందుతున్నారు. యూరియా కోసం నిద్రాహారాలు మరిచి అర్ధరాత్రి నుంచే బారులు తీరుతున్నారు. మరోవైపు వర్షాలు అన్నదాతను అతాలకుత లం చేస్తున్నాయి. పంటలపై ఇసుక మేటలు కప్పేసి రైతుల కలలను చిదిమేస్తున్నాయి. నీట మునిగిన వరి, పూత, కాత దశలో ఉన్న పత్తి వర్షాలతో క్షీణిస్తోంది. వర్షాల ధాటికి, ఎరువుల కొరతతో దెబ్బతిన్న కర్షకుల భవిష్యత్తు ఇప్పుడు అనిశ్చితంగా మారింది.

తెగుళ్లు.. ఇసుక మేటలు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 6.14లక్షల ఎకరాల్లో వరి, 5లక్షల ఎకరాల్లో పత్తి, 3.20లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈసారి పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. దీంతో యూరియాకు డిమాండ్ కూడా పెరిగింది. కొరతకు తోడు విస్తీర్ణం పెరగటంతో యూరియా కష్టాలు అధికమయ్యాయి. దీంతోపాటు అకాల వర్షాలు రైతులను ఆగమాగం చేస్తున్నాయి. రోళ్లు పగిలేలా ఎండలు ఉండాల్సిన రోహిణి కార్తెలో వాన చినుకులు ఊరించాయి. దీంతో తొందరపడి రైతులు పత్తి విత్తనాలు నాటారు. ఆ తరువాత రెండునెలలు వానల జాడలేకుండా పోయింది. దీంతో చాలామంది రైతులు పత్తి విత్తనాలను రెండు, మూడుసార్లు విత్తాల్సి వచ్చింది. దీంతో పెట్టుబడి ఎకరాకు అదనంగా రూ.10వేల నుంచి రూ.15వేలకుపైగా పెరిగింది. ఈ క్రమంలో ఏపుగా పత్తి మొక్కలు పెరుగుతున్న క్రమంలో ఆగస్టు నెలలో మొదలైన వర్షాలు.. తీవ్ర నష్టాన్ని మిగుల్చుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చేలల్లో పత్తి మొక్కలకంటే గడ్డినే ఎక్కువ పెరుగుతుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. పైగా రోజుల తరబడి పత్తి చేలల్లో నీరు నిల్వ ఉండటంతో పత్తి మొక్కలు ఎర్రబారుతున్నాయి. ప్రస్తుతం గూడ దశలో పత్తి చేనులు ఉండగా, వర్షాలతో కాత, పూత నేలరాలి పోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గూడ నేలరాలకుండా రైతులు అదనంగా మందులు పిచికారీ చేస్తున్నారు. వరి నాట్ల దశలో ఉండటంతో ఇసుక, బురద మేటలు వేయగా, కొన్నిచోట్ల పూర్తిగా వరిపొలాలు నీట మునిగాయి. రోజుల తరబడి నీటిలో ఉండటంతో వరినారు కుళ్లిపోతోంది. పత్తితోపాటు వరి పంటకు కూడా భారీ వర్షాలు (మిగతా 7వ పేజీలో)

యూరియా లేక పంటలు దెబ్బతింటున్నాయి..



పది ఎకరాల్లో పత్తి, రెండు ఎకరాల్లో వరి, మరో రెండు ఎకరాల్లో మిరప పంటలు సాగు చేశాను. పది రోజులుగా యూరియా కోసం ఎరువుల షాపులు చుట్టూ తిరుగుతున్నా.. వరి, పత్తి, మిరప పంటలకు యూరియా లేకపోవటంతో పంటల ఎదుగుదల, పచ్చదనం తగ్గుతోంది. పొద్దంతా యూరియా కోసం క్యూ ఉండాలంటే.. చేనులో పనిపోతోంది. వ్యవసాయమే మాకు జీవనాధారం. పంటలకు సరిపడా యూరియాను ఇచ్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

\- పిట్టల రమేష్, రైతు, చిట్యాల, భూపాలపల్లి జిల్లా

ప్రత్యామ్నాయం వాడాలి



పంటలు బలంగా ఉండేందుకు నత్రజని అవసరం. యూరియాలో ఇది ఎక్కువగా లభిస్తుంది. ప్రస్తుతం యూరియా కొరత ఉన్న నేపథ్యంలో మార్కెట్లో నత్రజని కలిగిన అనేక ఫర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రధానంగా నానో యూరియా, 19-19-19, 13-0-45 తదితర ఎరువులను యూరియాకు ప్రత్యామ్నాయంగా వాడవచ్చు. రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడటం కూడా పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒకేసారి కాకుండా శాస్త్రవేత్తల సూచన మేరకు వివిధ దశల్లో పంటలకు నత్రజనిని అందించాలి.

\- డాక్టర్ విశ్వతేజ, పంట విస్తరణ శాస్త్రవేత్త, వరంగల్ పరిశోధన కేంద్రం



న్యూశాయంపేటలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కలెక్టర్లు సత్యశారద, స్నేహ శబరీష్, ఎమ్మెల్యే నాగరాజు

చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

వర్ధంతిలో పాల్గొన్న వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని హనుమకొండలోని న్యూ శాయంపేటలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహశబరీష్, సత్యశారద పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో పాటు హనుమకొండ రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.



ప్రచారం లేక.. పథకం గురించి తెలియక..

- నీరుగారుతున్న ఎన్ఎఫ్‌బీఎస్ పథకం
- రూ.20వేల సాయం పొందలేకపోతున్న నిరుపేద వితంతువులు
- నాలుగేళ్లలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,201 దరఖాస్తులే దాఖలు
- అధికారులు అవగాహన కల్పించడంలో విఫలం

7

నవంబరులో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

- 10 నుంచి 23 వరకు నిర్వహణ : కలెక్టర్
- ఆర్మీ, పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమావేశం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్మీలో చేరేందుకు కొన్ని నెలల కిందట ఆన్‌లైన్ విధానం ద్వారా పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నవంబరు 10 నుంచి 23వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని ఆర్మీ అధికారులు నిర్వహిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ కోసం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ మాట్లాడుతూ.. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి స్టేడియంలో ట్రాక్‌తోపాటు బారికేడింగ్, టెంట్లు, షామి యానాలు, విద్యుత్‌దీపాలు, సీసీ కెమెరాలు, జనరేటర్, మొబైల్ టాయిలెట్స్, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు ఆర్మీ అధికారులకు వివరించారు. సికింద్రాబాద్‌లోని ఆర్మీ రిక్రూట్‌మెంట్ కల్నల్ సునిల్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్మీలో అగ్నివీర్ నియామకాల కోసం గత ఏడాది హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఏడాది హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీలో అగ్నివీర్ నియామకాలకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రన్నింగ్ టెస్టుతో పాటు శారీరక సామర్థ్య పరీక్షలు, మెడికల్ టెస్టు విద్యార్హతల ధృవపత్రాలు పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీ విజయవంతానికి జిల్లా అధికారులు తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, ఆర్మీ మేజర్ ప్రకాష్‌రాయ్, ఆర్మీ అధికారులు గురుదయాల్‌సింగ్, సుభాష్, వీవీ నాయుడు, వినోద్ కుమార్ శర్మ, మనీష్‌కుమార్, ఆర్‌డీవో రాథోడ్ రమేష్, డీఆర్‌డీవో మేన శ్రీను, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, సీపీవో సత్యనారాయణ రెడ్డి, మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, స్పోర్ట్స్ అధికారి అశోక్‌కుమార్, హనుమకొండ ఏసీపీ నర్సింహరావు, మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్‌రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూమి కోసం ఘాతుకం

- తల్లిని చంపిన కూతురు
- భర్తతో కలిసి హత్య
- జనగామ జిల్లా పెద్ద తండా(కే)లో ఘటన





లక్ష్మి మృతదేహం, లక్ష్మి (ఫైల్)

పాలకుర్తి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భూమిపై కన్నేసిన కూతురు కన్నతల్లిపై కక్ష గట్టింది. ఎలాగైనా భూమిని దక్కించుకోవాలని భర్తతో కలిసి పన్నాగం పన్ని తల్లిని హత్య చేసింది. ఈ అమానుష ఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని పెద్దతండా(కే) గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సీఐ జానకీరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతండా(కే) గ్రామానికి చెందిన బాదావత్ లక్ష్మి (42) వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆమె భర్త తిరుపతి 15ఏళ్ల కిందట మృతి చెందాడు. ఈ దంపతులకు సంగీత ఏకైక సంతానం. ఐదేళ్ల కిందట ఇదే మండలంలోని దుబ్బతండా(ఎస్పీ) గ్రామానికి చెందిన బానోతు వీరన్నతో సంగీతకు వివాహం జరిగింది. ఆ సమయంలో కట్నకానుకలు, బంగారం ఇచ్చి తల్లి పెళ్లి చేసింది.

కాగా, లక్ష్మి పేరిట 20 గుంటల వ్యవసాయ భూమి ఉంది. దానిపై కుమార్తె సంగీత కన్నుపడింది. పలుమార్లు పట్టా చేయాలని తల్లిపై ఒత్తిడి తేగా నిరాకరించింది. దీంతో ఎలాగైనా ఆ భూమిని దక్కించుకోవాలనే దురుద్దేశంతో తల్లి లక్ష్మిని హత్య చేయాలని పథకం వేసింది. ఈ విషయాన్ని భర్తతో చర్చించింది. ఇద్దరు నిర్ణయం తీసుకొని మంగళవారం రాత్రి పెద్ద తండాకు చేరుకున్నారు. లక్ష్మి నిద్రలో ఉండగా, కూతురు సంగీత, అల్లుడు వీరన్న కలిసి ముఖంపై దిండుపెట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు.

కాగా, కూలీ పనికోసం పిలవడానికి బుధవారం వెళ్లిన ఓ మహిళ చూసి తండావాసులకు తెలుపడంతో పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని ఎస్ఐ, సీఐలు సందర్శించి వివరాలు సేకరించారు. కాగా, లక్ష్మి తండ్రి నేనావత్ చంద్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జానకీరాంరెడ్డి పేర్కొన్నారు.



టౌన్‌ప్లానింగ్ అధికారులతో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ అందజేయాలి

టౌన్‌ప్లానింగ్ అధికారులతో మేయర్ సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అర్హులైన భూయజమానులకు ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీం) ప్రొసీడింగ్స్ కాపీలు అందజేయాలని మేయర్ గుండు సుధారాణి కోరారు. బుధవారం వరంగల్ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ అధికారులతో మేయర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలో 31 వేల దరఖాస్తులు స్వీకరించామని, ఇప్పటి వరకు 50 శాతం దరఖాస్తులు పూర్తి చేశామన్నారు. ఇంకా మిగిలి ఉన్న దరఖాస్తులను టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు. ప్రతీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ప్రతీరోజు 10 దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ప్రతీ దరఖాస్తుదారుడికి సంబంధిత అధికారి ఫోన్ చేసి పూర్తి ఆధారాలు పరిశీలించిన తర్వాత ప్రొసీడింగ్స్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, సమ్మయ్య, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, టీపీఎస్‌లు, టీపీబీవోలు పాల్గొన్నారు.



జీడబ్ల్యూఎంసీలో ప్రారంభమైన హెల్ప్‌డెస్క్

జీడబ్ల్యూఎంసీలో పెన్షనర్స్ హెల్ప్‌డెస్క్

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ (టీఎస్‌జీవోస్ యూనియన్) అనుబంధ సంఘం వరంగల్ యూనిట్ ఆచార్య కొత్తపెల్లి జయ శంకర్ స్మారక హెల్ప్‌డెస్క్‌ను బుధవారం ప్రారంభించారు. వరంగల్ ఈస్ట్ సబ్ ట్రెజరీ అధికారి బి.సతీష్ చేతుల మీదుగా పెన్షనర్స్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బందెల ధర్మరాజు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పెన్షనర్స్ సమస్యలపై ఇకపై ఇక్కడి హెల్ప్‌డెస్క్ నుంచి సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీఏ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సర్వర్ హుస్సేన్, కార్యదర్శి గోవర్ధన్, గౌరవ అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, వరంగల్ జిల్లా యూనిట్ సెక్రెటరీ జోగిరెడ్డి, కోశాధికారి ఐలయ్యతో పాటు పెన్షనర్లు పాల్గొన్నారు.

బాలుడి వైద్యం కోసం పోలీసుల సాయం



బాధిత కుటుంబానికి విరాళం అందజేస్తున్న ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు

హసన్‌పర్తి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బాలుడి వైద్యం కోసం ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు నగదు సాయం చేశారు. మండలంలోని జయగిరికి చెందిన రాజేష్-మమత దంపతులు కూలీనాలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన తమ కుమారుడు రిత్విక్ డెంగీ జ్వరంతో బాధపడుతున్నట్లు, ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారమైంది. విషయం తెలుసుకున్న ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు స్పందించి తమకు తోచినట్లుగా రూ.28,416 నగదు సేకరించి బాలుడి తల్లిదండ్రులకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

రోడ్లు ఇట్లా.. ప్రయాణం ఎట్లా..



వంచనగిరి, శాయంపేట మధ్యలో అధ్వాన్నంగా మారిన రోడ్డు

గీసుగొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని వంచనగిరి, శాయంపేట హవేలికి వెళ్లే రోడ్లు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. దీంతో ఆ రోడ్లపై వెళ్లాలంటే వాహనదారులు హడలిపోతున్నట్లు వాపోతున్నారు. గత్యంతరం లేక గుంతల రోడ్ల గుండానే భయంగా ప్రయాణం సాగించాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. స్తంబంపల్లి నుంచి వంచనగిరి, శాయంపేట మీదుగా టెక్స్‌టైల్ పార్కు రైల్వేగేటు వరకు కొద్ది నెలల కిందట రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కంకరపోసి రోలర్‌తో చదును చేసి వదిలేశారు. అయితే వర్షాలకు రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణం నరకయాతనంగా మారిందని వాహనదారులు వాపుతున్నారు. గత కొన్ని నెలలుగా కంకర రోడ్డుపై ప్రయాణంతో ఇబ్బంది పడ్డామని, ఇపుడు గుంతల రోడ్డుతో నానా తంటాలు పడాల్సి వస్తుందని మండిపడుతున్నారు. ప్రతి రోజు వివిధ పనుల కోసం వరంగల్‌కు ఈ రోడ్డు గుండానే వెళ్లాల్సి ఉంటుందని వారు చెపుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతు పనులతో పాటు శాశ్వత బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

భద్రకాళి ఆలయ అధికారులకు హనుమకొండ కలెక్టర్ ఆదేశాలు

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రకాళి అమ్మవారి నవరాత్రి వేడుకల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని హనుమకొండ కలెక్టర్ స్నేహశబరీష్ ఆలయ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆమె అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఆలయ సుందరీకరణ పనులను పరిశీలించారు. ప్రధాన ద్వారం మొదటి గేటు నుంచి రెండో గేటు వరకు మధ్యలో ఉన్న పూజ సామగ్రి దుకాణాలు, హోటల్, సాయిబాబా దేవాలయం ముందున్న క్యాంటిన్, బొమ్మల దుకాణాలన్నీ కూడా వేరే ప్రాంతానికి తరలించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ఈ మేరకు వారికి నోటీసులు ఇవ్వాలని ఆలయ అధికారులకు సూచించినట్లు తెలిసింది. భక్తులు ప్రధాన ద్వారం నుంచి మాడ వీధుల రోడ్డు గుండా వల్లభ గణపతిని దర్శించుకొని అమ్మవారి దర్శనానంతరం యాగశాల నుంచి రెండో గేటు ద్వారా బయటకు వెళ్లేలాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు తెలిసింది.

కార్యక్రమంలో ఈవో రామల సునిత, కుడా అధికారులు అజిత్‌రెడ్డి, ఇంజనీర్లు, ఏసీపీ సత్యనారాయణ, చైర్మన్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేస్తున్న కలెక్టర్

ధూప, దీప అర్చకులకు నెలనెలా వేతనాలు

దేవాదాయ శాఖ కమిషనర్‌ను కోరిన అర్చక సమాఖ్య

హనుమకొండ కల్చరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని చేనేత భవన్‌లో దేవాదాయ శాఖ నూతన కమిషనర్‌గా, ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన శైలజ రామయ్యర్‌ను అర్చక ఉద్యోగ జాక్ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచారి, పరాశరం రవీంద్రాచారి తదితర ముఖ్య నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగులకు ప్రమోషన్లలో అన్యాయం జరుగుతోందని, క్యాడర్ స్ట్రెంత్‌పై దేవాలయాల ఆదాయాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ముఖ్యంగా ధూప, దీప నైవేద్యంలో పనిచేస్తున్న అర్చకులకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, వారికి నెల నెలా వేతనాలు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని, దీంతోపాటు 99 పీఆర్‌సీ వర్తింపజేసేలా సమగ్రమైన రిపోర్టు తయారుచేసి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శైలజ రామయ్యర్ స్పందిస్తూ.. అర్చక ఉద్యోగుల సానుకూల సమస్యలను పరిష్కరిస్తానని, దేవాదాయ శాఖ పక్షాన అర్చక వెల్ఫేర్ బోర్డు నుంచి నిధులు కేటాయించి హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయిస్తానని, క్యాడర్‌స్ట్రెంత్ విషయంలో సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి రిపోర్టులు తెప్పించుకుంటానని ఆయన హామీ ఇచ్చినట్లు గంగు ఉపేంద్రశర్మ చెప్పారు.



నూతన కమిషనర్‌ను సత్కరిస్తున్న అర్చక సమాఖ్య నేతలు

నేటి నుంచి పురుషుల కబడ్డీ సెలక్షన్స్

కేయూ క్యాంపస్ సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ, పీజీ పురుషుల ఇంటర్ కాలేజీ కబడ్డీ టోర్నమెంట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ ప్రకటించారు. సెప్టెంబరు 11, 12 తేదీల్లో కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల నేతృత్వంలో వర్సిటీ క్రీడాప్రాంగణంలో ఎంపికలు చేపడుతామని తెలిపారు. ఇతర వివరాలకు కేయూ క్యాంపస్ కళాశాలలో సంప్రదించాలన్నారు. బొల్లికుంట వాగ్దేవి కళాశాలలో అమ్మాయిల కబడ్డీ ఎంపికలు చేపడుతామని తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని మనోహర్ స్పష్టం చేశారు.

ఆనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య



నాగరాజు (ఫైల్)

గిర్మాజీపేట, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎలుగూరు- చింతల్‌పల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు కింద పడి బుధవారం తెల్లవారుజామున భూపతి నాగరాజు (26) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్ జీఆర్‌పీ సీఐ పి.సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రానికి చెందిన నాగరాజు 10 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ ఇటీవల కుదుటపడటంతో పాల వ్యాపారం చేసుకుంటున్నాడు. కాగా, ఇటీవల తలనొప్పినడుము నొప్పి తీవ్రం కావడంతో జీవితంపై విరక్తిచెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎంజీఎంలో పోస్టుమార్టం అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఆయనకు తల్లి, సోదరుడు ఉన్నారు. హెడ్‌కానిస్టేబుల్ ఎస్.రవీందర్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణచారి

రాంనగర్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తామని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా వరంగల్ నుంచి ఎన్నికైన పోటీ పరీక్షల నిపుణుడు మల్లోజ్ సత్యనారాయణ చారి తెలిపారు. బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి నీట్ పేరెంట్స్ సమావేశంలో సత్యనారాయణ చారి మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులకు స్థానికత కల్పించే జీవో నెంబర్ 33 గత ఏడాది పూర్తిగా అమలుచేయకపోవడంతో తెలంగాణకు చెందిన 86 మంది విద్యార్థులు ఎంబీబీఎస్‌లో సీట్లు కోల్పోయారన్నారు. అదే విధంగా ఈ ఏడాది సైతం 459 మంది వైద్యసీట్లు కోల్పోవాల్సిన పరిస్థితి తలెత్తగా నీట్ పేరెంట్స్ అంతా ఐక్యంగా ఉద్యమం చేసి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో విజయం సాధించామన్నారు. పేరెంట్స్ ఐక్యత ఇంతటితోనే ఆగిపోకుండా భవిష్యత్‌లో వైద్య విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్పందించే విధంగా అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి శెట్టి రమేశ్, జాయింట్ సెక్రటరీలు రఘుపతి, రాజు, గౌరవ సలహాదారుడు బీరెల్లి కమలాకర్, కోశాధికారి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు భాస్కర్‌రావు, రవికుమార్, సుజాత, కార్యవర్గ సభ్యులు గడ్డం స్వప్న, పబ్బం మానస, నరహరి, రత్నప్రసాద్, నరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణచారి

సైకాలజీ ఫ్యాకల్టీకి
నోటిఫికేషన్ ఇవ్వాలి

● కలెక్టర్‌కు నిరుద్యోగుల వినతిపత్రం

హనుమకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) హనుమకొండలోని ఉపాధ్యాయ శిక్షణా కళాశాల (సీటీఈ) లోని సైకాలజీ ఫ్యాకల్టీ పోస్టును నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా భర్తీ చేయాలని నిరుద్యోగులు కలెక్టర్‌ను అభ్యర్థించారు. ఈ మేరకు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఉన్నత పాఠశాల విద్య డైరెక్టర్ కూడా లేఖ రాశారు. సీటీఈలో సైకాలజీ ఫ్యాకల్టీగా ప్రస్తుతం పని చేస్తున్న ఆట సదయ్య డిప్యూటేషన్ గడువు ఈనెలాఖరుతో ముగుస్తుందని గుర్తు చేశారు. ఈ పోస్టులో ఆయననే డిప్యూటేషన్‌పై కొనసాగించేందుకు ప్రిన్సిపాల్ అబ్దుల్‌హై ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు పాఠశాల విద్యా డైరెక్టర్‌కు లేఖ రాశారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వరంగల్ రైల్వేగేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ అయిన సదయ్యను సీటీఈలో మళ్లీ డిప్యూటేషన్‌పై కొనసాగిస్తే విద్యావంతులైన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ ఫ్యాకల్టీ పోస్టు భర్తీకి నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ఇచ్చేలా చూడాలని కోరారు. నోటిఫికేషన్ ఇస్తే నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటారని, వారిలో అర్హులైన అభ్యర్థిని ఎంపిక చేస్తే నిరుద్యోగులకు న్యాయం చేసినట్లవుతుందని అన్నారు. ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. వినతి పత్రం సమర్పించినవారిలో బి.నవీన్, రాధాక్రిష్ణ, బి.రాజ్ కుమార్, బి.లక్పతి, ఎస్.వేమన, సీహెచ్ తిరుపతి రెడ్డి, శీలం రణం తదితరులు ఉన్నారు.

ఎల్లుండి అరబిందో స్వర్ణోత్సవ సంరంభం

హనుమకొండ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): అరబిందో హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13న సాయంత్రం 4.50 గంటలకు హనుమకొండ కిషన్‌పుర లోని వాగ్దేవి కళాశాల ఆడిటోరియంలో స్వర్ణోత్సవ కార్యక్రమం జరగనుంది. ఇదే వేదికపై శ్రీ అరవిందులు రాసిన పుస్తకాన్ని తెలుగులో భారత దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం పేరుతో వరిగొండ కాంతారావు అనువదించిన పుస్తకం ఆవిష్కరణ కూడా జరుగుతుంది. అరబిందో సొసైటీ హనుమకొండ శాఖ చైర్మన్ డాక్టర్ బండారి జగదీశ్ బాబు సభకు అధ్యక్షత వహిస్తారు. భారతీయ చరిత్ర సంఘం పూర్వాధ్యక్షుడు ఆచార్య ఎల్లాప్రగడ సుదర్శన్‌రావు గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు.

బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ మార్కెట్ కమిటీ



బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్, పాలక వర్గ సభ్యులు

ఎల్కతుర్తి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం బుధవారం బాధ్యతలు చేపట్టారు. హుజురాబాద్ మార్కెట్ నుంచి విడిపోయి స్వయం ప్రతిపత్తి సాధించుకున్న ఎల్కతుర్తి మార్కెట్ కమిటీకి మొదటి పాలక వర్గం సభ్యులు ఇన్‌చార్జి కార్యదర్శి అశోక్ చేతుల మీదిగా బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడిగా సుకినే సంతాజీ, వైస్ చైర్‌పర్సన్‌గా బొక్కల శ్రవంతి (ముస్తాపూర్), సభ్యులుగా అబ్బనవేన రాజయ్య (కేశవపూర్), గొడిశాల రాజయ్య (ఎల్కతుర్తి), దాట్ల ప్రవీణ్ (పెంచికల్‌పేట), బచ్చు బాపురావు (సూరారం), మంతుర్తి రాజయ్య (దామెర), గనబోయిన కొమురయ్య (ముల్కనూర్), రామోజు మొండయ్య (వంగర), జోడుముంతల వెంకటస్వామి (కొత్తకొండ), షేక్ హకీంపాషా (ముల్కనూర్), మాలోతు జగన్ (ఎర్రబెల్లి), ట్రేడర్‌గా బండి సుధాకర్ (జీల్గుల)లు బాధ్యతలు స్వీకరించారు. వీరిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టీపీసీసీ సభ్యుడు బొమ్మనపెల్లి అశోక్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవిందర్‌గౌడ్, మాజీ చైర్మన్ గోలి రాజేశ్వర్‌రావు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి, సీనియర్ నాయకులు పెండ్యాల తిరుపతి, రమేష్, నవీన్, శ్రీధర్‌రావు, సుమన్, బత్తిని రవిందర్‌గౌడ్, కడారి రాజు, ముప్పు శ్రీనివాస్, వివిధ గ్రామాల నాయకులు, మాజీ ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు పోరాటం చేయాలి

సహజ రచయిత్రి దాసోజు లలిత

బాలసముద్రం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ధిక్కార స్వరం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళా బిల్లులో బీసీవాటా కోసం పోరాటం చేయాలని సహజ రచయిత్రి దాసోజు లలిత అన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ (ఓబీసీ) ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో నిర్వహించిన బీసీ మహిళా చైతన్య సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సదస్సుకు ఓబీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ టి. విజయ లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ.. సబ్బండ కులాలు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రపంచీకరణ ప్రైవేటీ కరణతో బీసీ కుల వృత్తులు నాశనమై బతకలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీసీల బతుకులు బాగుపడాలంటే రాజ్యంలో వాటా కోసం యుద్ధం చేయాలని అన్నారు. మహిళలు చట్ట సభల్లోకి చేరిననాడే సమాజం బాగుపడుతుందని అన్నారు.

నిట్ ప్రొఫెసర్ రమాదేవి మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెగువ స్ఫూర్తితో ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాధికార యుద్ధంలో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఓబీసీ అధ్యక్షుడు సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. నేటి యువత పాలక వర్గాల కుట్రలను ఎదురించేందుకు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంకా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్, నాయకులు వేణుమాధవ్, ఎంఎస్. మూర్తి, సరిత, మేదరి సంఘం రాష్ట్ర నాయకురాలు దీకొండ సరిత, విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర నాయకురాలు సామనపల్లి లక్ష్మి, నగర కార్పొరేటర్లు రావుల కోమల, చీకటి శారద, భైరి లక్ష్మి, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దాసోజు లలిత

డేకేర్ సెంటర్‌లో ఉచిత న్యాయసలహాలు

హనుమకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటైన డేకేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్స్ కోసం బుధవారం నుంచి ఉచిత న్యాయ సలహాలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయ సలహాదారుగా పారాలీగల్ వలంటీర్ ఎం.ఉపేందర్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతీ బుధ, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉంటుంది. అవసరమైన వారు న్యాయసలహాలు పొందవచ్చునని. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 8074979359 అని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాటి కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తాడూరి లక్ష్మీనారాయణ, గంగారపు యాదగిరి, సుమతి, డాక్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాల్ఫిన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు

'డాల్ఫిన్'లో అరుదైన వ్యాధికి శస్త్ర చికిత్స

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): 72 రోజులు పసిబిడ్డ ప్రాణాన్ని కాపాడి డాల్ఫిన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ తన ప్రతిభను చాటుకుంది. సంగెం మండలం ముప్పడివరంనకు చెందిన స్వాతి-రాజు దంపతుల బిడ్డకు జన్మించినప్పటి నుంచే అరుదైన వ్యాధి ఉందని తెలియక చాలా హాస్పిటల్స్‌కు చూపించారు. అయినా లాభం లేకపోవడంతో హనుమకొండ చౌరస్తాలోని డాల్ఫిన్ ఆస్పత్రికి చేరుకున్నట్లు వైద్యులు తెలిపారు. ఆ శిశువుకు అరుదైన బిలియరి అట్రీసియా అనే ప్రాణాంతక లివర్ వ్యాధి ఉందని గుర్తించిన డాల్ఫిన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు.. క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ప్రత్యేక వైద్య పర్యవేక్షణలో శిశువు కోలుకొని బుధవారం డిశ్చార్జి చేయడంతో శిశువు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సురేశ్, డాక్టర్ నళిని, డాక్టర్ సిద్ధార్థ బృందం శస్త్రచికిత్సలో పాల్గొన్నారు.

ప్రముఖ కవి సంధ్యా రంగారావు మృతి



హనుమకొండ కల్చరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి, కథకుడు, వ్యాసకర్త హనుమకొండ పట్టణానికి చెందిన సంధ్యా రంగారావు (82) బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కాళోజీ సోదరులు స్థాపించిన మిత్రమండలికి 12 ఏళ్లుగా కన్వీనర్‌గా పని చేశారు. కాళోజీ సోదరులతోపాటు ఓరుగల్లు సాహితీలోకంతో ఆయన అపార అనుబంధం ఉంది. తెలుగు కవులకు, రచయితలందరికీ ఆయన సుపరిచితుడు. ఆయన మరణం ఓరుగల్లు సాహితీ లోకానికి ఎంతో తీరని లోటని ఈ సందర్భంగా కాళోజీ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగిళ్ల రామశాస్త్రి, కార్యదర్శి వీఆర్ విద్యార్థి సంతాపం వ్యక్తం చేశారు. డాక్టర్ అంపశయ్య నవీన్, ఆచార్య బన్న అయిలయ్య, పొట్లపల్లి శ్రీనివాసరావు, ఘంటా రామిరెడ్డి, డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్, పందిళ్ల అశోక్‌కుమార్ తదితర అనేక మంది కవులు సంధ్యా రంగారావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు.

మాయమైన ఆటో దొరికింది

హసన్‌పర్తి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): హసన్‌పర్తిలో మంగళవారం తెల్లవారుజామున మాయమైన ఆటో అదే రోజు రాత్రి చింతగట్టు క్యాంపులోని ఆర్‌టీవో కార్యాలయ సమీపంలోని రహదారిపై లభించింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. హసన్‌పర్తికి చెందిన ఆటోడ్రైవర్ పిట్టల క్రిష్ణ రాత్రి ఇంటి ముందు పార్క్ చేసిన ఆటో తెల్లవారేసరికి కనిపించలేదు. దీంతో క్రిష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం ఇంటి సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించగా హసన్‌పర్తికి చెందిన ఓ యువకుడు ఆటో తోసుకుంటూ తీసుకెళ్లడం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఆటో ఆచూకీ కోసం బాధితుడు క్రిష్ణ వెతుకుతుండగా చింతగట్టు క్యాంపులోని ఆర్‌టీవో కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై దొరికిందని వివరించాడు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	7555	5300
మక్కలు	2211	1521
కందులు	5859	3022
పెసళ్లు	6507	3022
పల్లికాయ (సూక)	5800	3500
పల్లికాయ (పచ్చిది)	3900	2400
పసుపు (కాడి)	10359	7889
పసుపు (గోల)	9859	8996
తేజ మిర్చి	12500	9500
తేజ ఏసీ	-	-
వండర్‌హాట్	-	-
వండర్‌హాట్ ఏసీ	16200	12000
యూఎస్341ఏసీ	14500	9000
దీపిక	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	4000

- వరంగల్ వ్యవసాయం



పాకాలలో దెబ్బతిన్న హరిత కాటేజీలు



పాకాలలో మూసివేసిన హరిత రెస్టారెంట్

కళా విహీనం.. కాటేజీలు

- పూర్తిగా దెబ్బతిన్న 5 కుటీరాలు
- మరమ్మతులకు నోచుకోని వైనం
- పట్టించుకోని అధికారులు
- అందుబాటులోకి తీసుకు రావాలంటున్న పర్యాటకులు

ఖానాపురం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : చుట్టూ దట్టమైన అడవులు, ఎత్తైన వృక్షాలు, సెలయేటి సవ్వడులు, పక్షులు కిలకిల రాగాలకు పెట్టిందిపేరు పాకాల. నిత్యం జిల్లా నలుమూలలతో పాటు దేశ విదేశాల నుంచి పాకాల అందాలను వీక్షించడానికి వందలాది మంది పర్యాటకులు విచ్చేసి పాకాల ఒడిలో సేదతీరు తుంటారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గొప్ప పర్యాటక ప్రదేశమైన పాకాలలో పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హరిత కాటేజీలు కొంత కాలంగా నిరుపయోగంగా మారాయి. ఎంతో మంది పర్యాటకులకు ఆశ్రయమిచ్చిన కాటేజీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరమ్మతులకు నోచుకోకపోవడంతో టూరిజం అధికారులు సేవలను నిలిపివేశారు.

దీంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు పాకాలలో విడిదిచేసే భాగ్యం లేకుండాపోయింది. పాకాలకు వచ్చే పర్యాటకుల కోసం బస చేయడానికి 2017లో అప్పటి ప్రభుత్వం పర్యాటక శాఖకు సంబంధించిన నిధులు కోట్లాది రూపాయల వెచ్చించింది. అధునాతన పద్ధతిలో 7కాటేజీల నిర్మాణం చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. అందులో 4 టెంటెడ్ అకామిడేషన్ కాటేజీలు కాగా, మరో 3 గ్లాసెస్ అకామిడేషన్‌తో నిర్మాణం చేపట్టింది. దీంతో పాకాలకు విచ్చేసే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగింది. పాకాల కాటేజీల్లో బస చేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు వస్తుండడంతో వారికి భోజన వసతి సౌకర్యం కల్పించేందుకు పర్యాటకశాఖ హరిత రెస్టారెంట్, పాకాల సరస్సులో బోటింగ్‌నూ ప్రారంభించింది. దీంతో పర్యాటక శాఖకు ఆదాయం పెరిగింది.

కరోనాతో మొదలైన కష్టాలు

2020లో వచ్చిన కరోనాతో పాకాల టూరిజానికి కష్టాలు ప్రారంభమయ్యాయి. కరోనాతో హరిత కాటేజీలను, రెస్టారెంట్‌ను, బోటింగ్‌ను మూసివేశారు. కానీ, కరోనా అనంతరం రెస్టారెంట్, బోటింగ్ తిరిగి ప్రారంభించబడలేదు. దీంతో కొంతమంది సిబ్బందిని సైతం తొలగించారు. 2017లో నిర్మాణమైన హరిత కాటేజీలు కొద్ది సంవత్సరాలు ఎలాంటి మరమ్మతులు లేకుండా పర్యాటకులకు అందుబాటులో ఉన్నాయి. కాలం గడిచే కొద్ది కాటేజీలు క్రమేణా దెబ్బతిన్నాయి. గత 2 సంవత్సరాలుగా కాటేజీలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. గ్లాసెస్ కాటేజీల రూఫ్ లెవల్ పూర్తిగా దెబ్బతింది. వర్షం వస్తే కురుస్తున్నది. లోపల ఫర్నిచర్ సైతం ధ్వంసమైంది. దీంతో పర్యాటకులు రాలేని పరిస్థితి దాపురించింది. దీంతో కొద్ది నెలల క్రితం పర్యాటక శాఖ కాటేజీలను ఆన్‌లైన్ నుంచి తొలగించింది. ఇప్పటి వరకు 3 గ్లాసెస్, 2 టెంటెడ్ కాటేజీలను పూర్తిగా మూసివేశారు. మరో 2 టెంటెడ్ కాటేజీలను అవసరానికి మాత్రమే వాడుకుంటున్నారు. 7 కాటేజీలు ఉపయోగంలో ఉన్నప్పుడు నెలకు ఆదాయం రూ1.50లక్షలకు పైగానే ఉండేది. ప్రస్తుతం నెలకు రూ.25 వేలలోపు మాత్రమే వస్తున్నదని అదేవిధంగా రెస్టారెంట్ నడిచినప్పుడు ఆదాయం నెలకు రూ.50వేలకు పైగా ఉండేదని, బోటింగ్ ఆదాయం సైతం నెలకు రూ.1.50 లక్షల వరకు ఉండేదని టూరిజం అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రెస్టారెంట్ మూసివేయడం, బోటింగ్‌ను అటవీశాఖకు ఇచ్చారు. దీంతో ఆధాయం గణనీయంగా తగ్గిపోయింది.

కాటేజీలు దెబ్బతినడంతో మరమ్మతులు చేపట్టడానికి 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అది ఆచరణలో కార్యరూపం దాల్చలేదు. రెండు నెలల కిందట టూరిజం అధికారులు పాకాల కాటేజీలను పరిశీలించారు. కాటేజీల సేవలు ఆన్‌లైన్‌లో లేకపోవడంతో 2 కాటేజీల సేవలను తిరిగి ఆన్‌లైన్‌లో చేర్చారు. అలాగే దెబ్బతిన్న కాటేజీల మరమ్మతులకు రూ.30లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్‌కు పంపించారు. దీనికి తోడు పాకాలలో మరో 4 నూతన కాటేజీల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. కానీ, ఇప్పటివరకు స్పష్టత లేదు. ఇప్పటివరకు మరమ్మతులు, నూతన కాటేజీల నిర్మాణానికి నిధులు మంజూరు కాలేదు. కాటేజీల ఆదాయం పడిపోవడంతో అందులో విధులు నిర్వర్తించే సిబ్బందికి కావాల్సిన జీతాలు కూడా వెళ్లలేని పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా పాకాలలో పర్యాటక అభివృద్ధికి సంబంధిత శాఖ మంత్రి, కలెక్టర్ తక్షణమే స్పందించి దెబ్బతిన్న కాటేజీల మరమ్మతులకు నిధులు మంజూరు చేసి, వాటిని ఆధునీకరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని పర్యాటకులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం

అలంకారప్రాయంగా స్పీడ్ బోట్

పాకాల సరస్సులో స్పీడ్ బోటు సేవలు నిలిచిపోయాయి. స్పీడ్ బోట్‌ను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని పర్యాటకులు కోరుతున్నారు. పర్యాటక ప్రదేశమైన పాకాల అందాలను వీక్షించడానికి వివిధ ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది పర్యాటకులు వస్తుంటారు. పాకాల అందాలతో పాటు సరస్సులో బోటు షికారు చేయాలని కోరుకుంటారు. కానీ కొన్నేళ్లుగా పాకాలలో బోటింగ్ సేవలు నిలిచిపోవడంతో పర్యాటకులు అసంతృప్తికి గురవుతున్నారు. గత వేసవిలో అటవీ శాఖాధికారులు పాకాలలో బోటింగ్ సేవలను పునరుద్ధరించి డీలక్స్, స్పీడ్ బోట్లను ఏర్పాటు చేశారు. డీలక్స్ బోట్‌లో సామర్థ్యం 19 మంది కాగా, స్పీడ్ బోట్‌లో 4గురు విహరించవచ్చు. అయితే బోటింగ్ సేవలను పునరుద్ధరించిన నాటి నుంచి స్పీడ్‌బోట్ సేవలను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురాలేదు. పాకాల సరస్సులోనే తాళ్లతో కట్టివేసి అలంకారప్రాయంగా ఉంచారు. దీంతో స్పీడ్ బోట్‌లో షికారు చేయాలనుకునే పర్యాటకులు నిరాశ చెందుతున్నారు. ఇప్పటికైనా పర్యాటకుల కోసం స్పీడ్‌బోటు సేవలను అందుబాటులోకి తీసుకురావాలని పర్యాటకులు కోరుతున్నారు.



పాకాల సరస్సులో తాళ్లతో కట్టి వేసిన స్పీడ్ బోట్

ప్రచారం లేక.. పథకం గురించి తెలియక..

నీరుగారుతున్న ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం

- నామమాత్రంగా దరఖాస్తుల దాఖలు
- నాలుగేళ్లలో ఉమ్మడి జిల్లాలో 1,201 దరఖాస్తులే..
- రూ.20 వేల సాయం పొందలేక పోతున్న నిరుపేదలు

హనుమకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్‌ఎఫ్‌బీఎస్) గురించి ప్రజల్లో ప్రచారం కొరవడింది. ఈ పథకం గురించి చాలా మందికి తెలియక దరఖాస్తులు పెద్దగా చేసుకోవడం లేదు. స్థానిక పాలనా యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఈ పథకానికి విస్తృత ప్రచారం కల్పించాల్సి ఉండగా, అధికారులు పట్టించుకోవడం లేదు. దీనితో ఈపథకం ద్వారా నిరుపేదలు ప్రయోజనం పొందకపోవడంతో లక్ష్యం నీరుగారుతోంది.

కుటుంబ పెద్ద మరణిస్తే..

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఆకస్మికంగానీ, లేదా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఒకింత సాయంగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ప్రవేశపెట్టింది. పథకం ఉద్దేశం బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో పేద ప్రజల దరిచేరడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన లేకపోవడం, అధికారుల పట్టింపు లేని కారణంగా ప్రజలు దరఖాస్తు చేయడం లేదు.



మార్గదర్శకాలు

ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం గురించి ప్రజలకు తెలియచేయడానికి నిర్వహించాల్సిన ప్రచార కార్యక్రమంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ పథకంపై విస్తృత ప్రచారం కల్పించడానికి ప్రభుత్వ బహుళ మార్గాలను (మల్టీ మోడల్) అనుసరించాలని, రేడియో, టెలివిజన్, స్థానిక వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం, గ్రామ సభల్లో, పంచాయతీ సమావేశాల్లో ఈ పథకం గురించి పదే పదే వివరించడం, క్షేత్రస్థాయి సిబ్బంది, ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు, ప్రజలకు స్వయంగా చేరువై దరఖాస్తు ప్రక్రియలో సహాయం అందించడం, బ్యాంకులు సైతం తమ గ్రామీణ శాఖల్లో ఈ పథకానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు ప్రదర్శించడం, ఖాతారులకు అవగాహన కల్పించడం వంటివి చేయాలని అందులో పేర్కొన్నది. కానీ జిల్లా యంత్రాంగాలు ఇవేవి చేయడం లేదు. గ్రామ, మండల స్థాయి అధికారులు అసలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఈ పథకం కింద ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాలేదంటే ప్రచారం ఎలా జరుగుతుందో స్పష్టమవుతోంది.

రూ.20 వేల సాయం


కుటుంబ యజమాని చనిపోతే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రూ. 20,000 ఆర్థిక సాయాన్ని కేంద్రం అందజేస్తుంది. తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు, కులం, ఆదాయం, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం, బ్యాంకు ఖాతా పత్రాలతో ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులలు స్వీకరిస్తారు. మరణించిన వ్యక్తి 18-60 ఏళ్ల మధ్య ఉండాలి. మృతి చెందినప్పటి నుంచి రెండేళ్ల వరకు ఎప్పుడైనా ఈ పథకానికి దరఖాస్తులు సమర్పించుకునే అవకాశం ఉంది. ఆర్థిక సహాయం సాధారణంగా కుటుంబంలోని వితంతువుకు లేదా అవివాహిత కుమార్తెకు లభిస్తుంది. దరఖాస్తులను గ్రామ, మండల స్థాయిలో సంబంధిత పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలి. ఆమోదం పొందిన తర్వాత సహాయం కోసం ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్‌లో సమాచారం నమోదవుతుంది.

నాలుగేళ్లలో 1,201 దరఖాస్తులే..

ఉమ్మడి జిల్లాలో 75 మండలాల్లో 1,705 పంచాయతీలు ఉన్నాయి. ఏటా నిరుపేద కుటుంబాలకు చెందిన యజమానులు వందల సంఖ్యలో వివిధ కారణాలతో మృతి చెందుతూనే ఉన్నారు. వారి నుంచి ఎలాంటి దరఖాస్తులు రావడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2021 సంవత్సరం నుంచి 2025 జులై 31 వరకు 1,201 దరఖాస్తులు వచ్చాయి. వరంగల్ జిల్లాలో 267, హనుమకొండ జిల్లాలో 290, జనగామ జిల్లాలో 250, మహబూబాబాద్ జిల్లాలో 185, ములుగు జిల్లాలో 99, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 110 వచ్చాయి. వీటిలో ఈ యేడు జూలై వరకు 571 ఆప్రూవల్ అయ్యాయి.

పెన్నులు, పెన్సిళ్లంటే మక్కువ

- రూ.2 నుంచి 62 వేల వరకు పెన్నుల సేకరణ
- కేయూ ఉద్యోగి రాము బన్నూర్కర్ హాబీ





రాము బన్నూర్కర్ చేతిలో ప్రాణం పోసుకున్న చిత్రాలు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పెన్నులు, పెన్సిళ్లంటే ఆయనకు మక్కువ ఎక్కువ. కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్న రాము బన్నూర్కర్ చిన్నప్పటి నుంచే పెన్నులు, పెన్సిళ్లపై ఇష్టం పెంచుకున్నాడు. రూ.2నుంచి రూ.62వేల ఖరీదు చేసే అత్యధునికమైన పెన్నులను సేకరించాడు. ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్‌లోకి వస్తున్న పెన్నులు, పెన్సిళ్లతో స్ఫూర్తిదాయక కళాఖండాలను సృష్టిస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నాడు. పెన్నులు, పెన్సిళ్ల చారిత్రక మూలాల చెబుతూ వాటితో ఆధునిక అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాడు. ప్రకృతి రమణీయతను ప్రతిబింబించే చిత్రాలతో పాటు పక్షులు, జంతువులు, పండ్లతో సృజనాత్మక చిత్రాలను అలవోకగా గీసి ఔరా అన్పిస్తున్నారు. రాము బన్నూర్కర్ చేతిలో అనేక కళాత్మక చిత్రాలు రూపు దిద్దుకున్నాయి. దేవతలు, కార్టూన్ పాత్రలతో పాటు పండ్లు, పువ్వులు, జంతువుల చిత్రాలను సాఫ్ట్ వాటర్ కలర్, అయిల్ బేస్‌డ్ పెన్సిళ్లు, లిమినన్స్ పబిలో పెన్సిళ్లతో అద్భుతంగా చిత్రాలను గీశారు. హ్యాండ్ మేడ్ పేపర్‌లో సంక్లిష్టమైన దశావతర శ్రేణి పెయింట్లతో సామరస్యపూర్వక చిత్రాలను రమ్యంగా తయారుచేసి ఔరా అనిపించారు. మెటాలిక్ గోల్డ్, సిల్వర్ పెన్సిళ్లతో మెరిసే కళాఖండాలు, మల్టీకలర్ పెన్సిల్‌తో మంత్ర ముగ్ధులను చేసే అనూహ్యమైన ఛాయలను సృష్టించారు. సాధారణ స్కెచ్‌లతో సృజనాత్మకతను జోడించారు.



కళాత్మక చిత్రాలతో ప్రయాణం :

రాము బన్నూర్కర్, కేయూ ఉద్యోగి



సాధారణ గ్రాఫైట్ పెన్సిల్‌తో నా కళాత్మక ప్రయాణం మొదట ప్రారంభమైనది. మంచి అకృతులతో దీపావళి పండుగకు గ్రీటింగ్స్ చెబుతూ స్నేహితులకు రూ.2ఖర్చుతో 6, 12 రంగులుండే సాధారణ పెన్సిల్ డబ్బాల కొనుగోలుతో ప్రయాణం ప్రారంభమైంది. తర్వాత రూ. 120 జర్మనీ పెబర్ క్యాస్టిల్ ప్రొఫెషనల్ గ్రేడ్ సెట్లను ఉపయోగించాను. తాజాగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కళాకారులు వాడే అసాధారణమైన స్విట్జర్లాండ్ దేశానికి చెందిన 120 షేడ్ క్యారన్ డీఅర్చ్ సెట్‌లతో కళాకృతులను రూపొందిస్తున్నాను. వాస్తవానికి పెన్నులు, పెన్సిళ్లు కేవలం రచనా పరికరాలు మాత్రమే కాదు. అవి మన ఊహాశక్తికి పొడగింపులు, సృజనాత్మకతకు ఉత్ప్రేరకాలు. చిన్న ఉపకరణాలు సమాజంపై గణనీయమైన, శాశ్వత ముద్ర వేయగలవు. శక్తివంతమైన గుర్తులుగా పెన్నులు, పెన్సిళ్లను గుర్తించాలి.

సైనిక్ స్కూల్‌ను త్వరగా ప్రారంభించాలి

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ఎంపీ కావ్య విజ్ఞప్తి



కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను సీఎంతో కలిసిన ఎంపీ కావ్య

హనుమకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో బుధవారం ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, సహచర ఎంపీలోతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. వరంగల్‌లో సైనిక్ స్కూల్‌ను త్వరగా ప్రారంభించే విషయమై ప్రత్యేకంగా అభ్యర్థించారు. సైనిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే యువతకు నైపుణ్యాభివృద్ధి, క్రీడా రంగంలో ప్రోత్సాహం కల్పించడంతో పాటు జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రస్తుత టీపీటీ విధానానికి బదులుగా పాత పద్ధతిలోనే సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీ కోరారు. సైనిక్ స్కూల్ ద్వారా విద్యార్థులు శారీరక, మానసికంగా ఎదుగుతారని, వారిని దేశ సేవలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని తెలిపారు. అంతేకాకుండా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రికి వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

- యూరియా కోసం వెళ్లి వస్తుండగా మృతి చెందాడని బంధువుల ఆరోపణ
- జనగామ జిల్లాలో ఘటన



కాసాని ఐలయ్య (ఫైల్)

పెద్దవంగర/కొడకండ్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ రైతుకు తీవ్ర గాయాలు కాగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమాదం జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని నర్సింగాపురంలో మంగళవారం జరుగగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కొడకండ్ల ఎస్‌ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన కాసాని అయిలయ్య(44) అనే రైతు వ్యక్తిగత పనుల నిమిత్తం మంగళవారం కొడకండ్ల మండల కేంద్రానికి బైక్‌పై వచ్చాడు. పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో మండలంలోని నర్సింగాపురం వద్దకు చేరుకోగానే రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న అందె యాకయ్య అనే వృద్ధుడిని ఢీకొట్టి కిందపడ్డాడు. ఈ సంఘటనలో అయిలయ్యకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు సంతు, కుమార్తె సమత ఉన్నారు. కాగా, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ రాజు పేర్కొన్నారు.

యూరియా కోసం వెళ్లాడు..

కాసాని అయిలయ్య యూరియా కోసం బైక్‌పై రైతు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందినట్లు ఆయన బంధువులు పేర్కొన్నారు. వారి వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన కాసాని ఐలయ్య (44) తనకు ఉన్న వ్యవసాయం సాగుచేస్తూ గొర్రెలను కాస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పంటకు అవసరమైన యూరియా కోసం స్థానికంగా ప్రయత్నించగా దొరకలేదు. దీంతో జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన తన బావమరిది చెన్నబోయిన మల్లేశ్ పేరు మీద యూరియా బస్తాలు తీసుకునేందుకు మంగళవారం ఏడునూతుల గ్రామానికి వెళ్లాడు. అక్కడ రెండు యూరియా బస్తాలు తీసుకుని ద్విచక్రవాహనంపై వేసుకుని కాన్వాయిగూడెంలోని తన ఇంట్లో వేశాడు. మరో బస్తా కోసం కొడకండ్లకు బైక్‌పై వెళ్లగా దొరకకపోవడంతో కాన్వాయిగూడెంకు వస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదానికి గురై మృతి చెందాడని బంధువులు పేర్కొన్నారు.

పంటలకు శ్వాస.. రైతులకు ప్రయాస..

(5వ పేజీ తరువాయి)

తీవ్రనష్టాన్ని చేకూర్చుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఒక్క బస్తా చాలు..

ఇప్పుడిప్పుడే నాట్లు పూర్తి కావొస్తుండటం.. జొన్న మొక్కలు చిగురిస్తుండటం.. పత్తి కాత, పూతకు చేరుకోవటంతో పంటలకు నత్రజనిని అందించాల్సి ఉంది. ఒక్క యూరియా బస్తా అయినా ఇవ్వండీ.. పంట ప్రాణం పోసుకుంటుందని రైతులు ప్రాధేయపడుతున్నారు. ఏ పంటకైనా నత్రజని కలిగిన యూరియా లేకుంటే ఎదుగుదల, పచ్చదనం ఉండదని రైతులు పేర్కొంటున్నారు. ప్రధానంగా ఆకుల పెరుగుదలను యూరియా ప్రోత్సహిస్తుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. మొక్కలను పచ్చగా, ఆరోగ్యంగా ఉంచడానికి యూరియానే దిక్కని చెబుతున్నారు. వరి పంటలో నాటు వేసిన సమయంలో తొలిసారి, 30-35రోజుల్లో రెండోసారి, 60-70రోజుల మధ్య మూడోసారి యూరియాను రైతులు పంటకు వేస్తారు. తొలిసారి నాట్ల సమయంలో వేసే యూరియాలో ఉన్న నత్రజని వరి మొక్కలకు బలాన్ని ఇచ్చి.. పచ్చగా, ఏపుగా పెరిగేందుకు దోహద పడుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. అలాగే పత్తి, మిర్చి పంటలకు కూడా నత్రజని కోసం యూరియాను రెండు విడతల్లో వినియోగిస్తారు. ప్రస్తుతం పత్తి కాత, పూత మొదలైంది. ఇలాంటి సమయంలో యూరియా కొరత అన్నదాతను తీవ్రంగా వేధిస్తోంది. యూరియా సరైన సమయంలో పంటలకు వేయకపోవటంతో పంటలకు ఎర్రతెగుళ్ల వస్తున్నాయని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. యూరియా లేకపోవటంతో పత్తి మొక్కలు ఎదగటం లేదని వాపోతున్నారు. అదను దాటుతోందని, ఇప్పుడు యూరియా వేయకుంటే పంటలు ఇక చేతికిరావనే ఆవేదనలో అన్నదాతలు ఆవేదనలో ఉన్నారు. దీంతో యూరియా బస్తాల కోసం సొసైటీల వద్ద జాగారం చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ ప్రచారం ఏదీ ?



మార్కెట్లో తక్కువ ధరకు యూరియా లభిస్తుండటంతో మోతాదు మించి కూడా వాడకం పెరిగిందనే వానలు ఉన్నాయి. దీంతో యూరియా కొరతతో రైతులు రోడ్డెక్కాల్సి వస్తోంది. అయితే యూరియాకు ప్రత్యామ్నాయంపై ప్రచారం లేకపోవటంతోనే అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పంటలు బలంగా ఉండాలంటే నత్రజని అవసరమని, దీంతో 46శాతంకు పైగా నత్రజని ఉన్న యూరియానే రైతులు పంటలకు వాడుతున్నారని వ్యవసాయ శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

అయితే ప్రస్తుతం యూరియా కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా మార్కెట్లో లభించే అనేక ఎరువులను పంటలపై పిచికారీ చేయవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ప్రధానంగా ఒక ఎకరాకు అర లీటరు నానో యూరియాను పిచికారీ చేస్తే సరిపోతుందని, యూరియా ధరతో సమానంగానే నానో యూరియా ధరలు ఉన్నాయని పేర్కొంటున్నారు.

19-19-19, 13-0-45, పాలిపిడ్ తదితరులు ఎరువులను యూరియాకు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చునని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఎకరాకు 200కిలోల వేపపిండి లేదా వర్మీ కంపోస్ట్, పశువులు, గొర్రెలు, మేకల ఎరువులను కూడా పంటల బలానికి వినియోగించుకోవచ్చని సూచిస్తున్నారు. ఆవు మూత్రం కూడా పంటలకు బలాన్నిస్తాయని అంటున్నారు. పంటలకు ఒకేసారి బస్తాల కొద్ది యూరియాను పంటలకు వేయవద్దని, విడతల వారిగా ఆయా పంటలకు అందించాలని సూచిస్తున్నారు. పత్తి పంటకు ఎకరాకు 100 నుంచి 110 కిలోల యూరియా వాడాలని, దీనిని కూడా రెండు, మూడు విడతల్లో పత్తి వేళ్లకు అడుగుదూరంలో భూమిలో వేసి, మట్టి కప్పివేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వేర్ల పైన వేయటం వలన గాలికి ఆవిరి కావటం, వర్షం పడితే నీటిలో కరిగి కొట్టుకపోవటంతో వేసిన యూరియా ప్రయోజనం లేకుండా పోతుందని సూచిస్తున్నారు. యూరియా అందుబాటులో లేనప్పుడు ప్రత్యామ్నాయ ఎరువులను వాడి పంటలను కాపాడుకునే ప్రయత్నం చేయవచ్చునని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

కృత్రిమ ఎరువులు కూడా బలాన్నిస్తాయి..

డాక్టర్ ఎ.విజయ్‌కుమార్, సీనియర్ శాస్త్రవేత్త, కో-ఆర్డినేటర్, టీఆర్‌వీకే, వరంగల్



ప్రతీ పంటకు యూరియా అవసరమే. దుక్కులు దున్నిప్పటి నుంచి యూరియా అవసరాలు ఉంటాయి. పంటలు మొదలైనప్పటి నుంచి కనీసం ఒక్కసారైనా యూరియా వేయాలి. ప్రస్తుతం యూరియా కొరత ఉండటంతో రైతులు ప్రత్యామ్నాయం వైపు చూడాలి. కృత్రిమ ఎరువులతో కూడా పంటలకు బలం చేకూరుతుంది. ఆవు, గేదె, గొర్రెలు, మేకల ఎరువులను పంటలకు వేస్తే బలం వస్తుంది. అంతేకాకుండా మార్కెట్లో లభించే నానో యూరియా, పాలిపిడ్ వంటి ఎరువులను కూడా యూరియాకు ప్రత్యామ్నాయంగా నత్రజని కోసం వాడవచ్చు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాంనగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా గురువారం నగరంలోని పలు సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. న్యూశాయంపేట, నక్కలగుట్ట, ఆర్ఈసీ, పెద్దమ్మగడ్డ సబ్‌స్టేషన్ పరిధిలోని వాసవికాలనీ, గాయత్రి టెంపుల్ ఏరియా, దుర్గాదేవి కాలనీ, నక్కలగుట్ట వాటర్ ట్యాంక్ బ్యాక్ సైడ్ ఏరియా, సర్క్యూట్ హౌస్ రోడ్డు, కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ, కోర్టు బ్యాక్ సైడ్ ఏరియా, ప్రశాంత్‌నగర్, టీచర్స్‌కాలనీ, చైతన్యపురి కాలనీ, ఎస్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్, దత్తాక్షేత్రం, అమోషి వాటర్ ప్లాంట్, కేఎస్ గార్డెన్, సునిల్ సామిల్, హనుమాన్ జంక్షన్, లోటస్ కాలనీలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, కేయూసీ సబ్‌స్టేషన్ పరిధిలోని ఈద్గా, కుమార్‌పల్లి, లష్కర్‌బజార్ మెయిన్ రోడ్డు, పబ్లిక్ గార్డెన్ ఏరియాలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు, నయీంనగర్, లష్కర్‌సింగ్, కొత్తూర్, డబ్బాల ఏరియాలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పెద్దమ్మగడ్డలోని హనుమాన్‌జంక్షన్, దత్తాక్షేత్రంలో ఉదయం 11.30 నుంచి 1.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని డీఈ తెలిపారు.

తెలంగాణ నిప్పు కణిక చాకలి ఐలమ్మ

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- వీరనారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి
- ఆమె సేవలు కొనియాడిన ప్రజాప్రతినిధులు, నేతలు

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ త్యాగాలను ప్రతీ ఒక్కరు అనుసరించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ న్యూ శాయంపేట సర్కిల్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 40వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలపై జరుగుతున్న అన్యాయాలపై మరువలేని త్యాగాలు చేశారని చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఐక్యతతో వారిని స్మరించుకుంటూ నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, రజక సంఘం నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ టౌన్: తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నార్లగిరి రమేష్ అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజక వర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు సల్వాజి రవీందర్‌రావు, నయీమొద్దీన్, హరి రమాదేవి, రఘు, యాదగిరి, మోటిక రాజు, కోటేశ్వర్‌రావు, జానకీరాములు, దేవమ్మ, శ్రీకాంతాచారి, మహేష్, వీరస్వామి, అఫ్జల్, ఖలీల్, రాజ్‌కుమార్, కోటి లింగం, శ్రీధర్‌రావు, సర్దార్ తదితరులు పాల్గొన్నారు. హనుమకొండ వేయిస్తంభాల గుడి సమీపంలోని చాకలి ఐలమ్మ పార్కులో చాకలి ఐలమ్మ వర్ధంతిని తెలంగాణ రజక నవ నిర్మాణ సంఘం అధ్యక్షుడు చీకటి రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీకటి వీరస్వామి, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఆనందం, దురిశెట్టి చంద్రమౌళి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మడికొండలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

కేయూ క్యాంపస్ : చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి గొప్పదని కేయూ రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం అన్నారు. బుధవారం కేయూ బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బొడిగే సతీశ్ నేతృత్వంతో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూ బీసీ సెల్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాలలో కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ టి.నాగయ్య అధ్యక్షతన, బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు హాజరై అయిలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేటు వద్ద హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేయూ మొదటి గేటు వద్ద తెలంగాణ రజక విద్యార్థి సంఘం నేతృత్వంలో అయిలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

వడ్డేపల్లి: హనుమకొండ వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ బత్తిని చంద్రమౌళి గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

హనుమకొండ భద్రకాళి చెరువు మత్తడి ప్రాంతంలోని రజక సంఘం కార్యాలయం ఆవరణలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి జీడబ్ల్యూఎంసీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, చాకలి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్ రావుల సుదర్శన్, రావుల శ్రీహరి, చీకటి ఆనంద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హనుమకొండలోని ఇందిరానగర్‌లో బీసీ సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తేళ్ల సుగుణ కిశోర్, కరుణ, మౌనిక, తోట రమేష్ చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం న్యూ శ్యాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కాజీపేట: కాజీపేట ఫాతిమానగర్ జంక్షన్‌లో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో పలువురు నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేశ్, సీపీఎం నాయకుడు గడ్డం అశోక్, నాయకులు పాల్గొన్నారు.

మడికొండ : మడికొండ చౌరస్తాలో రజక సంఘం అధ్యక్షుడు గంగారపు యాదగిరి, గౌరవ అధ్యక్షుడు నార్లగిరి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



కేయూలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ రామచంద్రం తదితరులు



కాజీపేట ఫాతిమానగర్ జంక్షన్‌లో ..



ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చిత్రాన్ని ఫ్రేమ్‌పై దారాలతో అల్లి ఆయనకు బహూకరిస్తున్న విద్యార్థిని ఆలియా సమ్రీన్

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

రాంనగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేస్తోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏడాది పాటు వృత్తి నైపుణ్యతలో శిక్షణ పొందిన మహిళలకు బుధవారం బొక్కలగడ్డలోని ఐడియల్ బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణంలో ఎమ్మెల్యే సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ గృహిణులకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మంచి ఉపాధి అవకాశాలు కల్పించడం సంతోషకరంగా ఉందన్నారు. నిర్వహణలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శిక్షణ తరగతుల నిర్వహణ గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, జిల్లా మైనారిటీ చైర్మన్ అజీజ్ ఉల్లాబేగ్, మాజీ కార్పొరేటర్ అబుబాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ హాజరును రద్దు చేయాలి



డీఎంహెచ్‌వో అప్పయ్యకు వినతిపత్రం అందజేస్తున్న ఆరోగ్య సిబ్బంది

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షక సిబ్బందికి ముఖ హాజరు విధానాన్ని రద్దుచేయాలని జిల్లా మెడికల్, హెల్త్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్యకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు నెహ్రూచంద్, రమేశ్, రాజేశ్వర్‌రెడ్డి, మోహన్ తదితరులు మాట్లాడుతూ.. ఒక్కొక్క పీహెచ్‌సీ పరిధిలో 4 నుంచి 13 ఉప కేంద్రాలు ఉన్నాయని, వాటిలో పీహెచ్‌సీకి వెళ్లి ముఖ హాజరు నమోదు చేసుకొని ఫీల్డ్‌కు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షక సిబ్బంది అత్యవసర సమయంలో కూడా 24 గంటలు సేవలు అందిస్తున్నందున పీహెచ్‌సీ కార్యాలయ సిబ్బందికి, పర్యవేక్షక సిబ్బందికి జతకట్టడం సరికాదన్నారు. క్షేత్రస్థాయి పర్యవేక్షక సిబ్బందికి ముఖ హాజరు విధానాన్ని మినహాయింపు ఇవ్వాలని డీఎంహెచ్‌వోను కోరారు.

వారోత్సవాలను జయప్రదం చేయాలి

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 11 నుంచి 17 వరకు నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలను జయప్రదం చేయాలని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. సీపీఐ పిలుపు మేరకు సెప్టెంబరు 11న కాజీపేట మండలం రాంపూర్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు హన్మంతరావు విగ్రహం వద్ద ప్రారంభ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. 12న ధర్మసాగర్, 13న హసన్‌పర్తి, కమలాపూర్, దామెర, 14న భీమదేవరపల్లి, శాయంపేట, ఆత్మకూరు, 15న ఎల్కతుర్తి, వేలేరు, ఐనవోలు, 16న పరకాలలో సాయుధ పోరాట వారోత్సవాలను జరుపనున్నట్లు ఈ వారోత్సవాలను ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా అమరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను ప్రజలకు తెలియజేయనున్నట్లు ప్రకటనలో భిక్షపతి పేర్కొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల వేతనాలు అందజేయాలి



డైరెక్టర్ తిరుపతిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న టీఈఈ జాక్ నాయకులు

రాంనగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగులకు ఈ నెల వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అందజేయాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం టీజీ ఎన్పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ వి.తిరుపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న లోన్లు చెల్లించడంతో పాటు వైద్య ఖర్చులు, కుటుంబ నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ పరిస్థితిలోనే అక్టోబర్ 2న దసరా పండుగ రాబోతున్నందున ఉద్యోగులు ఆనందంగా పండుగ జరుపుకునేందుకు ముందస్తుగా వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా ప్రతీ నెల 1న వేతనాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 35 మందికి జరిమానా

వరంగల్ క్రైం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డ 35 మందిని బుధవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఎ.వేణుగోపాల్ రూ.42,600 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.సీతారెడ్డి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడ్డ 15 మందికి రూ.12000 జరిమానా విధించామన్నారు.

14న జేవీవీ ఐదో జిల్లా ప్లీనం

హనుమకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జన విజ్ఞాన వేదిక హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14న ఐదో జిల్లా ప్లీనం జరుగునున్నది. హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం పక్కన గల లా కాలేజీలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్లీనంకు ముఖ్య అతిథిగా కేయూ యూజీసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్ మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. జేవీవీ హనుమకొండ అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. ఈ ప్లీనంలో ప్రజల సైన్స్ ఉద్యమం - ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లు అంశంపై జేవీవీ తెలంగాణ శాఖ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ అందే సత్యం ప్రసంగిస్తారు.

గుండ్ల సింగారంలో బెల్టుషాపుపై దాడి



లిక్కర్‌ను సీజ్ చేస్తున్న పోలీసులు

హసన్‌పర్తి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కాకతీయ పోలీసు స్టేషన్ పరిధి గుండ్లసింగారంలో హనుమకొండ ఏసీపీ నర్సింహరావు స్థానిక ఇన్స్‌పెక్టర్ సుంకరి రవి కుమార్‌తో కలిసి బెల్టుషాపులపై బుధవారం రాత్రి దాడి చేసి మద్యం, గుట్కా పాకెట్లను సీజ్ చేశారు. హనుమకొండ ఏసీపీ నర్సింహరావు తెలిపిన వివరాల ప్రకారం.. కేయూ పోలీసు స్టేషన్ పరిధి గుండ్ల సింగారం కెనాల్ సమీపంలోని డబ్బాలు, బెల్టుషాపులపై బుధవారం దాడులు చేసి రూ.5వేల విలువ చేసే ప్రభుత్వ నిషేధిత గుట్కా పాకెట్లతో పాటు రూ.25వేల విలువ చేసే అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఇన్స్‌పెక్టర్ రవికుమార్, ఎస్సై బొజ్జ రవీందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయానికి మరో ఇద్దరు ధర్మకర్తలు

జీవో జారీ చేసిన దేవాదాయ శాఖ కమిషనర్

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రకాళి దేవస్థానం ట్రస్టు బోర్డు 12 మంది సభ్యులతో ఏర్పాటు కాగా మరో ఇద్దరు ధర్మకర్తలను ఏర్పాటు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ధర్మకర్తలు ఎస్.శ్రీధర్‌రావు, మూగ శ్రీనివాస్ త్వరలో ప్రమాణ స్వీకారం చేస్తారని ఆలయ అధికారులు తెలిపారు.

విద్యార్థినికి సన్మానం

హసన్‌పర్తి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సిద్ధాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని గంగోజుల అభిజ్ఞ ఉస్మానియా మెడికల్ కాలేజీలో మెడిసిన్ సీటు సాధించింది. 2020-21 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన అభిజ్ఞ ఎలాంటి కోచింగ్ లేకుండానే మెడిసిన్ సీటు సాధించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బుధవారం పాఠశాల ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు తలా కొంత విరాళం వేసుకొని రూ.20వేల నగదును విద్యార్థినికి అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి గంగోజుల రామకృష్ణ, హెచ్‌ఎంలు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థిని అభిజ్ఞను సన్మానిస్తున్న టీచర్లు

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి క్షమాదేశ్ పాండే

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నైపుణ్య శిక్షణతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని హనుమకొండ సీనియర్ సివిల్ జడ్జి క్షమాదేశ్ పాండే అన్నారు. బుధవారం హనుమకొండ సుబేదారిలోని అసుంత భవన్‌లో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ ఆల్బాట ఆధ్వర్యంలో మహిళా సాధికారత మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి క్షమాదేశ్‌పాండే, అడిషనల్ డీసీపీ రవి పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉద్యోగావకాశాలు తక్కువగా ఉన్నందున మహిళలు స్వయం ఉపాధిలో నైపుణ్య శిక్షణలు పొందడం వలన కుటుంబ ఆర్థిక ప్రగతితో పాటుఅన్ని విషయాల్లో మహిళలకు నిర్ణయాధికారం వస్తుందని, ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మస్థైర్యం కలిగిన మహిళలు కుటుంబ అభివృద్ధి కోసం కృషిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ రీజినల్ అధ్యక్షుడు రుమాల్దీనా, డాక్టర్ అనితారెడ్డి, డాక్టర్ కె.నాగవాణి, సుమారు 350 మంది మహిళలు పాల్గొన్నట్లు తెలిపారు. నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి మహిళల్లో నిరుపేదలకు 10 మందికి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కో ఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్,బత్తుల కరుణ, ఎం.అజయ్‌కుమార్, ఇసంపల్లి సుదర్శన్, ఎన్జీవో ప్రతినిధులు డాక్టర్ పరికి సుధాకర్, సుదర్శన్ గౌడ్, ప్రభాకర్, శివప్రసాద్, కొమ్ముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా జీపీవోల కౌన్సెలింగ్

123 క్లస్టర్లకు 125 మంది కేటాయింపు

హనుమకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ పాలన ఆఫీసర్లకు (జీపీవోలు) క్లస్టర్ల కేటాయింపు ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారదర్శకంగా నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని 123 క్లస్టర్లకు జీపీవోల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీతో అధికారులు చేపట్టారు. జీపీవో పరీక్షను 128 మంది రాసి ఉత్తీర్ణులు కాగా, వీరిలో ముగ్గురు విముఖత చూపారు. 125 మందికి కౌన్సిల్‌కు హాజరయ్యారు. 123 క్లస్టర్లను వీరికి కేటాయించారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియలో డీఆర్‌వో వైవీ గణేష్‌తో పాటు కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, కార్యాలయ సూపరింటెండెంట్ నాగరాజు, ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జీపీవోలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

డిజిటల్ లైబ్రరీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ శిక్షణను సద్వినియోగం చేసుకుని వృత్తిలో రాణించాలని కేయూ లైబ్రరీ ఇన్‌చార్జి రాధికారాణి అన్నారు. బుధవారం కేయూ మ్యాథ్స్ సెమినార్ హాల్‌లో అధ్యాపకులు, స్కాలర్లకు ఐఈఈఈ ఎక్స్‌ప్లోర్ డిజిటల్ లైబ్రరీలో శిక్షణ నిర్వహించారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ (ఐఈఈఈ) ప్రచురించిన శాస్త్రీయ, సాంకేతిక వివరాలను ఐఈఈఈ ఎక్స్‌ప్లోర్‌లో పొందవచ్చునని అన్నారు. ఈబీఎస్‌సీవో శిక్షకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. అథాషిష్, రాబోయో కాన్ఫరెన్స్‌లపై జ్ఞానం, సైటేషన్లు, జర్నల్స్ ప్రచురణలు, వ్యాసాలను సమీక్షించుకునే అవకాశం ఉందన్నారు. అధ్యాపకులకు, స్కాలర్లకు ఎక్స్‌ప్లోర్స్‌పై శిక్షణ ఇచ్చారు. కేయూవెబ్‌సైట్‌లో ఓఎన్‌ఓఎస్ డెటాబేస్‌తో ఐఈఈ ఎక్స్‌ప్లోర్ డెటాబేస్ యాక్సెస్ ఉపయోగాలను వివరించారు.

డీబీఎఫ్ నాయకులకు అవార్డు

హసన్‌పర్తి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు, రౌతు రమేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ దళిత వీర్ అవార్డు-2025 అందుకున్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చుండూర్ దళిత పల్లె వీరుడు కొమ్మెర్ల అనిల్‌కుమార్ 34వ వర్ధంతి సందర్భంగా పల్లె వీరుల మహోత్సవం బుధవారం గుంటూరులో జరిగింది. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ భావజాలంతో మానవ గౌరవం, సాధికారత కోసం పని చేస్తున్న సామాజిక ఉద్యమ నేతలు రౌతు రమేష్‌కుమార్, చుంచు రాజేందర్‌లు దళిత వీర్ అవార్డులను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య, మాజీ మంత్రి మాణిక్య ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మహోత్సవంలో డీబీఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్, డీబీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

14న జిల్లా అపార్ట్‌మెంట్ ఓనర్ల సర్వసభ్య సమావేశం

వడ్డేపల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ వడ్డేపల్లి క్రాస్ రోడ్డులోని మధువని అపార్ట్‌మెంట్‌లో ఈ నెల 14న ఉదయం 10 గంటలకు జిల్లా అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకవర్గ కమిటీ కాలపరిమితి 2024 జూన్ ముగిసిందని అన్నారు. 15 నెలలుగా కమిటీ లేకపోవడం వలన జిల్లాలోని అపార్ట్‌మెంట్స్‌లలో నివసించే ఓనర్లు ఎన్నో సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లాలోని అపార్ట్‌మెంట్స్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని కిషన్‌రెడ్డి కోరారు. సమావేశంలో జిల్లా అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మర్రెడ్డి, జిల్లా ప్రతినిధులు కె. రవీందర్, హన్మంత్‌రెడ్డి, వినయ్ బాబు, ఆర్. మల్లారెడ్డి, వేముగంటి మధూకర్, వీఎంకే రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అర్జుల కిషన్‌రెడ్డి

మూసీ అభివృద్ధికి ఏడీబీ నిధులు

- రుణం పొందేందుకు కేంద్రం అనుమతి!
- 4100 కోట్ల రుణం తీసుకోనున్న తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మూసీ నది పునరుజ్జీవం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడీబీ బ్యాంకు నుంచి రూ.4100 కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా అనుమతించినట్లు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన సందర్భంగా బుధవారం ఏడీబీ ప్రతినిధులతో పురపాలక శాఖ అధికారులు సమావేశమైనట్లు, నిధులు ఇచ్చేందుకు ఏడీబీ కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ మేరకు ఏడీబీతో అధికారులు ఒప్పందం కూడా చేసుకున్నట్లు తెలిసింది. ఇక మూసీ అభివృద్ధి ప్రణాళికలపై రెండు నెలల్లో డీపీఆర్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించే యోచనలో ప్రభుత్వం ఉంది. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు నివేదికను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. వాస్తవానికి ప్రభుత్వం తొలుత ప్రపంచ బ్యాంకు నుంచి రూ.4100 కోట్ల రుణం తీసుకోవాలని భావించింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా గత ఏడాది నవంబరులో ప్రపంచ బ్యాంకు రుణంతోపాటు ప్రభుత్వ వాటాగా రూ.1763 కోట్లతో కలిపి మొత్తం రూ.5,863 కోట్లతో కొన్ని ప్రతిపాదనలు చేసింది. ఈ నిధులే కాకుండా పర్యాటకం, వాణిజ్య సముదాయాల నిర్మాణం, రహదారులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, వినోద కేంద్రాల ఏర్పాటు వంటి వాటి కోసం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోపాటు పలు ప్రైవేట్ ఏజెన్సీలు, అద్దెలు, లీజులు, ఇతరత్రా మార్గాల ద్వారా ఆదాయ వనరులను సమీకరించనున్నట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేర్కొంది. మొత్తమ్మీద ఆరేళ్ల వ్యవధిలో మూసీ అభివృద్ధిని దశల వారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి..

ప్రపంచంలోని అత్యున్నత ప్రమాణాలను అందిపుచ్చుకుని, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఆధారిత సేవల ద్వారా సుస్థిర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలో ఉండే డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఎఫైర్స్ వ్యవహారాల విభాగానికి గతేడాది నవంబరులో పంపిన నివేదికలో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఆరేళ్ల వ్యవధిలో రూ.5,863 కోట్ల నిధులతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం, సీఎస్ఆర్, పారిశ్రామిక, వాణిజ్య సముదాయాలు, పర్యాటకం నుంచి వచ్చే నిధుల ద్వారా మూసీ సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపింది. 2024 డిసెంబరు 1 నుంచి 2030 డిసెంబరు 30 వరకు ఆరేళ్ల వ్యవధిలో చేపట్టే పనుల వివరాలను తెలుపుతూ ప్రపంచ బ్యాంకు నుంచి రూ.4100 కోట్ల రుణం కోసం ప్రిలిమినరీ డీపీఆర్ ఆధారంగా ప్రతిపాదనలను కేంద్రానికి పంపింది. ఆరేళ్ల వ్యవధిలో పెట్టబోయే ఖర్చుకు సంబంధించి ప్రపంచబ్యాంకు రుణం, బయట నుంచి సేకరించే నిధులు కలిపి 69.9301 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 30.0699 శాతం చొప్పున ఖర్చు చేయనున్నట్లు వివరించింది. అయితే ఇప్పుడు ఈ ప్రతిపాదనలు మారిపోయి.. ప్రపంచ బ్యాంకు రుణం స్థానంలో ఏడీబీ నుంచి రుణం తీసుకోనుంది.

తెలంగాణ మీదుగా

3 హైస్పీడ్ రైలు మార్గాలు!

ఇప్పటికే హైదరాబాద్- చెన్నై, హైదరాబాద్-బెంగళూరు మార్గాలకు ప్రాథమిక అలైన్‌మెంట్లు సిద్ధం

- హైదరాబాద్-అమరావతిపై ప్రతిపాదనలు
- నేడు సీఎం రేవంత్ కీలక సమీక్ష
- రీజనల్ రింగు రైలుపైనా చర్చ
- 'రీజనల్' రోడ్డు పక్కనే నిర్మించేలా అలైన్‌మెంట్



హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మీదుగా మూడు హైస్పీడ్ రైలు మార్గాలు ఏర్పాటు కానున్నాయి. హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-అమరావతి హైస్పీడ్ రైలు మార్గాలను నిర్మించేందుకు కేంద్రం సిద్ధమైంది. ఇందులో హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మార్గాలకు అలైన్‌మెంట్లు ఇప్పటికే ఖరారవగా.. హైదరాబాద్-అమరావతి మార్గంపై కసరత్తు సాగుతోంది. వీటిపై సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించనున్నారు. ఈ సమీక్ష కోసం రైల్వే ముఖ్య ఇంజనీర్లు కూడా వచ్చినట్లు తెలిసింది. హైస్పీడ్ మార్గాలతోపాటు వికారాబాద్-కృష్ణా, డోర్నకల్-గద్వాల, కల్వకుర్తి-మాచర్ల, రీజనల్ రింగు రైలు మార్గాలపైనా సీఎం సమావేశంలో సమీక్షించనున్నట్లు సమాచారం.

హైస్పీడ్ రైలు మార్గాలు ఇలా..

హైస్పీడ్ రైలు మార్గాల్లో హైదరాబాద్-చెన్నై రూట్‌కు సంబంధించి మూడు అలైన్‌మెంట్లు సిద్ధం చేయగా.. తెలంగాణ పరిధిలో 6-7 స్టేషన్లు వచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఈ మార్గం కాజీపేట మీదుగా కాకుండా నార్కట్‌పల్లి- సూర్యాపేట- కోదాడ మీదుగా ఉంటుందని సమాచారం. ఇక హైదరాబాద్- బెంగళూరు రైలు మార్గాన్ని నాగపూర్-హైదరాబాద్-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుకు సమాంతరంగా నిర్మించనున్నారు. దీనికి కూడా 3 రకాల అలైన్‌మెంట్లను రూపొందించగా.. తెలంగాణ పరిధిలో 4-5 స్టేషన్లు ఉండవచ్చని అంచనా. దీనికితోడు ప్రతిపాదిత హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుకు సమాంతరంగా హైస్పీడ్ రైలు మార్గాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. వీటన్నింటిపైనా సీఎం సమీక్షించనున్నారు.

రింగు రోడ్డు పక్కనే.. రింగు రైలు..

రీజనల్ రింగు రోడ్డు వెంట రైలు మార్గం నిర్మించాలని నిర్మించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. రీజనల్ రింగ్ రైలుగా పిలుస్తున్న ఈ మార్గాన్ని 'రీజనల్' రోడ్డుకు పక్కన సుమారు 3-4 కిలోమీటర్ల నుంచి 13-14 కి.మీ దూరంలో సాగేలా తొలుత ప్రతిపాదించారు. కానీ ప్రయాణ మార్గాల అనుసంధానం దగ్గరగా ఉండేందుకు.. రీజనల్ రోడ్డుకు పక్కనే రైలు మార్గం నిర్మించాలని నిర్ణయించి, ప్రాథమికంగా అలైన్‌మెంట్ రూపొందించారు. దీనిపై బుధవారం కేంద్ర, రాష్ట్ర అధికారులు మరోసారి సమావేశం నిర్వహించారు. రీజనల్ రోడ్డు పక్కనే రైలు మార్గాన్ని నిర్మించేందుకు.. రోడ్డు పొడవునా 45 మీటర్ల వెడల్పుతో భూమి కావాలని రైల్వే అధికారులు కోరినట్టు తెలిసింది.

ఫ్యూచర్‌సిటీ టు అమరావతి 211 కి.మీ

(మొదటిపేజీ తరువాయి)

రోడ్డు ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతి-గుంటూరు మీదుగా బందరు వరకు ఉంటుంది. తెలంగాణలో రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా హుజూర్‌నగర్‌కు కుడివైపు నుంచి కొనసాగుతుంది. ఏపీలోని సత్తెనపల్లి సమీపంలో అమరావతికి చేరుతుంది. అమరావతి క్యాపిటల్ సిటీకి కూడా అనుసంధానం అవుతుంది. తర్వాత లంకెలపల్లి మీదుగా బందరు పోర్టుకు చేరుతుంది. ఈ మార్గంలో రెండు వంతెనలు నిర్మించనున్నారు. రోడ్డు మొత్తం పొడవు సుమారు 297.82 కిలోమీటర్లు. అందులో ఫ్యూచర్‌సిటీ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు సుమారు 118 కిలోమీటర్లు, అక్కడి నుంచి బందరు పోర్టు వరకు 180 కి.మీ ఉంటుంది. దీని ప్రకారం ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతి వరకు 211 కి.మీ దూరం ఉంటుంది. ఇక ఈ రోడ్డు పక్కనుంచే హైస్పీడ్ రైలు మార్గాన్ని కూడా నిర్మించాలని కేంద్రాన్ని ఏపీ, తెలంగాణ కోరుతున్నాయి.

డ్రైపోర్టు పాలమూరు జిల్లాలోనే..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో డ్రైపోర్టును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డు నుంచి ప్రతిపాదిత డ్రైపోర్టుకు కొత్త రోడ్డు నిర్మించాలనే ఆలోచన చేస్తోంది. దీనితో డ్రైపోర్టు నుంచి నేరుగా బందరు పోర్టుకు అనుసంధానం అవుతుందని, ఎగుమతులకు వీలవుతుందని భావిస్తోంది.

12 లేన్లు.. రూ.10 వేల కోట్ల వ్యయం

ప్రాథమిక అలైన్‌మెంట్ ప్రకారం ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం, భూపరిహారం కలిపి రూ.10 వేల కోట్లకుపైగా వ్యయం అవుతుందని అంచనా. అయితే ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు రోడ్డును 12 వరుసలతో నిర్మించేందుకు అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ ఇటీవల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. దీనికి కేంద్రం సమ్మతిస్తే నిర్మాణ వ్యయంలో మార్పు ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రస్తుత అలైన్‌మెంట్‌ను 12 వరుసలకు తగ్గట్టుగానే రూపొందించినట్టు తెలిసింది. ఇందులో మొదట 6 లేదా 8 వరుసలతో నిర్మించి.. దశలవారీగా 12లేన్లకు విస్తరించవచ్చని సమాచారం. ప్రస్తుతం దేశంలో ఢిల్లీ-మీరట్ హైవే 12 వరుసలతో, ఢిల్లీ-గుర్గావ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే 16 లేన్ల (8 ఎలివేటెడ్‌గా, 8 సర్వీస్ రోడ్ల)తో ఉన్నాయి. ఇక మహారాష్ట్రలోని నాగపూర్ నుంచి బెంగళూరు వరకు 12 వరుసలతో ఎక్స్‌ప్రెస్ రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్-అమరావతి రోడ్డును 12 వరుసలతో నిర్మించేందుకు కేంద్రం సమ్మతిస్తే.. దక్షిణ భారతదేశంలోనే ఇది మొదటి రోడ్డు అవుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.



ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌తో మల్లు భట్టి విక్రమార్క

ఝార్ఖండ్ సీఎంకు భట్టి పరామర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాంచీలో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌తో భేటీ అయ్యారు. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపకుడు, హేమంత్ సోరెన్ తండ్రి శిబూ సోరెన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల భట్టి తన సంతాపాన్ని ప్రకటించారు. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో భట్టి విక్రమార్క ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా విస్తృతంగా ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. జేఎంఎం, కాంగ్రెస్ కూటమి ఆ ఎన్నికల్లో విజయం సాధించడంలో కీలక భూమిక పోషించారు. ఈ సందర్భంగా ఝార్ఖండ్, తెలంగాణ రాష్ట్రాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించారు.

కేసీఆర్‌తో హరీశ్, కేటీఆర్ భేటీ..!

- ఫార్ములా ఈ వ్యవహారంపై సమాలోచన
- తాజా రాజకీయ పరిణామాలపైనా కీలక చర్చ
- అంతకుముందు హరీశ్ ఇంటికి వెళ్లిన కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బుధవారం ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. తాజాగా ఫార్ములా ఈ కేసుకు సంబంధించిన వ్యవహారంపై సిద్ధం చేసిన ఫైల్‌ను ప్రభుత్వం సీఎస్ ద్వారా.. గవర్నర్‌కు పంపుతున్న నేపథ్యంలో అది ఎలా ఉండబోతుందన్న దానిపై వారు సమాలోచన చేసినట్లు సమాచారం. గవర్నర్‌కు అందించిన సమాచారం.. తదుపరి ప్రభుత్వం ఏ విధమైన చర్యలకు సిద్ధమవుతుందో.. దాన్నిబట్టి స్పందించాలని, సందర్భాన్ని బట్టి న్యాయనిపుణుల సలహాలు తీసుకొని సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేసీఆర్ సూచించినట్లు తెలిసింది. అదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని ప్రభుత్వం సీబీఐకి అప్పగించాలన్న నిర్ణయంపైనా.. వీరిమధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతోపాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పార్టీ వ్యవహారాలు, ఇతర రాజకీయ అంశాలపై కూడా సమాలోచన చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా.. అంతకుముందు కేటీఆర్.. హరీశ్‌రావు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించుకున్న ఆ ఇద్దరు నేతలు.. కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్లినట్లు తెలుస్తోంది.



వరదల వల్ల బాసర మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి

బాసర అభివృద్ధికి రూ.190 కోట్లు: మంత్రి జూపల్లి

బాసర, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లాలోని బాసర పుణ్యక్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.190 కోట్లు మంజూరు చేయనున్నారని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బాసరలోని సరస్వతీ దేవిని బుధవారం దర్శించుకున్నారు. ఆ తర్వాత రూ.5.75 కోట్లతో బాసరలో చేపట్టిన 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం బాసర ఆలయాన్ని అభివృద్ధి చేసి ఈ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనంతరం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో వరద ముంపునకు గురైన బాసర మండలంలోని పొలాలను మంత్రి పరిశీలించారు.

ఎంఎన్‌జే ఇన్‌చార్జి డైరెక్టర్‌గా బెంజిమిన్



హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి ఇన్‌చార్జి డైరెక్టర్‌గా డాక్టర్ బెంజిమిన్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎంఎన్‌జే ఆస్పత్రి డైరెక్టర్‌గా శ్రీనివాస్ ఉన్నారు. అయితే, ఆయన ఏపీ క్యాడర్‌కు చెందినవారు. ఉద్యోగుల విభజనలో భాగంగా శ్రీనివాస్‌ను ఏపీకి కేటాయించారు. అక్కడ పోస్టు లేకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు ఇక్కడే ఎంఎన్‌జే డైరెక్టర్‌గా నియమించారు. తాజాగా ఆయనను మళ్లీ ఏపీకి కేటాయించడంతో ఆయన స్థానంలో, నిబంధనల మేరకు ఎంఎన్‌జేలో సీనియారిటీ జాబితాలో మొదటి వరుసలో ఉన్న బెంజిమిన్‌కు ఇన్‌చార్జి డైరెక్టర్‌గా బాధ్యతలను అప్పగించారు.

26 కోట్లతో హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అమృత్ భారత్ పథకం కింద రూ.25.95 కోట్లతో తెలంగాణలోని హైటెక్ సిటీ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను కేంద్రప్రభుత్వం చేపట్టినట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు దాదాపు 80శాతం వరకు పూర్తయ్యాయన్నారు. దివ్యాంగులకు సౌకర్యాల కల్పనతో పాటు, ప్లాట్‌ఫారంపై అదనపు షెల్టర్ల నిర్మాణం పూర్తికాగా, స్టేషన్ బిల్డింగ్, వెయిటింగ్ హాల్, 12 మీటర్ల వెడల్పుతో పాదచారుల వంతెన తదితర అభివృద్ధి పనులు పూర్తికావస్తున్నాయని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాని మోదీ దార్శనిక నాయకత్వంలో కేంద్రప్రభుత్వం రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

గ్రూప్-1 పై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు: రాంచందర్ రావు

గ్రూప్-1 మెయిన్స్‌కు హాజరైన అభ్యర్థుల సమాధాన పత్రాలను పునర్ మూల్యాంకనం చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ నిర్వహణలో లెక్కలేనన్ని అవకతవకలు జరిగాయని తేలిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి లక్షలాది మంది విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ పేపర్ లీకేజీ ఘటనలతో వేలాది మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుతం అదే పరంపరను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. కాగా, బీజేపీలో పైరవీలు, డబ్బుల మూటలతో పదవులు రావని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్లతో అన్నారు. తనను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకుగానూ.. రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు ధన్యవాదాలు తెలిపారు

ముమ్మరంగా మరమ్మతు పనులు

- ముందస్తు చర్యలతో తగ్గిన వరద నష్టం: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు, వంతెనల మరమ్మతు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వరద నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయ కార్యక్రమాలు, మరమ్మతులపై సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. అయితే, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఆస్తి, ప్రాణ నష్టం తగ్గిందని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను వేగవంతం చేయాలని, బాధితులు పరిహారం కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదని అధికారులను ఆదేశించారు. కాగా, తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలని ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, కార్యదర్శి గౌతమ్ మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేశారు. మరోవైపు నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్ పాలసీ, ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు, జర్నలిస్టులపై దాడులను నిరోధించడానికి హైపవర్ కమిటీ ఏర్పాటు తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థిక శాఖల అధికారులతో మరోసారి సమావేశమవ్వాలని నిర్ణయించారు.

తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానం

- సీఎం, డిప్యూటీ సీఎంలను అభినందించిన టీపీసీసీ చీఫ్

తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కలను టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అభినందించారు. ఈ మేరకు వారికి బుధవారం వేర్వేరుగా లేఖలు రాశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3.87 లక్షలుగా నమోదు కావడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఆర్థిక క్రమశిక్షణ, సమ్మిళిత ఆర్థిక విధానాలతో వ్యవసాయం, పరిశ్రమలు, సేవా తదితర రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ రైతుల రుణమాఫీ, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడంతో జాతీయ స్థాయిలో రాష్ట్రం గుర్తింపు పొందడానికి అవకాశం ఏర్పడిందన్నారు. భారతదేశ ఆర్థిక వృద్ధిలో తెలంగాణ అగ్రస్థానంలో నిలువడం రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గర్వకారణమని తెలిపారు.

గ్రూప్-1పై అప్పీలుకు!



(మొదటిపేజీ తరువాయి)

నియామకాలపైనా ప్రభావం పడనుంది. గ్రూప్-1 పోస్టులు భర్తీ చేసిన తర్వాతే గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులు భర్తీ చేయాలని కమిషన్ నిర్ణయించడంతో ఈ సమస్య తలెత్తనుంది. అంతేకాకుండా.. టీజీపీఎస్సీ ఇప్పటికే ప్రకటించిన జాబ్ క్యాలెండర్ సైతం జాప్యం కానుంది.

నిరుద్యోగుల్లో నిరాశ..!

హైకోర్టు తీర్పుపై అప్పీలుకు వెళ్లాలని టీజీపీఎస్సీ నిర్ణయించినా.. గ్రూప్-1 విషయంలో జరుగుతున్న పరిణామాలు మాత్రం అభ్యర్థులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాయి. ఉదాహరణకు.. హనుమకొండకు చెందిన నిశాంత్ అత్యున్నత ర్యాంకుతో ఉస్మానియా క్యాంపస్‌లో ప్రవేశం పొంది పీజీ పూర్తిచేశాడు. 2022లో తొలిసారి ప్రకటించిన గ్రూప్-1లో ప్రాథమిక దశలో అర్హత సాధించాడు. పేపర్ లీకేజీతో ఆ పరీక్షలను రద్దు చేశారు. మరుసటి ఏడాది 2023లో మళ్లీ నిర్వహించిన పరీక్షలోనూ అర్హత సాధించాడు. అయితే బయోమెట్రిక్ లేదన్న కారణంతో ఆ పరీక్షలను హైకోర్టు రద్దు చేసింది. అనంతరం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చాక గతేడాది మళ్లీ మూడోసారి పరీక్ష రాసి తుది జాబితాలో చోటు సాధించాడు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. అన్నీ సక్రమంగా జరిగితే అతనికి డిప్యూటీ కలెక్టర్ పోస్టు వస్తుంది. అయితే మెయిన్స్ పేపర్ల మూల్యాంకనంపై దాఖలైన ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వం నియామక పత్రాలను ఆపేసింది. తాజా పరిణామాల నేపథ్యంలో అతడి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. గత కొన్నేళ్లుగా గ్రూప్-1 కోసం రాత్రింబవళ్లు కష్టపడి చివరివరకు వచ్చిన వందలాది మందిదీ ఇదే పరిస్థితి.


11 ఏళ్లలో ఒక్కటీ లేదు..

తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మూల కారణాల్లో కీలకమైనది ఉద్యోగాలు. దీనికోసం సాగిన ఉద్యమంలో అనేక మంది యువత తమ ప్రాణాలను పణంగా పెట్టారు. ఎట్టకేలకు రాష్ట్రాన్ని సాధించుకున్నా.. గడచిన 11 ఏళ్లలో గ్రూప్-1 నియామకాలు ఒక్కసారి కూడా జరగకపోవడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. 2012లో ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన నోటిఫికేషనే చివరిది. ఆ తర్వాత స్వరాష్ట్రంలో ఒక్కసారి కూడా ఈ ప్రక్రియ పూర్తికాలేదు. 2022లో తొలిసారి గ్రూప్-1 నోటిఫికేషన్ వేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 503 పోస్టుల భర్తీ కోసం ప్రకటన విడుదల చేయగా.. 2.86 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. 25,050 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. తుది పరీక్ష పూర్తి కాకముందే పేపర్ లీకేజీ కుంభకోణం బయటపడింది. పరీక్ష రద్దయింది. అనంతరం 2023లో రెండోసారి నోటిఫికేషన్ ఇచ్చారు. జూన్-11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది హాజరయ్యారు. కానీ, బయోమెట్రిక్ తీసుకోలేదన్న కారణాలతో పరీక్షలను హైకోర్టు రద్దుచేసింది. రెండుసార్లు పరీక్షలు రద్దవడంతో 2023 ఆఖర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ప్రధాన అంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేశారు. కొత్తగా 2024లో మూడోసారి నోటిఫికేషన్ జారీ చేశారు. అంతకుముందున్న 503 పోస్టులకు అదనంగా మరో 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. 4.03 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. 3.02 లక్షల మంది ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరయ్యారు. 31,382 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరిలో నుంచి తుది జాబితా ప్రకటించి ఫలితాలు విడుదల చేశారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తయింది. నియామక పత్రాలు ఇవ్వాల్సిన తరుణంలో విషయం మళ్లీ కోర్టుకు వెళ్లింది. పరీక్షల నిర్వహణలో టీజీపీఎస్సీ నిర్లక్ష్యంపై కోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫలితాలను రద్దు చేసింది.

జిల్లా కేంద్రాల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు

ఎంజీఎం, రిమ్స్‌లోనూ రిట్రైవల్ సెంటర్లు.. దాతల కుటుంబాలకు అండగా ఉందాం

- కార్పొరేట్ ఆస్పత్రులపై నిఘా పెట్టాలి
- అధికారులకు మంత్రి దామోదర ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సర్కారు దవాఖానాల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రస్తుతం నిమ్స్, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న ఈ చికిత్సలు ఆదిలాబాద్ రిమ్స్, వరంగల్ ఎంజీఎంలోనూ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటితోపాటు అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో అవయవ పునరుద్ధరణ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ఇందుకోసం సీనియర్ డాక్టర్లతో డెడికేటెడ్ బృందాలు ఏర్పాటు చేయాలని, ఒక్కో అవయవానికి సంబంధించి ఒక్కో టీమ్ ఉండాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తుకు సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలను ప్రోత్సహించేలా ఈ బృందాలు పనిచేయాలన్నారు. బుధవారం జీవన్‌దాన్ పనితీరు, ప్రభుత్వ దవాఖానాల్లో అవయవ మార్పిడి చికిత్సలను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి దామోదర సమావేశం నిర్వహించారు. ఇటీవల కేంద్ర చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్వయించుకున్నందున.. అందుకనుగుణంగా రూపొందించాల్సిన కొత్త నిబంధనలపై సమావేశంలో చర్చించారు. ఈ చట్టం ప్రకారం సొంత కుటుంబ సభ్యులతోపాటు గ్రాండ్ పేరెంట్స్ కూడా అవయవాలు దానం చేసేందుకు, స్వీకరించేందుకు అర్హులేనన్న నిబంధనను అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. దీంతో 'తోటా' చట్టం ప్రకారం పరస్పర అవయవ మార్పిడికి కూడా అవకాశం ఇవ్వాలని అధికారులకు మంత్రి సూచించారు. అవయవ దానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జీవన్‌దాన్ కోఆర్డినేటర్, డాక్టర్ భూషణ్‌రాజుకు సూచించారు. ఇందుకోసం ప్రజా ప్రతినిధులు, ప్రముఖుల సహకారం తీసుకోవాలన్నారు. అవయవ దాతల కుటుంబ సభ్యులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. బ్రెయిన్ డెడ్ అయినవారి అవయవాలను ఇతరులకు దానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న కుటుంబాలను అందరూ అభినందించాలన్నారు. అవయవ దాతల దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందించడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో జరుగుతున్న అవయవ మార్పిడి సర్జరీలపై నిరంతరం నిఘా పెట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే హాస్పిటళ్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

నిషేధిత జాబితా భూముల వివరాలు సేకరిస్తున్నాం

» హైకోర్టుకు వెల్లడించిన సీఎస్

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిషేధిత జాబితాలోని భూముల వివరాలు సేకరిస్తున్నామని, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేస్తామని సీఎస్ రామకృష్ణారావు హైకోర్టుకు నివేదించారు. ఈ మేరకు బుధవారం ఆయన ప్రమాణపత్రం దాఖలు చేశారు. నిషేధిత జాబితా లోని భూముల వివరాల సేకరణ ప్రక్రియను తొమ్మిది వారాల్లోగా పూర్తి చేయాలని, 10 రోజుల్లోగా ప్రమాణపత్రం దాఖలు చేయకుంటే సీఎస్ ప్రత్యక్షంగా హాజరు కావాలని జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం ప్రమాణపత్రం దాఖలు చేసిన సీఎస్.. నిషేధిత జాబితా భూముల వివరాల సేకరణ ప్రక్రియ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రత్యక్ష హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

కేసు నమోదైనంత మాత్రాన మెడికల్ కాలేజీపై కఠిన చర్య సరికాదు: హైకోర్టు

మెడికల్ కాలేజీపై ఎఫ్ఐఆర్ నమోదైనంత మాత్రాన సీట్ల భర్తీకి అనుమతి నిరాకరించడం చెల్లదని హైకోర్టు డివిజన్ బెంచ్ అభిప్రాయపడింది. సీట్ల భర్తీ అనుమతి కోసం నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) వద్ద అప్పీల్ చేసుకోవడానికి వరంగల్‌లోని ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీకి అనుమతి మంజూరు చేసింది. వరంగల్‌లోని ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీ ట్రస్టీ జోసెఫ్ కొమ్మారెడ్డి.. కళాశాల అనుమతుల కోసం మధ్యవర్తుల ద్వారా డాక్టర్ హరిప్రసాద్‌కు వేర్వేరు సందర్భాల్లో రూ.20లక్షలు, రూ.46లక్షలు లంచం ఇచ్చారంటూ సీబీఐ కేసు నమోదు చేసింది. దీంతో సదరు కాలేజీకి ఈ ఏడాది సీట్ల భర్తీ చేసుకోవడానికి ఎన్ఎంసీ అనుమతి నిరాకరించింది. దీనిపై సదరు కాలేజీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి ధర్మాసనం.. మెడికల్ కాలేజీపై కఠిన చర్యలు సరికాదని పేర్కొంది.

తలపై కుక్కర్‌తో మోది.. కట్టేసి గొంతు కోసి..

» కూకట్‌పల్లిలో మహిళ దారుణ హత్య
» దారుణానికి పాల్పడింది ఆ అపార్ట్‌మెంట్‌లోని పనివారే!
» బంగారు నగలు, డబ్బుతో పరారీ!
» ఐదు బృందాలతో పోలీసుల గాలింపు


దారుణ హత్యకు గురైన రేణు అగర్వాల్ (ఫైల్)

కేపీహెచ్‌బీ కాలనీ/హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్లోని వేర్వేరు ఫ్లాట్లలో పనివాళ్లు.. ఓ ఇంట్లో డబ్బు, నగలపై కన్నేశారు.. ఇంట్లోని మహిళ తలపై కుక్కర్‌తో మోది.. కాళ్లు, చేతులు కట్టేసి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. తర్వాత డబ్బు, నగలతో పారిపోయారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీ పవర్ వన్ 13వ అంతస్తులో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. సనత్‌నగర్‌లో స్టీల్ దుకాణం నిర్వహించే వ్యాపారవేత్త రాకేశ్ అగర్వాల్ భార్య రేణు అగర్వాల్(50), కుమారుడు శుభంతో కలిసి ఎనిమిదేళ్లుగా స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్నారు. వారి ఇంట్లో జార్ఖండ్‌కు చెందిన హర్ష పది రోజుల క్రితమే పనికి కుదిరాడు. ఆపై అంతస్తులోని మరొకరి ఇంట్లో రోషన్ కొన్నాళ్లుగా పనిచేస్తున్నాడు. పనిచేస్తున్న ఇళ్లలోనే వారు నివాసం ఉంటున్నారు. బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో రాకేశ్ ఎన్నిసార్లు ఫోన్ చేసినా భార్య లిఫ్ట్ చేయలేదు. దీంతో ఇంటికి వచ్చిన ఆయన ప్లంబర్ సాయంతో ఫ్లాట్ వెనుక వైపు ఉన్న తలుపు లోపలికి వెళ్లారు. రేణు రక్తపు మడుగులో పడి ఉండడం చూసి హతాశుడయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పనివాళ్లు ఇద్దరూ కనబడక పోవడం, హంతకులు పెద్ద బ్యాగుతో ద్విచక్రవాహనంపై గేటెడ్ కమ్యూనిటీ నుంచి బయటికి వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అవడంతో హర్ష, రోషన్ ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనా స్థలంలో ఆధారాలను బట్టి ప్లాన్ ప్రకారమే హత్య చేసి ఉంటారని.. ప్రెషర్ కుక్కర్‌తో తలపై బాది, కాళ్లు, చేతులు కట్టేసి, కూరగాయల కత్తులతో గొంతు కోసి చంపారని గుర్తించారు. హత్య తర్వాత నిందితులు స్నానం చేసి దుస్తులు మార్చుకున్నట్టు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వెంటనే ఐదు బృందాలతో గాలింపు చేపట్టారు. ఇళ్లలో పనిచేసేందుకు మనుషులను సరఫరా చేసే ఏజెంట్ నుంచి సమాచారం సేకరించారు. బుధవారం రాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. కానీ అధికారికంగా ధ్రువీకరించలేదు. కాగా, జార్ఖండ్ నుండి పనికి వచ్చిన రోషన్, హర్ష హత్య చేసినట్టు భావిస్తున్నామని.. వారు ఇళ్లలో పనికి ఎలా కుదిరారు? ఎవరి ద్వారా వచ్చారనే వివరాలు సేకరిస్తున్నామని డీసీపీ సురేశ్‌కుమార్ తెలిపారు.

భార్యను చంపి.. తీరిగ్గా తాగొచ్చి..

ఇటీవల మేడిపల్లిలో జరిగిన గర్భిణి స్వాతి హత్య కేసులో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన మహేందర్‌రెడ్డి (27), స్వాతి (21) ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. కానీ కొన్ని రోజులకే వారి మధ్య విభేదాలు తలెత్తాయి. భార్యపై అనుమానం పెంచుకున్న మహేందర్‌రెడ్డి.. గత నెల 23న గొంతునులిమి చంపేశాడు. మృతదేహాన్ని గదిలోనే ఉంచి తాళం వేసి బయటకు వెళ్లాడు. సాయంత్రం 4:00 వరకు మద్యం తాగాడు. కొన్ని ప్లాస్టిక్ కవర్‌లు, తాడు కొనుక్కుని ఇంటికి వచ్చాడు. భార్య శరీరం నుంచి కాళ్లు, చేతులు, తల ముక్కలు చేసి.. కవర్లలో మూటగట్టి తీసుకెళ్లి మూసీ నదిలో పడేశాడు. మొండెంను పడేయడానికి పూర్తిగా ప్యాక్ చేశాడు. ఇంతలో నిందితుడి బావ ఇంటికి రావడంతో.. తన భార్య కనిపించడం లేదంటూ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయబోయాడు. చివరికి పట్టుబడ్డాడు. అతడిని అరెస్టు చేసి జైలుకు తరలించిన పోలీసులు.. తాజాగా కస్టడీలోకి తీసుకుని, సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసి ఈ అంశాలను గుర్తించినట్టు తెలిసింది.

'సృష్టి' బాధిత మహిళకే ఆ శిశువును అప్పగించండి: హైకోర్టు

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చేతిలో మోసపోయిన పిటిషనర్ మహిళ.. తాను బయోలాజికల్ మదర్‌గా విశ్వసించి పెంచుకున్న శిశువును ఆమెకే అప్పగించాలని మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ ఉత్తర్వులు ఈ కేసుకే వర్తిస్తాయని స్పష్టం చేసింది. శిశువిహార్ ఉంచిన చిన్నారిని తమకే అప్పగించాలంటూ బాధిత మహిళ దాఖలు చేసిన పిటిషన్ వాదనలు విన్న ధర్మాసనం.. సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత చేసిన మోసంలో పిటిషనర్ దంపతులు బాధితులని అభిప్రాయపడింది. శిశువును తిరిగి వారికే అప్పగించాలని అధికారులను ఆదేశించింది. రెండు నెలలుగా వారి సంరక్షణలోనే చిన్నారి ఉందని, వారు ప్రేమగానే చూసుకుంటున్నారని వ్యాఖ్యానించింది. అవసరమైతే అధికారులు శిశువును ఎప్పుడైనా వెళ్లి చూడవచ్చని వెసులుబాటు కల్పించింది. ఈ సంక్లిష్టమైన అంశాన్ని ఒకరోజులో తేల్చలేమని.. సుదీర్ఘ విచారణ అవసరమని అభిప్రాయపడింది. ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, శిశు సంక్షేమ కమిటీ, శిశువిహార్ సూపరింటెండెంట్, గోపాల్‌పురం ఎస్‌హెచ్‌వో, కేసు దర్యాప్తు చేస్తున్న సిట్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈ నెల 15కు వాయిదాపడింది.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★




మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి దర్శకత్వంలో నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే. దగ్గర్లోనే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి నటిస్తున్న చిత్రం షూటింగ్ కూడా జరుగుతోంది. షాట్ గ్యాప్‌లో పూరి జగన్నాథ్ విజయ్ సేతుపతితో కలసి చిరంజీవి చిత్రం సెట్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా దిగిన ఈ ఫొటో ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తోంది.



వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి దంపతులకు బుధవారం పండంటి మగబిడ్డ జన్మించాడు. మనవడిని చూసి నాగబాబు, పద్మజ మురిసిపోయారు. 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రీకరణలో ఉన్న చిరంజీవి, ఆస్పత్రికి వెళ్లి వరుణ్, లావణ్యకు శుభాకాంక్షలు తెలిపారు. సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్‌మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

అవినీతి అక్రమాలపై 'భద్రకాళి' పంజా



విజయ్ ఆంటోని కథానాయకుడిగా నటించిన చిత్రం 'భద్రకాళి'. అరుణ్ ప్రభు దర్శకత్వంలో. రామాంజనేయులు జవ్వాజి నిర్మించారు. ఈ నెల 19న ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్, స్పిరిట్ మీడియా తెలుగురాష్ట్రాల్లో విడుదల చేస్తున్నాయి. ఈ సందర్భంగా చిత్ర బృందం బుధవారం ట్రైలర్‌ను విడుదల చేసింది. తాతా మనవళ్ల అనుబంధం, రాజకీయ నాయకుల అవినీతి, అక్రమాల నేపథ్యంలో రూపుదిద్దుకున్న చిత్రమిదని ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ఇదొక పొలిటికల్ థ్రిల్లర్. వాణిజ్య అంశాలకి, సామాజిక అంశాలను కలిపి తెరకెక్కించాం. విజయ్ ఆంటోని సినీ కెరీర్‌లో ఈ చిత్రం ఒక మైలురాయిగా నిలుస్తుంది. పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అన్నారు.

దుల్కర్‌కు జంటగా పూజా



వరుస చిత్రాలతో దూసుకుపోతున్న దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా రవి నేలకుడితి ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. 'డీక్యూ 41' వర్కింగ్ టైటిల్. ఈ సినిమాలో కథానాయికగా ఎంపిక పూజ హెగ్డేను ఖరారు చేసినట్లు మేకర్స్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ సెట్స్‌లోకి ఆమెను ఆహ్వానిస్తూ టీమ్ ఓ వీడియో విడుదల చేసింది. ఇందులో దుల్కర్‌ను తన స్కూటీపై ఆమె ఎక్కించుకునే సన్నివేశం ప్రత్యేకాకర్షణగా నిలిచింది. 'అద్భుతమైన భావోద్వేగాలు నిండిన డ్రామాగా చిత్రం తెరకెక్కుతోంది. ఇందులోని ప్రేమకథ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది' అని మేకర్స్ పేర్కొన్నారు.

ప్రేక్షకులను థ్రిల్ చేస్తుంది

బెల్లంకొండ సాయి శ్రీనివాస్



'కిష్కింధపురి' లాంటి హారర్ చిత్రం ఇప్పటివరకూ రాలేదు. ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతిని ఇస్తుంది. హారర్ మిస్టరీ ఉన్న ఒక కొత్త జానర్ ఇది. క్షణ క్షణం ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను థ్రిల్ చేస్తుంది' అని బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. ఆయన కథానాయకుడిగా కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించిన చిత్రమిది. ఈ శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా సాయి శ్రీనివాస్ సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

- ప్రేక్షకులకు నచ్చే సినిమాలు చేయడానికి నేను ఎక్కువ ఇష్టపడతాను. ఆ క్రమంలో నా నుంచి చాలావరకూ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్స్ వచ్చాయి. నాకు మాత్రం 'కిష్కింధపురి' లాంటి వైవిధ్యమైన కథలతో రూపొందే సినిమాలు అంటే చాలా ఇష్టం. ఈ సినిమా కథ వినగానే నాకు బాగా నచ్చింది.
- కౌశిక్ విజన్‌కు సాహు గారపాటి బడ్జెట్ పరిమితులు పెట్టలేదు. సాంకేతికంగా, గ్రాఫిక్స్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను నిర్మించారు. సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది. ఇదొక సీరియస్ హారర్ ఫిల్మ్ అయినా అనుపమా పరమేశ్వరన్‌కు నటనకు ఆస్కారమున్న పాత్ర లభించింది. చాలా కష్టమైన భావోద్వేగాలను ఆమె అలవోకగా పలికించిన తీరు ప్రేక్షకులను అలరిస్తుంది. అలాగే ఈ సినిమాకు సౌండ్ ప్రత్యేకాకర్షణగా నిలుస్తుంది. 'సలార్', 'యానిమల్', 'కాంతార' లాంటి సినిమాలకు పనిచేసిన సౌండ్ ఇంజినీర్ రాధాకృష్ణ గారు ఈ చిత్రం సౌండ్‌ని అద్భుతంగా డిజైన్ చేశారు. నా తదుపరి చిత్రాల్లో 'టైసన్ నాయుడు' షూటింగ్ పూర్తయింది. 'హైందవి' చిత్రీకరణ తుది దశలో ఉంది. పొలిమేర దర్శకుడు అనిల్‌తో ఓ న్యూ ఏజ్ థ్రిల్లర్ చేస్తున్నాను.

పవిత్ర దృశ్యకావ్యం



చందూ మొండేటి దర్శకత్వంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ 'వాయుపుత్ర' అనే చిత్రాన్ని నిర్మించనున్నారు. బుధవారం ఈ ప్రాజెక్ట్‌ను నాగవంశీ అధికారికంగా ప్రకటించి ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. వచ్చే ఏడాది దసరాకి చిత్రం విడుదలవుతుందని తెలిపారు. 'హనుమంతుడి కథతో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఇది కేవలం సినిమా కాదు, థియేటర్లను దేవాలయాలుగా మార్చే పవిత్ర దృశ్యకావ్యం' అని పేర్కొన్నారు. పాన్ ఇండియా స్థాయిలో త్రీడీలో చిత్రాన్ని రూపొందించనున్నారు.

భిన్న కోణాలను ఆవిష్కరించే పాత్ర

రితికా నాయక్



"అశోకవనంలో అర్జున కల్యాణం' కథానాయికగా నా తొలి చిత్రం. అది పూర్తయ్యాక ఒక మంచి పాత్ర కోసం ఎదురుచూస్తున్న సమయంలో 'మిరాయ్' చిత్రంలో తేజ సజ్జ సరసన అవకాశం వచ్చింది. ఇందులో బలమైన వ్యక్తిత్వమున్న యువతి పాత్రలో నటించాను. నటిగా నాలోని భిన్న కోణాలను ఆవిష్కరించే పాత్ర ఇది' అని రితికా నాయక్ చెప్పారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన చిత్రమిది. ఈ నెల 12న విడుదలవుతున్న సందర్భంగా రితికా నాయక్ మీడియాతో ముచ్చటించారు. 'ఈ సినిమాలో పోరాట ఘట్టాలు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయి. పనిపట్ల నిబద్ధత ఉన్న వ్యక్తి తేజ. మంచు మనోజ్ గారు శక్తిమంతమైన పాత్రలో కనిపిస్తారు. జగపతి బాబు, శ్రియ గారితో కలసి నటించడం వల్ల నటనలో మెలకువలు తెలుసుకున్నాను. కార్తీక్ ప్రతి విషయాన్ని సునిశితంగా పరిశీలించి సినిమాను తెరకెక్కించారు. విభిన్నమైన.. విలక్షణమైన పాత్రలు చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలనేది నా కోరిక' అని రితిక చెప్పారు.

నయనతార.. కేసు మీద కేసు!



అగ్ర కథానాయిక నయనతార తన జీవిత విశేషాలపై రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రంలో ఉన్న 'చంద్రముఖి' చిత్ర దృశ్యాలను తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఆ లఘుచిత్ర నిర్మాణ సంస్థకు నోటీసులు జారీ చేసింది. గత యేడాది నవంబర్‌లో నయనతార నిర్మాణ సంస్థ డార్క్ స్టూడియో రూపొందించిన లఘుచిత్రాన్ని ఓటీటీలో ప్రదర్శించారు. ఆ లఘుచిత్రంలో హీరో ధనుష్ నిర్మాణ సంస్థ 'వండర్‌బార్' నిర్మించిన 'నానుమ్ రౌడీదాన్' మూవీ దృశ్యాలు ఉండటం వివాదాస్పదంగా మారింది. కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ ధనుష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో ఆ లఘుచిత్రంలో ఉన్న 'చంద్రముఖి' చిత్ర దృశ్యాలను తొలగించాలని కోరుతూ ఆ మూవీ నిర్మాణ సంస్థ ఏబీ ఇంటర్నేషనల్ తాజాగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

స్పోర్ట్స్

వరంగల్ ● గురువారం 11 సెప్టెంబరు 2025

అమ్మాయిలు..అదే జోరు



సూపర్-4లో కొరియాపై భారత్ గెలుపు

ఆసియా కప్ హాకీ

హంగ్జౌ (చైనా): మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత హాకీ జట్టు జోరు కొనసాగుతోంది. టోర్నీలో ఒక్క ఓటమి కూడా కూడా లేకుండా గ్రూప్ దశను టాపర్‌గా ముగించిన మన అమ్మాయిల బృందం.. సూపర్-4లోనూ అంతేదీటుగా విజృంభిస్తోంది. బుధవారం జరిగిన సూపర్-4 తొలి పోరులో భారత్ 4-2తో కొరియాను చిత్తు చేసింది. భారత జట్టులో వైష్ణవి (2వ), సంగీతా కుమారి (33వ), లాల్‌రెమ్సియామి (40వ), రుతుజ (59వ) తలో గోల్ సాధించారు. కొరియా తరఫున యుజిన్ కిమ్ (33వ, 53వ) రెండు గోల్స్ చేసింది. భారత్ తమ రెండో మ్యాచ్‌ను గురువారం చైనాతో ఆడనుంది. నాలుగు జట్లు తలపడే సూపర్-4లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్ చేరతాయి.

అన్‌సీడెడ్ చేతిలో..

- సింధు పరాజయం
- ప్రణయ్, సేన్ ముందంజ
- హాంకాంగ్ ఓపెన్



హాంకాంగ్: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుకు హాంకాంగ్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ఈ భారత స్టార్ అనూహ్యంగా ఆదిలోనే అన్‌సీడెడ్ చేతిలో పరాజయం పాలై నిరాశపరచింది. డెన్మార్క్‌కు చెందిన క్రిస్టోఫర్సెన్ 15-21, 21-16, 21-19తో సింధుకు షాకిచ్చి ప్రీక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 22-20, 16-21, 21-15తో తైపీ ఆటగాడు వాంగ్ జూ వీపై, ప్రణయ్ 21-17, 21-14తో చైనా షట్లర్ లూ గువాంగ జూపై, ఆయుష్ శెట్టి 15-21, 21-19, 21-13తో సూ లి యాంగ్ (తైపీ)పై, కిరణ్ జార్జ్ 21-16, 21-11తో జియా హెంగ్ జాసన్ తె (సింగపూర్)పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. మహిళల డబుల్స్‌లో రీతుపర్ణ పండా/శ్వేతపర్ణ పండా జోడీ 21-17, 21-9తో స్థానిక జంట వానెస్సా పాంగ్/సమ్ యూ వాంగ్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించింది. సింగిల్స్‌లో రక్షిత రామరాజు, అనుపమ ఉపాధ్యాయ, మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా/ధ్రువ్ కపిల, రుత్వికా శివాని/రోహన్ కపూర్ ద్వయం జోడీలు ప్రత్యర్థుల చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు.

బిష్ణోయ్‌కు 6, అర్ష్‌దీప్‌నకు 10

దుబాయ్: టీమిండియా బౌలర్లు రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో చెరోస్థానం మెరుగుపర్చుకుని ముందంజ వేశారు. వీరు వరుసగా 6, 10వ ర్యాంకుల్లో నిలిచారు. వరుణ్ చక్రవర్తి 4వ ర్యాంక్‌ను నిలబెట్టుకొని భారత్ తరఫున టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ నెంబర్‌వన్ ర్యాంక్‌ను పదిలం చేసుకున్నాడు.

27 బంతుల్లోనే..

భారత్ సునాయాస విజయం

యూఏఈ 57 ఆలౌట్

కుల్దీప్‌కు 4, దూబేకి 3 వికెట్లు



ఆసియా కప్‌లో నేడు

బంగ్లాదేశ్ x హాంకాంగ్

రాత్రి 8 నుంచి సోనీ నెట్‌వర్క్‌లో..

దుబాయ్: డిఫెండింగ్ చాంప్‌గా బరిలోకి దిగిన టీమిండియా.. ఆసియా కప్‌లో ఘనంగా బోణీ చేసింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కుల్దీప్ యాదవ్ (4/7), శివం దూబే (3/4) తిప్పేయడంతో.. గ్రూప్-ఎలో బుధవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో యూఏఈని చిత్తు చేసింది. 79 బంతుల్లోనే ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన టీమిండియా.. కేవలం 27 బంతుల్లోనే లక్ష్యాన్ని ఊదేసింది. దీంతో మొత్తం 106 బంతుల్లోనే మ్యాచ్ ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ 13.1 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. అలీషాన్ షరాఫు (22), మహ్మద్ వసీం (19) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. శివం దూబే మూడు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో భారత్ 4.3 ఓవర్లలో 60/1 స్కోరు చేసి గెలిచింది. అభిషేక్ శర్మ (30), శుభ్‌మన్ గిల్ (20 నాటౌట్) రాణించారు. జునైద్ ఒక వికెట్ దక్కించుకొన్నాడు.

అలవోకగా..: స్వల్ప లక్ష్య ఛేదనలో ఓపెనర్లు అభిషేక్, గిల్ ప్రత్యర్థి బౌలింగ్‌ను ఉతికి ఆరేశారు. తొలి బంతినే సిక్స్‌కు తరలించిన శర్మ.. రెండో బంతికి బౌండ్రీ సాధించాడు. రెండో ఓవర్‌లో రోహిద్ బౌలింగ్‌లో గిల్ 4,6తో 15 పరుగులు రాబట్టడంతో స్కోరు బోర్డు దూసుకెళ్లింది. మరో రెండు సిక్స్‌లు, ఫోర్ కొట్టిన అభిషేక్‌ను జునైద్ క్యాచవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. విజయానికి 10 పరుగులు కావల్సి ఉండగా.. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ (7 నాటౌట్) ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు. మరో వైపు బౌండ్రీతో మ్యాచ్‌ను ఫినిష్ చేసిన గిల్.. మరో 93 బంతులు మిగిలుండగానే జట్టుకు ఘన విజయం అందించాడు.

పెవిలియన్‌కు క్యూ..: పవర్‌ప్లేలో ఫర్వాలేదనిపించినా.. కుల్దీప్ స్పిన్ ఉచ్చులో చిక్కుకొన్న యూఏఈ బ్యాటింగ్ పేకమేడలా కూలింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యూఏఈకి ఓపెనర్ అలీషాన్ మెరుగైన ఆరంభాన్నే ఇచ్చాడు. పాండ్యా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో రెండు బౌండ్రీలు బాదాడు. బుమ్రా బౌలింగ్‌లో ఫోర్ కొట్టిన షరాఫు.. అక్షర్ వేసిన మూడో ఓవర్‌లో సిక్స్‌తో బ్యాట్ ఝుళిపించాడు. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లో బుమ్రా యార్కర్‌కు అలీషాన్ పెవిలియన్ చేరాడు. దీంతో తొలి వికెట్‌కు 26 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. వన్‌డౌన్ బ్యాటర్ జొహైబ్ (2)ను వరుణ్ క్యాచవుట్ చేశాడు. కానీ, ఆరో ఓవర్‌లో బుమ్రా బౌలింగ్‌లో వసీం మూడు బౌండ్రీలతో 12 పరుగులు రాబట్టడంతో.. పవర్‌ప్లేను యూఏఈ 41/2తో ముగించింది. అయితే, మధ్య ఓవర్లలో కుల్దీప్ మాయాజాలంతో ఒక్కసారిగా కుదేలైంది. 8వ ఓవర్‌లో రాహుల్ చోప్రా (3), వసీంతోపాటు హర్షిత్ కౌశిక్ (2)ను కుల్దీప్ అవుట్ చేయడంతో.. యూఏఈ 50/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆసిఫ్ ఖాన్ (2), ధ్రువ్ (1), జునైద్ సిద్దిఖీ (0)ను దూబే పెవిలియన్ చేర్చాడు. హైదర్ అలీ (1)ను క్యాచవుట్ చేసిన కుల్దీప్.. యూఏఈ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

స్కోరుబోర్డు

యూఏఈ: అలిషన్ షరాఫు (బి) బుమ్రా 22, మహ్మద్ వసీమ్ (ఎల్బీ) కుల్దీప్ 19, జొహైబ్ (సి) కుల్దీప్ (బి) వరుణ్ 2, రాహుల్ చోప్రా (సి) గిల్ (బి) కుల్దీప్ 3, ఆసిఫ్ (సి) శాంసన్ (బి) దూబే 2, హర్షిత్ (బి) కుల్దీప్ 2, ధ్రువ్ పరాషర్ (ఎల్బీ) దూబే 1, సిమ్రన్‌జీత్ (ఎల్బీ) అక్షర్ 1, హైదర్ (సి) శాంసన్ (బి) కుల్దీప్ 1, సిద్దిఖీ (సి) సూర్య (బి) దూబే 0, మహ్మద్ రోహిద్ (నాటౌట్) 2, **ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 13.1 ఓవర్లలో 57 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-26, 2-29, 3-47, 4-48, 5-50, 6-51, 7-52, 8-54, 9-55, 10-57; **బౌలింగ్:** హార్దిక్ 1-0-10-0, బుమ్రా 3-0-19-1, అక్షర్ 3-0-13-1, వరుణ్ చక్రవర్తి 2-0-4-1, కుల్దీప్ 2.1-0-7-4, శివమ్ దూబే 2-0-4-3.

భారత్: అభిషేక్ (సి) హైదర్ (బి) సిద్దిఖీ 30, గిల్ (నాటౌట్) 20, సూర్యకుమార్ (నాటౌట్) 7, **ఎక్స్‌ట్రాలు: 3, మొత్తం: 4.3 ఓవర్లలో 60/1; వికెట్ పతనం:** 1-48; **బౌలింగ్:** హైదర్ 1-0-10-0, రోహిద్ 1-0-15-0, పరాషర్ 1-0-13-0, సిద్దిఖీ 1-0-16-1, సిమ్రన్‌జీత్ సింగ్ 0.3-0-6-0.

1

4.3 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేధించిన భారత్.. టీ20ల్లో తన వేగవంతమైన ఛేదనను నమోదు చేసింది. గతంలో స్కాట్లాండ్‌పై 6.3 ఓవర్లలోనే ఛేదించిన రికార్డును టీమిండియా ఈ మ్యాచ్‌లో తిరగరాసింది.

టైటాన్స్ హ్యాట్రిక్

ముంబాపై గెలుపు ● ప్రొ కబడ్డీ



విశాఖపట్నం స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి): ప్రొ కబడ్డీ లీగ్ విశాఖపట్నం అంచెను తెలుగు టైటాన్స్ హ్యాట్రిక్ విజయంతో ముగించింది. బుధవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 45-37 స్కోరుతో యు ముంబాను చిత్తుచేసింది. టైటాన్స్ రైడర్లు, డిఫెండర్లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. తొలి భాగంలో టైటాన్స్‌ను ముంబా ఆటగాళ్లు నిలువరించలేకపోయారు. దీంతో ప్రథమార్థం 27-11తో ముగిసింది. ద్వితీయార్థంలో తెలుగు టైటాన్స్ ఆటగాళ్లు అదే జోరు కొనసాగించి మరోసారి యు ముంబాను ఆలౌట్ చేసి సురక్షితమైన ఆధిక్యాన్ని సాధించారు. టైటాన్స్ ధాటికి ఒత్తిడికి గురైన ముంబా వరుస లైనౌట్‌లతో పాయింట్లు సమర్పించుకుంది. చివరి నిమిషాలలో అనూహ్యంగా పుంజుకున్న ముంబా ఆటగాళ్లు టైటాన్స్‌ను ఆలౌట్ చేసినా ఫలితం లేకపోయింది. టైటాన్స్‌లో రైడర్ భరత్ 13 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించగా, యు ముంబాలో సందీప్‌కుమార్, అమి మహ్మద్ జఫర్ దనేష్ చెరో ఏడు పాయింట్లు రాబట్టారు. మరో మ్యాచ్‌లో పుణెరి పల్టన్ 43-32తో యూపీ యోధాస్‌ను ఓడించింది.

నిఖత్‌కు నిరాశ

క్వార్టర్స్‌లో ఓటమి

సెమీఫైనల్‌కు నూపుర్, జాస్మిన్

భారత్‌కు రెండు పతకాలు ఖరారు

ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్


నిఖత్


నూపుర్ షెరాన్

లివర్‌పూల్ (ఇంగ్లండ్): తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌కు ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో మూడో పతకం మిస్సయింది. డబుల్ డిఫెండింగ్ చాంపియన్ నిఖత్ పోరాటం ఈసారి క్వార్టర్‌ఫైనల్‌కే పరిమితమైంది. గతసారి (2023) 50 కిలోలు, అంతకుముందు (2022) 52 కిలోల విభాగాలలో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన నిఖత్ ఈసారి 51 కిలోల బరిలో దిగింది. అయితే బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జరీన్ 0-5తో రెండుసార్లు ఒలింపిక్ రజత పతక విజేత బ్యూస్ నాజ్ కకిరోగ్లు (తుర్కియే) చేతిలో చిత్తయింది. దాంతో టోర్నీ నుంచి నిఖత్ రిక్తహస్తాలతో వెనుదిరిగింది. అయితే, నిఖత్ నిరాశపరిచినా.. హరియాణా బాక్సర్లు నూపుర్ షెరాన్, జాస్మిన్ లంబోరియా తమ విభాగాల్లో సత్తా చాటి భారత్‌కు రెండు పతకాలు ఖాయం చేశారు. మహిళల 80+ కేజీల విభాగంలో నూపుర్, 57 కిలోల కేటగిరిలో జాస్మిన్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. దిగ్గజ బాక్సర్ హవా సింగ్ మనుమరాలైన 26 ఏళ్ల నూపుర్ క్వార్టర్‌ఫైనల్లో 4-1తో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన ఒల్టినోయ్ సొతింబేవను చిత్తు చేసింది. మరో క్వార్టర్స్ బౌట్‌లో జాస్మిన్ 5-0తో ఉజ్బెకిస్థాన్ బాక్సర్ ఖుమోరాబోను మమజొనొవాటపై గెలిచింది. సెమీఫైనల్స్‌లో ఓడినా వీళ్లకు కాంస్య పతకాలు దక్కుతాయి. ఇక..పురుషుల కేటగిరీలో జాదుమని సింగ్ (48 కి), అభినాష్ జమ్వాల్ (65 కి) క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టి పతకానికి ఒక్క విజయం దూరంలో నిలిచారు. కాగా, మరో భారత బాక్సర్ జుగ్నూ అహ్లావత్ (85 కి) తొలి రౌండ్ పరాజయంతో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు.

భారత్-పాక్ మ్యాచ్‌కు తగ్గిన డిమాండ్!

పూర్తిగా అమ్ముడుపోని టికెట్లు

దుబాయ్: చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అంటే టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోతాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ రెండు జట్లు తొలిసారిగా తలపడనుండడంతో.. డిమాండ్ భారీగా ఉంటుందని అంచనా వేశారు. కానీ, ఆసియాకప్‌లో ఆదివారం జరిగే ఇండో-పాక్ మ్యాచ్ టికెట్లు ఇంకా అందుబాటులో ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. హైవోల్టేజ్ మ్యాచ్‌కు డిమాండ్ తగ్గడానికి అధిక ధరలే కారణమని తెలుస్తోంది. రెండు సీట్లకు రూ. 10,000 అన్నింటికంటే తక్కువ. వీఐపీ రాయల్ బాక్స్‌లో జతకు రూ. 2,30,700, స్కైబాక్స్ టికెట్ రూ. 1,67,851గా నిర్ణయించారు. ప్లాటినం రూ. 75,658, గ్రాండ్ లాంజ్ రూ. 41,153 లాంటి మధ్య శ్రేణి టికెట్లు కూడా సగటు ప్రేక్షకుడికి అందుబాటులో లేవు.

తుపాకీ గురిపెట్టి..క్రికెటర్ల దోపిడీ

బార్బడోస్‌లో ఘటన

బార్బడోస్: కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ కిట్స్, నెవిస్ పాట్రియాట్స్ జట్టు ఆటగాళ్ల దోపిడీకి గురయ్యారు. ఆ క్రికెటర్లు, సీపీఎల్ అధికారి ఒకరు ఓ ప్రయివేట్ ఈవెంట్‌ను ముగించుకొని మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో హోటల్‌కు వెళుతూ మార్గమధ్యంలో ఆహారంకోసం ఒకచోట ఆగారు. ఆ సమయంలో కొందరు దొంగలు.. క్రికెటర్లు, ఆ అధికారిని తుపాకీతో బెదిరించి నగలు, ఇతర విలువైన వస్తువులు దోచుకొన్నారు. ఈక్రమంలో క్రికెటర్లు దొంగలను ప్రతిఘటించగా వారి మధ్య పెనుగులాట జరిగింది. పెనుగులాటలో దొంగలు ఓ తుపాకీని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ ఘటనలో క్రికెటర్లు సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలి నుంచి పోలీసులు ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

మస్క్‌ను వెనక్కి నెట్టిన ల్యారీ ఎల్లిసన్

ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానానికి



న్యూయార్క్: అమెరికన్ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్ సహ-వ్యవస్థాపకుడు ల్యారీ ఎల్లిసన్ ప్రపంచ ధనవంతుల జాబితాలో టెస్లా సారథి ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి ఎగబాకారు. ఫోర్బ్స్ రియల్ టైం బిలియనీర్స్ లిస్ట్ ప్రకారం.. 81 ఏళ్ల ఎల్లిసన్ వ్యక్తిగత సంపద బుధవారం ఏకంగా 10,100 కోట్ల డాలర్లు (సుమారు రూ.8.89 లక్షల కోట్లు) పెరిగి మొత్తం రూ.39,570 కోట్ల డాలర్లకు (రూ.34.82 లక్షల కోట్లు) చేరుకుంది. ఒరాకిల్ షేరు ఒక్కరోజే ఏకంగా 41 శాతం పెరగడం ఇందుకు దోహదపడింది. 1992 తర్వాత ఒక్క రోజులో కంపెనీ షేరు ఇంత భారీగా పెరగడం ఇదే ప్రథమం. దాంతో ఒరాకిల్ మార్కెట్ విలువ 29,900 కోట్ల డాలర్ల మేర పెరిగి లక్ష కోట్ల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం సంస్థలో ఎల్లిసన్ 41 శాతం వాటా కలిగి ఉన్నారు. ఒరాకిల్ త్రైమాసిక పనితీరు మార్కెట్ అంచనాలను మించడంతోపాటు క్లౌడ్ వ్యాపారం భవిష్యత్‌పై అత్యంత ఆశావహ అంచనాలను విడుదల చేయడం కంపెనీ షేర్లు భారీగా ర్యాలీ తీశాయి. కాగా, ప్రపంచ కుబేరుల జాబితాలో 300 రోజులుగా అగ్రస్థానంలో కొనసాగుతూ వచ్చిన మస్క్ రెండో స్థానానికి జారుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 38,500 కోట్ల డాలర్లకు (రూ.33.88 లక్షల కోట్లు) పరిమితమైంది.

మూడో రోజూ లాభాల్లో సెన్సెక్స్

ముంబై: స్టాక్ మార్కెట్‌లో అప్‌ట్రెండ్ బుధవారం నాడు కూడా కొనసాగింది. సెన్సెక్స్ *323.83* పాయింట్ల లాభంతో *81,425.15* వద్ద ముగియగా నిఫ్టీ *104.5* పాయింట్ల లాభంతో *24,973.10* వద్ద ముగిసింది. సెన్సెక్స్ లాభాలతో ముగియడం వరుసగా ఇది మూడో రోజు కాగా నిఫ్టీకి ఆరో రోజు. భారత-అమెరికా వాణిజ్య చర్చలు త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే రావచ్చునన్న ఆశలు, జీఎస్‌టీ రేట్ల సవరణతో ఈ ఆర్థిక సంవత్సరం రెండో అర్ధ భాగంలో కంపెనీల ఆదాయాలు బాగా పుంజుకుంటాయన్నఅంచనాలు, ఎఫ్‌పీఐల కొనుగోళ్లు కూడా ఇందుకు తోడయ్యాయి.

- బుధవారం ప్రారంభమైన అర్బన్ కంపెనీ ఐపీఓకు మదుపరులు బ్రహ్మరథం పట్టారు. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైన కొద్ది సేపటికే ఇష్యూ మొత్తం సబ్‌స్క్రైబ్ అయింది. తొలి రోజు ముగిసే నరికి *3.13* రెట్లు సబ్‌స్క్రైబ్ అయినట్టు సమాచారం.

ఎంఎఫ్ లావాదేవీల్లో ఎన్ఎస్ఈ రికార్డు: మ్యూచువల్ ఫండ్ లావాదేవీల్లో 'ఎన్ఎస్ఈ ఎంఎఫ్ ఇన్వెస్ట్ ప్లాట్‌ఫాం' రికార్డు సృష్టించింది. బుధవారం ఈ వేదికపై రికార్డు స్థాయిలో *15* లక్షలకుపైగా లావాదేవీలు నమోదైనట్టు ఎన్ఎస్ఈ తెలిపింది. సభ్యులు, డిస్ట్రిబ్యూటర్ల నమ్మకం, మద్దతుతోనే ఇది సాధ్యమైందని ఎన్ఎస్ఈ పేర్కొంది.

బిజినెస్

రూ.35 తగ్గనున్న సిమెంట్ ధర

ఇండియా రేటింగ్స్

న్యూఢిల్లీ: జీఎస్‌టీ సంస్కరణలతో సిమెంట్ ధరలు దిగి రానున్నాయి. ఈ తగ్గింపు 50 కిలోల బస్తాపై రూ.30 నుంచి రూ.35 వరకు ఉంటుందని ఇండియా రేటింగ్స్ అంచనా. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ మార్కెట్‌లో బస్తా సిమెంట్ ధర కంపెనీని బట్టి రూ.330 నుంచి రూ.370 వరకు పలుకుతోంది. జీఎస్‌టీ ప్రయోజనాలను ఈ నెల 23 నుంచి వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలు భావిస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే రిటైల్ మార్కెట్‌లోనూ బస్తా సిమెంట్ ధర రూ.30 నుంచి రూ.35 వరకు తగ్గుతుందని అంచనా.

ఎస్ఎస్ఎల్‌వీ తయారీ కోసం 3 కంపెనీలతో హెచ్ఏఎల్ ఒప్పందం

హైదరాబాద్(ఆంధ్రజ్యోతి బిజినెస్): 500 కిలోల కన్నా తక్కువ బరువు గల ఉపగ్రహాల ప్రయోగానికి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ (ఎస్ఎస్ఎల్‌వీ) తయారీ కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్), ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో), న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) మధ్య సాంకేతిత బదిలీ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా హెచ్ఏఎల్ ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్లను సొంతంగా అభివృద్ధి చేయడంతో పాటు వాటి నిర్వహణ బాధ్యత కూడా స్వీకరిస్తుంది. ఇందుకోసం వచ్చే రెండేళ్లపాటు హెచ్ఏఎల్‌కు ఇస్రో అవసరమైన శిక్షణ ఇవ్వడంతోపాటు రాకెట్ల అభివృద్ధికి సాంకేతిక మద్దతునివ్వనుంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



11వ తేదీ			
హైదరాబాద్	535	విజయవాడ	550
వరంగల్	537	గోదావరి	545
చిత్తూరు	563	విశాఖపట్నం	555
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	118	విజయవాడ	137
వరంగల్	118	గుంటూరు	127
కరీంనగర్	118	ఒంగోలు	127
మహబూబ్‌నగర్	118	చిత్తూరు	111
కర్నూలు	118	నెల్లూరు	116
విశాఖపట్నం	141	అనంతపురం	116
గోదావరి	137		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,10,510 ▲	1,01,300 ▲	1,40,000 ▲
విజయవాడ	1,13,000 ▲	1,07,000 ▲	1,28,270 ▲
విశాఖపట్నం	1,12,990 ▲	1,01,300 ▲	1,40,000 ▲
రాజమండ్రి	1,10,510 ▲	1,01,300 ▲	1,27,900 ▼
ప్రొద్దుటూరు	1,13,700 ▲	1,04,600 ▲	1,28,000 ▼
ముంబై	1,09,640 ▲	1,00,430 ▲	1,24,590 ▼

కృత్రిమ మేధతో ప్రపంచ జీడీపీకి అదనంగా రూ.1,382 లక్షల కోట్లు



న్యూఢిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) 21వ శతాబ్దిని నిర్వచించే టెక్నాలజీగా మారిందని, 2030 నాటికి ప్రపంచ జీడీపీకి ఇది 1570 కోట్ల డాలర్లు (రూ.1,382 లక్షల కోట్లు) జోడిస్తుందని ఫిక్కి-బీసీజీ రూపొందించిన ఒక శ్వేతపత్రంలో అంచనా వేశాయి. అయితే ఏఐని అనుసరించే విషయంలో మాత్రం భారీ వ్యత్యాసాలున్నట్టు ఆ పత్రంలో తెలిపాయి. ప్రపంచ సమ్మిళిత వృద్ధికి ఏఐని ఒక సాధనంగా చేసుకోవాలని పిలుపు ఇచ్చాయి. ఏఐని అందరికీ అందుబాటులోకి తేవడానికి పరిశోధన, పెట్టుబడులు, నైపుణ్యాల కల్పన, నైతిక (రైజ్) నియమావళి అనుసరించాలని సూచించాయి. అందులోని ప్రధానాంశాలు...

- ఈ రంగంలో పరిశోధనలు, ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించాలి.
- ఏఐని అందరికీ ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాలకు అందుబాటులోకి తేవడం లక్ష్యంగా పెట్టుబడులు, మౌలిక వసతులు విస్తరించాలి.
- ఏఐ ప్రతిభలో వ్యత్యాసాలు తొలగించేందుకు సిబ్బందిలో నైపుణ్యాలకు మెరుగులు దిద్దడంతో పాటు ఏఐ పరిజ్ఞానాన్ని అందరూ భారీ ఎత్తున పంచుకునే వాతావరణం సృష్టించాలి.
- ఏఐ వ్యవస్థలు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా ఉండేలా చూసేందుకు శక్తివంతమైన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

23 నుంచి గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

అమెజాన్ ఇండియా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, 2025 ఈ నెల 23 నుంచి ప్రారంభమవుతోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రైబర్లు ఒక రోజు ముందే ఇందులో పాల్గొనవచ్చు. ఈ ఫెస్టివల్‌లో 17 లక్షల మందికి పైగా అమ్మకందారులు తమ ఉత్పత్తులను అమ్మకానికి పెడుతున్నారు. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అమ్మకందారులే 80,000 వరకు ఉంటారని అమెజాన్ ఇండియా డైరెక్టర్ (షాపింగ్ ఎక్స్‌పీరియన్స్) తోట కిషోర్ చెప్పారు. రెండు రాష్ట్రాల్లోని 700కుపైగా డెలివరీ కేంద్రాల ద్వారా ఈ సారి తమ కస్టమర్లకు సరుకులు అందించనున్నట్టు తెలిపారు. జీఎస్‌టీ రేట్ల సవరణతో ఈ ఏడాది 'అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, 2025' అమ్మకాలు భారీగా పుంజుకుంటాయని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ ఫెస్టివల్ అమ్మకాల రద్దీకి అనుగుణంగా సరుకులను కొనుగోలుదారులకు అందించేందుకు లక్షన్నర మంది సీజనల్ ఉద్యోగులను అమెజాన్ ఇండియా నియమించింది. తెలంగాణ సహా దేశంలోని ప్రధాన నగరాల్లో కొనుగోలు దారులు ఎక్కువగా మిడ్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్లు, టీవీల వంటి కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్ పరికరాలపై ఆసక్తి చూపిస్తున్నట్టు అమెజాన్ ఇండియా డైరెక్టర్ (కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్) జెబా ఖాన్ చెప్పారు.

ఈ ఏడాది వృద్ధి 6.9 శాతం

అంచనాలను పెంచిన ఫిచ్.. దేశీయ డిమాండ్ వృద్ధికి చోదకం



న్యూఢిల్లీ: అంతర్జాతీయ పరపతి రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ రేటింగ్స్ ఈ ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాను గతంలో ప్రకటించిన 6.5 శాతం నుంచి 6.9 శాతానికి పెంచింది. ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో బలమైన వృద్ధి నమోదవడంతో పాటు దేశీయంగా వినియోగం భారీగా పుంజుకోనుండటం ఇందుకు కారణంగా పేర్కొంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ట్రంప్ సుంకాల నేపథ్యంలో పలు క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు, బహుళజాతి ఆర్థిక సంస్థలు 2025-26 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాలను తగ్గిస్తూ వచ్చాయి. ఇలాంటి ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలోనూ వృద్ధి అంచనాలను పెంచిన తొలి అంతర్జాతీయ ఏజెన్సీ ఫిచ్. పైగా అన్ని ఏజెన్సీల్లోకెల్లా అత్యధిక వృద్ధిని అంచనా వేసింది కూడా ఇదే. దేశీయంగా వినియోగం భారీగా పెరగడంతో పాటు ట్రంప్ సుంకాల ప్రభావం నుంచి బయటపడేందుకు జీఎస్‌టీ రేట్ల తగ్గింపు దోహదపడగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నెలకుగాను ఫిచ్ విడుదల చేసిన గ్లోబల్ ఎకనామిక్ ఔట్‌లుక్ నివేదికలోని మరిన్ని విషయాలు..

- ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 6.7 శాతం వృద్ధిని అంచనా వేయగా.. 7.8 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో పూర్తి ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 6.5 శాతం నుంచి 6.9 శాతానికి పెంచుతున్నట్టు తెలిపింది.
- గడిచిన కొన్ని నెలల్లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్య అనిశ్చితి పెరిగింది. భారత్‌పై తొలుత 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్.. ఆగస్టు 27 నుంచి 50 శాతానికి పెంచారు. భవిష్యత్‌లో ఈ సుంకం మళ్లీ దిగిరావచ్చని భావిస్తున్నాం. కానీ, అమెరికాతో వాణిజ్య సంబంధాలపై నెలకొన్న అనిశ్చితి వ్యాపార సెంటిమెంట్, పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపనుంది.
- ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్‌టీ రేట్ల తగ్గింపు ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వినియోగం పెరిగేందుకు దోహదపడనుంది. దేశీయ డిమాండే వృద్ధికి ప్రధాన చోదకం. బలమైన గృహ ఆదాయం వినియోగానికి, సులభమైన ఆర్థిక పరిస్థితులు పెట్టుబడులకు ఊతమివ్వనున్నాయి.
- ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో మాత్రం వృద్ధి కాస్త నెమ్మదించవచ్చు. 2026-27లో వృద్ధిరేటు 6.3 శాతంగా, 2027-28 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతంగా నమోదు కావచ్చని అంచనా.
- ఈ సారి మెరుగైన వర్షపాతం నమోదవడంతో పాటు అధిక స్థాయిలో ఆహార నిల్వలున్న నేపథ్యంలో ధరల సూచీ అదుపులోనే ఉండనుంది. ఈ ఏడాది చివరినాటికి వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 3.2 శాతంగా, 2026 చివరినాటికి 4.1 శాతంగా నమోదు కావచ్చని అంచనా.
- ఈ ఏడాది చివర్లో ఆర్‌బీఐ రెపోరేటును మరో 0.25 శాతం తగ్గించవచ్చు. వచ్చే ఏడాదిలో మాత్రం రెపో యథాతథంగా కొనసాగవచ్చు. ఆర్‌బీఐ 2027లో రెపోరేటును మళ్లీ పెంచేందుకు అవకాశాలున్నాయి.

అమెరికా కంపెనీతో బ్రైట్‌కామ్ ఎంఓయూ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఏఐ ఆధారిత ఏరోస్పేస్ ఇంటెలిజెన్స్, అటానమస్ డిఫెన్స్ టెక్నాలజీల్లో సహకారానికి అమెరికాకు చెందిన క్లోజ్ క్వార్టర్స్ టాక్టికల్ (సీక్యూటీ) వెపన్ సిస్టమ్స్‌తో హైదరాబాద్‌కు చెందిన బ్రైట్‌కామ్ గ్రూప్ అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. బ్రైట్‌కామ్ గ్రూప్ ఇటీవలే బ్రైట్‌కామ్ డిఫెన్స్ పేరిట ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసింది. స్వామ్ కోఆర్డినేషన్, ఇంటెలిజెంట్ థ్రెట్ రెస్పాన్స్, ఆధునిక ఆయుధ వ్యవస్థల ఇంటిగ్రేషన్ తన లక్ష్యంగా ఈ గ్రూప్ ప్రకటించింది. ఇందుకు సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను సమర్థవంతమైన హార్డ్‌వేర్ వ్యవస్థలతో అనుసంధానం చేయడం అవసరమని, సీక్యూటీ వెపన్ సిస్టమ్స్‌తో భాగస్వామ్యం అందుకు దోహదపడుతుందని బ్రైట్‌కామ్ గ్రూప్ చైర్మన్ సురేశ్ రెడ్డి అన్నారు.

ఎస్రీ ఇండియాతో ధ్రువ స్పేస్ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సొల్యూషన్స్ సంస్థ ఎస్రీ ఇండియాతో హైదరాబాద్ స్టార్టప్ ధ్రువ స్పేస్ అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ధ్రువ స్పేస్ తన ఆస్ట్రావ్యూ శాటిలైట్ ఇమేజరీ సర్వీస్‌ను ఎస్రీ ఇండియాకు చెందిన ఆర్క్‌జీఐఎస్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించనుంది. తద్వారా 200కు పైగా ఉపగ్రహాల నుంచి భూమి పరిశీలనకు సంబంధించిన సమాచారాన్ని వినియోగదారులు మరింత సులభంగా పొందేందుకు వీలుపడనుంది.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం – VI

సెక్షన్ - ఉప నియమం (1) యొక్క నియమం - 19)
మరియు సెక్షన్ - 11 (1) యొక్క చట్టం - 30/2013)

ప్రాథమిక ప్రకటన

గెజిట్ నెం. 122/2025 తేది: 04.09.2025
No.ఎఫ్/7326/2025 తేది: 04.09.2025
నెం. జి/1151-1/2025 తేది: 04.09.2025

ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా **నారాయణపేట కొండంగల్ లిఫ్ట్ ఇరిగేషన్** నిర్మాణంలో భాగంగా కానుకుర్తి చెరువు పునరుద్ధరణ కొరకు నారాయణపేట జిల్లా, దామరగిద్ద మండలం, **కానకుర్తి** గ్రామం పరిధిలో మొత్తం ఎ. **411.31** గుంటలు భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ నారాయణపేట వారు భావించుచున్నారు.

తెలంగా ప్రభుత్వం నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయే భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ, పునరావం మరియు పునస్థాపనలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టంలోని అధ్యాయం 2 మరియు 3 యొక్క వర్తింపు నుండి మినహించడానికి తేది 12.02.2025 నాడు **G.O.Ms.No. 3 Irrigation & CAD(LA) Department** జారీ చేసింది. అందువలన ఆ చట్టంలోని 4 (1) సెక్షన్ ప్రకారం సామాజిక ప్రభావం అంచనా నిర్వహించబడలేదు. బాధిత కుటుంబాల పునరావం మరియు పునస్థాపన కోసం నారాయణపేట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నిర్వాహకుడిగా నియమితులయ్యారు.

అందువలన పై తెల్పిన సదరు ప్రాజెక్టు కొరకు **నారాయణపేట** జిల్లా, దామరగిద్ద మండలం, **కానకుర్తి** గ్రామం యొక్క **మొత్తం ఎ. 411.31 గుంటలు** విస్తీర్ణం గల భూమి ఈ దిగువ తెల్పిన విధంగా వివరణాత్మక వివరం ప్రకారం స్వాధీనత కొరకు ప్రతిపాదించబడమైనదని తెలుపబడమైనది.

క్రమ సంఖ్య	సర్వే నెం.	భూ స్వభావం	భూమి రకం	భూ సేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం	ఆసక్తి గల వ్యక్తి పేరు	సరిహద్దులు ఉ	ద	త	ప	చెట్లు రకం	సంఖ్య	కట్టడాలు రకం	విస్తీర్ణం
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	146/ ఎ	పట్టా	మెట్ట		బుగ్గోళ్ళ అనంతయ్య తండ్రి లక్ష్మయ్య	267	404	283	147	-	-	-	-
2	146/ ఇ/1	పట్టా	మెట్ట		బుగ్గోళ్ల హన్మంతు తండ్రి చిన్న నర్సప్ప	267	404	283	147	-	-	-	-
3	146/ ఈ	పట్టా	మెట్ట		బుగ్గోళ్ళ హన్మంతు తండ్రి చిన్న నర్సప్ప	267	404	283	147	-	-	-	-
4	146/ ఈ	పట్టా	మెట్ట		బుగోళ్ళ పెద్ద లక్ష్మమ్మ భర్త మొగులప్ప	267	404	283	147	-	-	-	-
5	146/ ఇ/2	పట్టా	మెట్ట	2.02	బి. చిన్న లక్ష్మమ్మ భర్త నరసప్ప	267	404	283	147	-	-	-	-
6	146	పట్టా	మెట్ట		బి. చిన్న లక్ష్మమ్మ భర్త నరసప్ప	267	404	283	147	-	-	-	-
7	146/ ఇ/3	పట్టా	మెట్ట		బి. ఈరెమ్మ భర్త బుచ్చోళ్ల బుగ్గప్ప	267	404	283	147	-	-	-	-
8	146/ ఇ/4	పట్టా	మెట్ట		బి. నర్సిములు తండ్రి బి. మొగులప్ప	267	404	283	147	-	-	-	-
9	146/ ఉ/1	పట్టా	మెట్ట		బి. బోనప్ప తండ్రి బుచోళ్ళ బుగ్గప్ప	267	404	283	147	-	-	-	-
10	146/ ఉ/2	పట్టా	మెట్ట		బి. నర్సిములు తండ్రి బుచోళ్ళ బుగ్గప్ప	267	404	283	147	-	-	-	-
11	147/ ఉ	పట్టా	మెట్ట		చింతమోళ్ళ పెద్ద శివప్ప తండ్రి క్యామప్ప	148	143	287	149	-	-	-	-
12	147/ ఉ	పట్టా	మెట్ట		చింతమోళ్ళ కాశప్ప తండ్రి రామన్న	148	143	287	149	-	-	-	-
13	147/ అ1	పట్టా	మెట్ట	8.37	చింతమోళ్ళ కాశప్ప తండ్రి రామన్న	148	143	287	149	-	-	-	-
14	147/ ఉ1	పట్టా	మెట్ట		చింతమోళ్ళ చిన్న శివప్ప తండ్రి క్యామప్ప	148	143	287	149	-	-	-	-
15	147/ ఈ/1	పట్టా	మెట్ట		చింతమనోళ్ల పెద్ద నర్సప్ప తండ్రి ఈసెనప్ప	148	143	287	149	-	-	-	-
16	147	పట్టా	మెట్ట		చింతమోళ్ళ పార్వతమ్మ తండ్రి మాణిక్యప్ప	148	143	287	149	-	-	-	-
17	147/ రు/అ	పట్టా	మెట్ట		చింతమోళ్ళ చిన్న మల్లప్ప తండ్రి భీమన్న	148	143	287	149	-	-	-	-
18	147/ రు/ఆ	పట్టా	మెట్ట		చింతమోళ్ళ పెద్ద మల్లప్ప తండ్రి భీమన్న	148	143	287	149	-	-	-	-
19	147/ అ2	పట్టా	మెట్ట		చిన్న నర్సప్ప తండ్రి లక్ష్మప్ప	148	143	287	149	-	-	-	-
20	147/ ఇ/3	పట్టా	మెట్ట		చింతమాల పెద్ద ఆశమ్మ భర్త చింతమాల నర్సప్ప	148	143	287	149	-	-	-	-
21	147/ ఇ/2	పట్టా	మెట్ట		చింతమాల పెద్ద ఆశమ్మ భర్త చింతమాల నర్సప్ప	148	143	287	149	-	-	-	-
22	147/ ఆ	పట్టా	మెట్ట		చింతమాల సాయమ్మ భర్త పెద్ద నర్సప్ప	148	143	287	149	-	-	-	-
23	147/ ఈ/2	పట్టా	మెట్ట		చింతమాల నడిపి నర్సప్ప తండ్రి ఈసేనప్ప	148	143	287	149	-	-	-	-
24	147/ ఈ/3	పట్టా	మెట్ట		చిన్న నర్సిములు తండ్రి ఈసేనప్ప	148	143	287	149	-	-	-	-
25	147/ అ	పట్టా	మెట్ట		చింతనోళ్ల అనసూయ భర్త చింతనోళ్ళ నర్సప్ప	148	143	287	149	-	-	-	-
26	148/ ఉ1	పట్టా	మెట్ట		మొనపురం నర్సమ్మ భర్త మొంతప్ప	276	149	286	305	-	-	-	-
27	148/ అ2	పట్టా	మెట్ట		మోనపురం బుగ్గమ్మ భర్త బుగప్ప	276	149	286	305	-	-	-	-
28	148/ అ3	పట్టా	మెట్ట		మోనాపురం మాణికప్ప తండ్రి ఆశప్ప	276	149	286	305	-	-	-	-
29	148/ ఇ	పట్టా	మెట్ట		మోనాపురం చంద్రమ్మ భర్త హాసెనప్ప	276	149	286	305	-	-	-	-
30	148/ ఆ	పట్టా	మెట్ట		మొనాపురం చంద్రమ్మ భర్త హాసెనప్ప	276	149	286	305	-	-	-	-
31	148/ ఈ	పట్టా	మెట్ట		మొనపురం మాణిక్యప్ప తండ్రి సాయప్ప	276	149	286	305	-	-	-	-
32	148/ ఆ	పట్టా	మెట్ట		మొనపురం మాణిక్యప్ప తండ్రి సాయప్ప	276	149	286	305	-	-	-	-
33	148/ అ1	పట్టా	మెట్ట	4.31	మొనపురం జన్వరాజ్ తండ్రి సాయప్ప	276	149	286	305	-	-	-	-
34	148/ ఈ1	పట్టా	మెట్ట		మొనపురం జన్వరాజ్ తండ్రి సాయప్ప	276	149	286	305	-	-	-	-
35	148/ ఉ2	పట్టా	మెట్ట		మోనాపురం నారాయణమ్మ తండ్రి బుగ్గప్ప	276	149	286	305	-	-	-	-
36	148/ ఉ3	పట్టా	మెట్ట		మోనాపురం నారాయణమ్మ తండ్రి బుగప్ప	276	149	286	305	-	-	-	-
37	148/ ఈ/1	పట్టా	మెట్ట		మోనాపురం శివప్ప తండ్రి నర్సప్ప	276	149	286	305	-	-	-	-
38	148/ ఈ/2	పట్టా	మెట్ట		మొనపురం బాలరాజ్ తండ్రి మొనపురం శివప్ప	276	149	286	305	-	-	-	-
39	148/ అ1	పట్టా	మెట్ట		కావలి కాలదమ్మ భర్త అనంతయ్య	276	149	286	305	-	-	-	-
40	156/ అ1	పట్టా	మెట్ట		కల్లం మధుసూదన్ రావు తండ్రి మనోహర్ రావు	245	153	305	155	-	-	-	-
41	156/ ఆ	పట్టా	మెట్ట		కల్లం మధుసూదన్ రావు తండ్రి మనోహర్ రావు	245	153	305	155	-	-	-	-
42	156/ 4	పట్టా	మెట్ట		సుధన్వ కులకర్ణ భర్త కులకర్ణి మధుసూదన్‌రావు	245	153	305	155	-	-	-	-
43	156/ 5	పట్టా	మెట్ట	1.34	సుధన్వ కులకర్ణ భర్త కులకర్ణి మధుసూదన్‌రావు	245	153	305	155	-	-	-	-
44	156/ 1	పట్టా	మెట్ట		సుమేధ కులకర్ణ భర్త మధుసూదన్ రావు కులకర్ణి	245	153	305	155	-	-	-	-
45	156/ 2	పట్టా	మెట్ట		సుమేధ కులకర్ణ భర్త మధుసూదన్ రావు కులకర్ణి	245	153	305	155	-	-	-	-
46	156/ 3	పట్టా	మెట్ట		సుమేధ కులకర్ణ భర్త మధుసూదన్ రావు కులకర్ణి	245	153	305	155	-	-	-	-
47	158/ అఆ	పట్టా	మెట్ట		అంతపోళ్ల ఆశప్ప తండ్రి కాశప్ప	161	157	242	159	-	-	-	-
48	158/ ఆ/1	పట్టా	మెట్ట		అంతపోళ్ల భీమమ్మ భర్త కాశప్ప	161	157	242	159	-	-	-	-
49	158/ పైకి	పట్టా	మెట్ట		కుర్వ బాలకిషన్ తండ్రి చిన్నబాలప్ప	161	157	242	159	-	-	-	-
50	158/ అ3	పట్టా	మెట్ట	16.19	కుర్వ బాలకిషన్ తండ్రి చిన్నబాలప్ప	161	157	242	159	-	-	-	-
51	158/ ఊ/ఆ	పట్టా	మెట్ట		కుర్వ బాలకిషన్ తండ్రి చిన్నబాలప్ప	161	157	242	159	-	-	-	-
52	158/ అ4	పట్టా	మెట్ట		కుర్వ బాలకిషన్ తండ్రి చిన్నబాలప్ప	161	157	242	159	-	-	-	-
53	158/ రు	పట్టా	మెట్ట		కొల్లంపల్లి చిన్న బాలప్ప తండ్రి మొగులప్ప	161	157	242	159	-	-	-	-
54	158	పట్టా	మెట్ట		కుర్వ మనీషా భర్త పెద్దబాలప్ప	161	157	242	159	-	-	-	-
55	158/ 1	పట్టా	మెట్ట		కుర్వ మనీషా భర్త పెద్దబాలప్ప	161	157	242	159	-	-	-	-
56	158/ ఒ2	పట్టా	మెట్ట		కుర్వ మనీషా భర్త పెద్దబాలప్ప	161	157	242	159	-	-	-	-
57	158/ ఈ	పట్టా	మెట్ట		కుర్వ మనీషా భర్త పెద్దబాలప్ప	161	157	242	159	-	-	-	-
58	158/ ఈ/అ	పట్టా	మెట్ట		కుర్వ మనీషా భర్త పెద్దబాలప్ప	161	157	242	159	-	-	-	-
59	158/ అ3	పట్టా	మెట్ట		అంతపోళ్ల లక్ష్మప్ప తండ్రి కాశప్ప	161	157	242	159	-	-	-	-
60	158/ అ2	పట్టా	మెట్ట		అంతపోళ్ల లక్ష్మమ్మ భర్త అనంతప్ప	161	157	242	159	-	-	-	-
61	158/ ఈ	పట్టా	మెట్ట		కె. శంకర్ గౌడ్ తండ్రి చిన్నయ్య	161	157	242	159	-	-	-	-
62	158/ ఆ/2	పట్టా	మెట్ట		కానుకుర్తి	161	157	242	159	-	-	-	-
63	158/ ఈ1	పట్టా	మెట్ట		కె. విష్ణు వర్ధన్ గౌడ్ తండ్రి భర్త కె. శంకర్ గౌడ్	161	157	242	159	-	-	-	-
64	159/ 1	పట్టా	మెట్ట		కుర్వ ఈరమ్మ భర్త రాముప్ప	161	157	158	160	-	-	-	-
65	159/ ఆఈ	పట్టా	మెట్ట		సాయనోళ్ల ఉసేంతమ్మ భర్త సాయప్ప	161	157	158	160	-	-	-	-
66	159/ 3	పట్టా	మెట్ట		సాయనోళ్ల ఉసేంతమ్మ భర్త సాయప్ప	161	157	158	160	-	-	-	-
67	159/ ఆ/1/1	పట్టా	మెట్ట		కమ్మరి నాగేశ్ తండ్రి పాపయ్య	161	157	158	160	-	-	-	-
68	159/ ఇ1	పట్టా	మెట్ట		ముక్కిపా శరణమ్మ భర్త సాయప్ప	161	157	158	160	-	-	-	-
69	159/ ఆఓ	పట్టా	మెట్ట	2.29	అమ్మనోళ్ళ కాశమ్మ భర్త ఊశనప్ప	161	157	158	160	-	-	-	-
70	159/ 2	పట్టా	మెట్ట		అమ్మనోళ్ళ కాశమ్మ భర్త ఊశనప్ప	161	157	158	160	-	-	-	-
71	159/ ఆ/1	పట్టా	మెట్ట		కమ్మరి ఈరమ్మ భర్త కమ్మరి మొనప్ప	161	157	158	160	-	-	-	-
72	159/ ఆ/2	పట్టా	మెట్ట		బి. నర్సిములు తండ్రి మొగులప్ప	161	157	158	160	-	-	-	-
73	159/ ఆ/1/2	పట్టా	మెట్ట		బి. నర్సిములు తండ్రి మొగులప్ప	161	157	158	160	-	-	-	-
74	159/ ఆ/2/2	పట్టా	మెట్ట		దత్తాత్రేయ తండ్రి బి. మొగులప్ప	161	157	158	160	-	-	-	-
75	159/ ఆ/2/1	పట్టా	మెట్ట		బి. ఆనంద్ తండ్రి మొగులప్ప	161	157	158	160	-	-	-	-
76	191/ అ	పట్టా	మెట్ట		అమృతమ్మ భర్త చిన్న బాలప్ప	190	192	270	199	-	-	-	-
77	191	పట్టా	మెట్ట		దావల్ బాలప్ప తండ్రి నర్సప్ప	190	192	270	199	-	-	-	-
78	191/ 2/1	పట్టా	మెట్ట		శేఖర్ తండ్రి నర్సప్ప	190	192	270	199	-	-	-	-
79	191/ 3	పట్టా	మెట్ట	8.01	ఎరు మల్లయ్య తండ్రి హన్మయ్య	190	192	270	199	-	-	-	-
80	191/ 1	పట్టా	మెట్ట		లక్ష్మి మల్లమ్మ భర్త నర్సిములు	190	192	270	199	-	-	-	-
81	191/ 2/2	పట్టా	మెట్ట		నర్సాపురం భీంసప్ప తండ్రి నర్సాపురం నారాయణ	190	192	270	199	-	-	-	-
82	196/ 7	పట్టా	మెట్ట		గజలమ్మ భర్త హన్మంతు	195	227	233	197	-	-	-	-
83	196/ 1	పట్టా	మెట్ట		నర్సాపూరం నారాయణ తండ్రి భీమప్ప	195	227	233	197	-	-	-	-
84	196/ 4	పట్టా	మెట్ట		కుర్వ బాలప్ప తండ్రి కెంచప్ప	195	227	233	197	-	-	-	-
85	196/ 3	పట్టా	మెట్ట		లాలమ్మ భర్త నారాయణ	195	227	233	197	-	-	-	-
86	196/ అఆ7	పట్టా	మెట్ట		కె.ఎస్. వేణుగోపాల్ తండ్రి ఆశప్ప	195	227	233	197	-	-	-	-
87	196	పట్టా	మెట్ట	16.13	మొగులప్ప తండ్రి ఆశప్ప	195	227	233	197	-	-	-	-
88	196/ ఈ	పట్టా	మెట్ట		సుశీలమ్మ భర్త హన్మంతు	195	227	233	197	-	-	-	-
89	196/ ఋ1	పట్టా	మెట్ట		సాయప్ప తండ్రి మునిశప్ప ముదేపల్లి	195	227	233	197	-	-	-	-
90	196/ 2	పట్టా	మెట్ట		జి. మహిపాల్ తండ్రి నర్సప్ప	195	227	233	197	-	-	-	-
91	196/ 5	పట్టా	మెట్ట		లక్ష్మప్ప తండ్రి తిప్పన్న	195	227	233	197	-	-	-	-
92	196/ 6/1	పట్టా	మెట్ట		లక్ష్మి భర్త లక్ష్మప్ప	195	227	233	197	-	-	-	-
93	196/ 1/ఆ/1	పట్టా	మెట్ట		జెట్టినోళ్ల నవీన్ తండ్రి జెట్టిగాళ్ల వెంకటప్ప	195	227	233	197	-	-	-	-
94	196/ 1/ఆ/2	పట్టా	మెట్ట		జెట్టినోళ్ల లక్ష్మి భర్త జెట్టినోళ్ల అశోక్	195	227	233	197	-	-	-	-
95	197/ రు/1	పట్టా	మెట్ట		గుర్రగాళ్ళ అంజలప్ప తండ్రి హన్మప్ప	202	196	198	222	-	-	-	-
96	197/ ఈ	పట్టా	మెట్ట	2.14	కుర్వ ఆశప్ప తండ్రి ఈరప్ప	202	196	198	222	-	-	-	-
97	197/ ఆ1/1	పట్టా	మెట్ట		నారాయణ తండ్రి చిన్న ఊశన్న	202	196	198	222	-	-	-	-
98	197/ ఇ	పట్టా	మెట్ట		మల్లమ్మ భర్త పకీరప్ప	202	196	198	222	-	-	-	-
99	197/ ఆ/1/ 1/1	పట్టా	మెట్ట		జడల్ లక్ష్మమ్మ భర్త మాణిక్యప్ప	202	196	198	222	-	-	-	-
100	197/ అ2	పట్టా	మెట్ట		వెంకటప్ప తండ్రి చిన్న ఊశన్న	202	196	198	222	-	-	-	-
101	197/ ఉ	పట్టా	మెట్ట		కుర్వ మంజుల తండ్రి ఆశప్ప	202	196	198	222	-	-	-	-
102	197/ ఉ1	పట్టా	మెట్ట		కుర్వ మహేశ్ తండ్రి పెద్ద నర్సప్ప	202	196	198	222	-	-	-	-
103	197/ ఆ/1/2	పట్టా	మెట్ట		కుర్వ లక్ష్మణ్ తండ్రి పెద్ద లక్ష్మప్ప	202	196	198	222	-	-	-	-
104	197/ ఈ	పట్టా	మెట్ట		మాణిక్యప్ప తండ్రి పకీరప్ప	202	196	198	222	-	-	-	-
105	197/ ఆ/1/ 1/2/1	పట్టా	మెట్ట		జడల జైపాల్ తండ్రి మహిపాల్	202	196	198	222	-	-	-	-
106	197/ రు/2	పట్టా	మెట్ట		గురగాళ్ల మహిబ్యామప్ తండ్రి గురగాళ్ల హన్మప్ప	202	196	198	222	-	-	-	-
107	197/ ఆ/1/ 1/2/2	పట్టా	మెట్ట		బుర్కుకాడి మధు తండ్రి మాణిక్యప్ప	202	196	198	222	-	-	-	-
108	197/ ఆ/2	పట్టా	మెట్ట		బుర్కుకాడి మధు తండ్రి మాణిక్యప్ప	202	196	198	222	-	-	-	-
109	197/ అ	పట్టా	మెట్ట		కుర్వ బాలకృష్ణ తండ్రి కె. చిన్న నర్సప్ప	202	196	198	222	-	-	-	-
110	198/ ఇ	పట్టా	మెట్ట		నీరెటి ఉసెనమ్మ భర్త ఆశప్ప	202	195	199	197	-	-	-	-
111	198/ ఇ1	పట్టా	మెట్ట		నారాయణ తండ్రి చిన్న ఊశన్న	202	195	199	197	-	-	-	-
112	198/ అ1	పట్టా	మెట్ట		ముక్రిపా మాణిక్యమ్మ భర్త పకీరప్ప	202	195	199	197	-	-	-	-
113	198/ అఅ/ఐ	పట్టా	మెట్ట		కుర్వ బొజ్జె వెంకటప్ప తండ్రి బాలప్ప	202	195	199	197	-	-	-	-
114	198/ అఆ2	పట్టా	మెట్ట		వెంకటప్ప తండ్రి చిన్న ఊశన్న	202	195	199	197	-	-	-	-
115	198/ అ1/1/2	పట్టా	మెట్ట	4.36	మసిరప్ప బుగ్గప్ప తండ్రి ఆశప్ప	202	195	199	197	-	-	-	-
116	198/ అ1/1/1	పట్టా	మెట్ట		రవి తండ్రి ఆశప్ప	202	195	199	197	-	-	-	-
117	198/ 1	పట్టా	మెట్ట		బొర మంజుల భర్త వెంకటప్ప	202	195	199	197	-	-	-	-
118	198/ ఆ/2	పట్టా	మెట్ట		ఎస్.సి. శ్వేత భర్త ఎస్.సి.బి. శివ కుమార్	202	195	199	197	-	-	-	-
119	198/ ఆ/1	పట్టా	మెట్ట		స్వరూప భర్త ఎస్.సి. శివకుమార్	202	195	199	197	-	-	-	-
120	198/ అ	పట్టా	మెట్ట		కుర్వ బాలకృష్ణ తండ్రి కె. చిన్న నర్సప్ప	202	195	199	197	-	-	-	-
121	199/ ఆ/అ	పట్టా	మెట్ట		గురగాళ్ళ లక్ష్మమ్మ తండ్రి ఆశప్ప	200	195	190	198	-	-	-	-
122	199/ ఆ	పట్టా	మెట్ట		నీరెటి ఉసెనమ్మ భర్త ఆశప్ప	200	195	190	198	-	-	-	-
123	199/ అ2	పట్టా	మెట్ట		వర్మ మైపాల్ తండ్రి మాణిక్యప్ప	200	195	190	198	-	-	-	-
124	199/ అ1	పట్టా	మెట్ట	3.22	లక్ష్మి భర్త ఆశప్ప	200	195	190	198	-	-	-	-
125	199/ అ1	పట్టా	మెట్ట		బాలమ్మ భర్త శివప్ప	200	195	190	198	-	-	-	-
126	199/ ఆ/ఆ/2	పట్టా	మెట్ట		ఎస్.సి. శ్వేత భర్త ఎస్.సి.బి. శివకుమార్	200	195	190	198	-	-	-	-
127	199/ ఆ/ఆ/1	పట్టా	మెట్ట		స్వరూప భర్త ఎస్.సి. శివకుమార్	200	195	190	198	-	-	-	-
128	226 ఉ	పట్టా	మెట్ట		అశోక్ తండ్రి రాములు	225	229	228	161	-	-	-	-
129	226/ ఇ1	పట్టా	మెట్ట		గటనోళ్ల లక్ష్మమ్మ భర్త హసేనప్ప	225	229	228	161	-	-	-	-
130	226 ఈ1	పట్టా	మెట్ట		ఆకస్‌పల్లి చంద్రప్ప తండ్రి కనకప్ప	225	229	228	161	-	-	-	-
131	226/ ఉ	పట్టా	మెట్ట		నాగనోళ్ళ నాగప్ప తండ్రి రాములు	225	229	228	161	-	-	-	-
132	226/ ఈ	పట్టా	మెట్ట		ఆకస్ పల్లిబుగ్గప్ప తండ్రి కనకప్ప	225	229	228	161	-	-	-	-
133	226/ ఇ2	పట్టా	మెట్ట		బంజెప్ప తండ్రి తమ్మప్ప	225	229	228	161	-	-	-	-
134	226/ ఆ/ఆ2	పట్టా	మెట్ట		ఆకసపల్లి రాములమ్మ భర్త నర్సప్ప	225	229	228	161	-	-	-	-
135	226/ అ1	పట్టా	మెట్ట	1.22	లాలమ్మ భర్త నర్సప్ప	225	229	228	161	-	-	-	-
136	226/ ఆ/1/ 1/1	పట్టా	మెట్ట		నారనోళ్ల వెంకటప్ప తండ్రి ఆశప్ప	225	229	228	161	-	-	-	-
137	226/ ఇ/ఆ/ 1/1	పట్టా	మెట్ట		నారనోళ్ల వెంకటప్ప తండ్రి ఆశప్ప	225	229	228	161	-	-	-	-
138	226/ ఇ/1/ 1/2	పట్టా	మెట్ట		నారనోళ్ల శ్రీను తండ్రి ఆశప్ప	225	229	228	161	-	-	-	-
139	226/ ఇ/ఆ/ 1/2	పట్టా	మెట్ట		నారనోళ్ల శ్రీను తండ్రి ఆశప్ప	225	229	228	161	-	-	-	-
140	226/ ఇ/1/2	పట్టా	మెట్ట		కాశప్ప తండ్రి ఆశప్ప	225	229	228	161	-	-	-	-
141	226/ ఇ/ఆ/2	పట్టా	మెట్ట		కాశప్ప తండ్రి ఆశప్ప	225	229	228	161	-	-	-	-
142	226/ ఆ/ఆ	పట్టా	మెట్ట		శివప్ప తండ్రి బుగ్గప్ప	225	229	228	161	-	-	-	-
143	226/ ఆ/ఆ	పట్టా	మెట్ట		శివప్ప తండ్రి బుగ్గప్ప	225	229	228	161	-	-	-	-
144	226/ అ	పట్టా	మెట్ట		జి. మహిపాల్ తండ్రి నర్సప్ప	225	229	228	161	-	-	-	-
145	226/ అఆ ఇ/1	పట్టా	మెట్ట		బి. బాల్ రాజ్ తండ్రి బాలప్ప	225	229	228	161	-	-	-	-
146	226/ అఐ	పట్టా	మెట్ట		బి. బాల్‌రాజ్ తండ్రి బాలప్ప	225	229	228	161	-	-	-	-
147	226/ ఈ/ఆ	పట్టా	మెట్ట		జి. సాయప్ప తండ్రి మొగులప్ప	225	229	228	161	-	-	-	-
148	226/ అఆ ఇ/2	పట్టా	మెట్ట		బోయిని అనురాధ భర్త మాణిక్యప్ప	225	229	228	161	-	-	-	-
149	227 ఆ4	సీలింగ్	మెట్ట		గుండాల అంజప్ప తండ్రి నర్సిములు	196	226	333	226	-	-	-	-
150	227 అ	సీలింగ్	మెట్ట		గుండాల నర్సింలు తండ్రి నర్సయ్య	196	226	333	226	-	-	-	-
151	227/ ఆ/2/1	సీలింగ్	మెట్ట		కుమ్మరి రాములు తండ్రి మొగులప్ప	196	226	333	226	-	-	-	-
152	227/ ఆ21	సీలింగ్	మెట్ట		కుమ్మరి రాములు తండ్రి మొగులప్ప	196	226	333	226	-	-	-	-
153	227/ ఆ3	సీలింగ్	మెట్ట		కుమ్మరి రాములు తండ్రి మొగులప్ప	196	226	333	226	-	-	-	-
154	227/ ఎ1	సీలింగ్	మెట్ట		బాలప్ప తండ్రి ఆశప్ప	196	226	333	226	-	-	-	-
155	227 ఎ2/ 2/1	పట్టా	మెట్ట	13.05	కె. వసంత భర్త నర్సప్ప	196	226	333	226	-	-	-	-
156	227/ ఆ3	సీలింగ్	మెట్ట		కంక్రమ్మ భర్త హన్మంతు	196	226	333	226	-	-	-	-
157	227/ అ1/1	సీలింగ్	మెట్ట		వర్ధి సాయమ్మ భర్త చంద్రప్ప	196	226	333	226	-	-	-	-
158	227 ఎ2	సీలింగ్	మెట్ట		సుశీలమ్మ భర్త హన్మంతు	196	226	333	226	-	-	-	-
159	227 ఆ2/2	సీలింగ్	మెట్ట		బాబు తండ్రి నర్సప్ప	196	226	333	226	-	-	-	-
160	227 రుఋ	సీలింగ్	మెట్ట		ఆశప్ప తండ్రి చిన్న మొగులప్పకుమ్మరి	196	226	333	226	-	-	-	-
161	227 అ1/2	సీలింగ్	మెట్ట		ఎల్లమ్మ భర్త వర్ధి చంద్రప్ప	196	226	333	226	-	-	-	-
162	227 ఎ2/ 2/2	పట్టా	మెట్ట		కుమ్మరి శివలింగ తండ్రి భర్త రాములు	196	226	333	226	-	-	-	-
163	228 ఆఆ	పట్టా	మెట్ట		బస్సమ్మ భర్త సాయప్ప	227	230	332	226	-	-	-	-
164	228 ఈ/1/1	పట్టా	మెట్ట		నల్లభీమనోళ్ల బుగ్గప్ప తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
165	228 ఈ	పట్టా	మెట్ట		శివప్ప తండ్రి బీష్మన్న	227	230	332	226	-	-	-	-
166	228 అ1/1	పట్టా	మెట్ట		లాలమ్మ భర్త నారాయణ	227	230	332	226	-	-	-	-
167	228 ఇఆ	పట్టా	మెట్ట		లాలమ్మ భర్త నారాయణ	227	230	332	226	-	-	-	-
168	228 ఇ2	పట్టా	మెట్ట		లాలమ్మ భర్త నారాయణ	227	230	332	226	-	-	-	-
169	228 ఇ3	పట్టా	మెట్ట		లాలమ్మ భర్త నారాయణ	227	230	332	226	-	-	-	-
170	228 అ2	పట్టా	మెట్ట		కె.ఎస్ వేణుగోపాల్ తండ్రి ఆశప్ప	227	230	332	226	-	-	-	-
171	228 ఆ/ అ1/1	పట్టా	మెట్ట		జి. నర్సిములు తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
172	228 ఆ/4	పట్టా	మెట్ట		జి. నర్సిములు తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
173	228 ఆ/ అ1/2	పట్టా	మెట్ట		జి సాయప్ప తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
174	228 ఆ/1	పట్టా	మెట్ట		జి. సాయప్ప తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
175	228 ఆ2	పట్టా	మెట్ట	13.26	ఎర్కలి నర్సిములు తండ్రి ఎర్కలి చిన్నబాలప్ప	227	230	332	226	-	-	-	-
176	228 ఆ/ అ1/3	పట్టా	మెట్ట		జి. మాసేప్ప తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
177	228 ఆ/3	పట్టా	మెట్ట		జి. మాసేప్ప తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
178	228 ఆ/ అ1/4	పట్టా	మెట్ట		జి. అంజలప్ప తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
179	228 ఆ/2	పట్టా	మెట్ట		జి. అంజలప్ప తండ్రి మొగులప్ప	227	230	332	226	-	-	-	-
180	228 అ1/2	పట్టా	మెట్ట		గట్టనోళ్ల భీమమ్మ భర్త గట్టనోళ్ల చిన్న ఆశప్ప	227	230	332	226	-	-	-	-
181	228 అ3	పట్టా	మెట్ట		ఎరుకలి వెంకటప్ప తండ్రి చిన్న బుగ్గప్ప	227	230	332	226	-	-	-	-
182	228 అ	పట్టా	మెట్ట		ఎరుకలి వెంకటప్ప తండ్రి చిన్న బుగ్గప్ప	227	230	332	226	-	-	-	-
183	228 అ1/3	పట్టా	మెట్ట		గట్టనోళ్ల ఊసేనప్ప తండ్రి గట్టనోళ్ల శివప్ప	227	230	332	226	-	-	-	-
184	228 ఇ	పట్టా	మెట్ట		గట్టనోళ్ల చిన్న కాశప్ప తండ్రి కాశప్ప	227	230	332	226	-	-	-	-
185	228 ఈ1/2	పట్టా	మెట్ట		నల్లమొల్ల ఎల్లమ్మ భర్త నల్లమొల్ల భీంసప్ప	227	230	332	226	-	-	-	-
186	228/ ఊఆ	పట్టా	మెట్ట		సొలె లక్ష్మి భర్త కె.ఎస్. వేణుగోపాల్	227	230	332	226	-	-	-	-
187	228/ ఏఏ	పట్టా	మెట్ట		సొలె లక్ష్మి భర్త కె.ఎస్. వేణుగోపాల్	227	230	332	226	-	-	-	-
188	229 ఇ	పట్టా	మెట్ట		నారనోళ్ల గోవిందప్ప తండ్రి భీమప్ప	226	238	230	161	-	-	-	-
189	229 అ1/1	సీలింగ్	మెట్ట		నారనోళ్ల వాగప్ప తండ్రి పెద్ద హన్మన్న	226	238	230	161	-	-	-	-
190	229 అ2ఆ	సీలింగ్	మెట్ట		నారనోళ్ల వాగప్ప తండ్రి పెద్ద హన్మన్న	226	238	230	161	-	-	-	-
191	229 అ2ఆ	సీలింగ్	మెట్ట		నారనోళ్ల పెంటప్ప తండ్రి రామప్ప	226	238	230	161	-	-	-	-
192	229 అ3	సీలింగ్	మెట్ట		నారనోళ్ల పెంటప్ప తండ్రి రామప్ప	226	238	230	161	-	-	-	-
193	229 ఆ/4	ఇనాం	మెట్ట		నారనోళ్ల బస్సప్ప తండ్రి శరణప్ప	226	238	230	161	-	-	-	-
194	229 ఆ/3	సీలింగ్	మెట్ట		నారనోళ్ళ చిన్న భీమప్ప తండ్రి శరణప్ప	226	238	230	161	-	-	-	-
195	229 ఆ/1	సీలింగ్	మెట్ట		నారనోళ్ళ పెద్ద భీంప్ప తండ్రి శరణప్ప	226	238	230	161	-	-	-	-
196	229 ఈ1	సీలింగ్	మెట్ట	5.15	నారనోళ్ళ భీములు తండ్రి ఆశప్ప	226	238	230	161	-	-	-	-
197	229 ఉ	సీలింగ్	మెట్ట		వెంకటమ్మ భర్త పెద్ద కాశప్ప	226	238	230	161	-	-	-	-
198	229 ఈ3	సీలింగ్	మెట్ట		నారనోళ్ల వెంకటప్ప తండ్రి ఆశప్ప	226	238	230	161	-	-	-	-
199	229 ఈ2	సీలింగ్	మెట్ట		నారనోళ్ల శ్రీను తండ్రి ఆశప్ప	226	238	230	161	-	-	-	-
200	229 ఆ/2	సీలింగ్	మెట్ట		నారనోళ్ల హన్మంతు తండ్రి శరణప్ప	226	238	230	161	-	-	-	-
201	229 అ1	సీలింగ్	మెట్ట		నారనోళ్ల పాపమ్మ భర్త భీమప్ప	226	238	230	161	-	-	-	-
202	229 ఎ2/1	సీలింగ్	మెట్ట		నారనోళ్ల పాపమ్మ భర్త భీమప్ప	226	238	230	161	-	-	-	-
203	229 ఈ4	సీలింగ్	మెట్ట		కాశప్ప తండ్రి ఆశప్ప	226	238	230	161	-	-	-	-
204	229 అ2/2	సీలింగ్	మెట్ట		నారనోళ్ల అశోక్ తండ్రి వాగప్ప	226	238	230	161	-	-	-	-
205	229 అ	సీలింగ్	మెట్ట		ఎస్. స్వాతి భర్త దేవేంద్రప్ప	226	238	230	161	-	-	-	-
206	238 అ1/2	పట్టా	మెట్ట		గటనోళ్ళ కాశప్ప తండ్రి ఆశప్ప	229	241	237	161	-	-	-	-
207	238 అ2	పట్టా	మెట్ట		గటనోళ్ళ చిన్న కాశప్ప తండ్రి ఆశప్ప	229	241	237	161	-	-	-	-
208	238/ అ3/1	పట్టా	మెట్ట		నారనోళ్ళ భరతమ్మ భర్త నారనోళ్ల చిన్న కశప్ప	229	241	237	161	-	-	-	-
209	238/ ఆ/ఆ/1	పట్టా	మెట్ట		నారనోళ్ళ భరతమ్మ భర్త నారనోళ్ల చిన్న కశప్ప	229	241	237	161	-	-	-	-
210	238 అ2/1/1	పట్టా	మెట్ట		నారనోళ్ళ భరతమ్మ భర్త నారనోళ్ల చిన్న కశప్ప	229	241	237	161	-	-	-	-
211	238/ ఆ/ఆ	పట్టా	మెట్ట		నారనోళ్ల నారాయణ తండ్రి హన్మన్న	229	241	237	161	-	-	-	-
212	238 ఆఆ	పట్టా	మెట్ట		నారనోళ్ల నారాయణ తండ్రి హన్మన్న	229	241	237	161	-	-	-	-
213	238 అ3	పట్టా	మెట్ట		నారనోళ్ల నారాయణ తండ్రి హన్మన్న	229	241	237	161	-	-	-	-
214	238 అ2/ 1/2	పట్టా	మెట్ట		నారనోళ్ల నారాయణ తండ్రి హన్మన్న	229	241	237	161	-	-	-	-
215	238 అ1	పట్టా	మెట్ట		జెట్టిగాళ్ల శ్యామమ్మ భర్త వెంకటప్ప	229	241	237	161	-	-	-	-
216	238 అ1/1	పట్టా	మెట్ట		ఎస్ కాశప్ప తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
217	238 అ	పట్టా	మెట్ట		ఎస్ కాశప్ప తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
218	238 అ2	పట్టా	మెట్ట	8.32	ఎస్ కాశప్ప తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
219	238 ఎ2/1	పట్టా	మెట్ట		ఎస్ సాబప్ప తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
220	238 ఆ/1	పట్టా	మెట్ట		ఎస్ సాబప్ప తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
221	238 అ1/అ	పట్టా	మెట్ట		ఎస్ సాబప్ప తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
222	238 అ1/ అ2	పట్టా	మెట్ట		ఎస్ రమేశ్ తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
223	238/ అ2/2	పట్టా	మెట్ట		ఎస్ రమేశ్ తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
224	238 ఇ/1/2	పట్టా	మెట్ట		ఎస్ రమేశ్ తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	229	241	237	161	-	-	-	-
225	238/ ఇ/ఇ/2	పట్టా	మెట్ట		నారనోళ్ల లక్ష్మి భర్త భర్త నారనోళ్ల చిన్న కశప్ప	229	241	237	161	-	-	-	-
226	238/ అ3/2	పట్టా	మెట్ట		నారనోళ్ల లక్ష్మి భర్త భర్త నారనోళ్ల చిన్న కశప్ప	229	241	237	161	-	-	-	-
227	238 అ2/2	పట్టా	మెట్ట		నారనోళ్ల లక్ష్మి భర్త భర్త నారనోళ్ల చిన్న కశప్ప	229	241	237	161	-	-	-	-
228	238 /ఆ	పట్టా	మెట్ట		గట్టనోళ్ల ఉసేనప్ప తండ్రి చిన్న ఆశప్ప	229	241	237	161	-	-	-	-
229	238 అ3	పట్టా	మెట్ట		గట్టనోళ్ల ఉసేనప్ప తండ్రి చిన్న ఆశప్ప	229	241	237	161	-	-	-	-
230	238/ ఈ/ ఊ3	పట్టా	మెట్ట		ఎస్. భీమమ్మ భర్త భీమప్ప	229	241	237	161	-	-	-	-
231	238/ అ1/2	పట్టా	మెట్ట		నారనోళ్ల పద్మమ్మ భర్త నారనోళ్ల నారాయణ	229	241	237	161	-	-	-	-
232	245/ ఇ/3	పట్టా	మెట్ట		అనంతమ్మ భర్త భీమప్ప	244	156	247	158	-	-	-	-
233	245/ ఇ/2	పట్టా	మెట్ట		అనంతమ్మ భర్త భీమప్ప	244	156	247	158	-	-	-	-
234	245 అ	పట్టా	మెట్ట		అనంతమ్మ భర్త భీమప్ప	244	156	247	158	-	-	-	-
235	245 అ	పట్టా	మెట్ట		గోవిందమ్మ భర్త బస్సప్ప	244	156	247	158	-	-	-	-
236	245 అ2/2	పట్టా	మెట్ట		నారనోళ్ళ భరతమ్మ భర్త నారనోళ్ళ చిన్న కశప్ప	244	156	247	158	-	-	-	-
237	245 ఈ	పట్టా	మెట్ట		నారనోళ్ళ గోవిందమ్మ తండ్రి భీమప్ప	244	156	247	158	-	-	-	-
238	245 అ1	పట్టా	మెట్ట		నారనోళ్ళ నాగప్ప తండ్రి పెద్ద హన్మన్న	244	156	247	158	-	-	-	-
239	245 అ2/3	పట్టా	మెట్ట		నారనోళ్ళ నారాయణ తండ్రి హన్మన్న	244	156	247	158	-	-	-	-
240	245 అ3	పట్టా	మెట్ట		నారనోళ్ళ పెంటప్ప తండ్రి రామప్ప	244	156	247	158	-	-	-	-
241	245 ఇ/4	పట్టా	మెట్ట	4.18	నారనోళ్ళ బస్సప్ప తండ్రి శరణప్ప	244	156	247	158	-	-	-	-
242	245 ఇ/1	పట్టా	మెట్ట		నారనోళ్ళ పెద్ద భీంసప్ప తండ్రి శరణప్ప	244	156	247	158	-	-	-	-
243	245 ఉ1	పట్టా	మెట్ట		నారనోళ్ళ భీములు తండ్రి ఆశన్న	244	156	247	158	-	-	-	-
244	245 ఉ4	పట్టా	మెట్ట		నారనోళ్ళ వెంకటప్ప తండ్రి ఆశప్ప	244	156	247	158	-	-	-	-
245	245 ఉ2	పట్టా	మెట్ట		నారనోళ్ళ శ్రీను తండ్రి ఆశప్ప	244	156	247	158	-	-	-	-
246	245 ఆ/1	పట్టా	మెట్ట		నారనోళ్ళ పాపమ్మ భర్త భీమప్ప	244	156	247	158	-	-	-	-
247	245 ఉ3	పట్టా	మెట్ట		కాశప్ప తండ్రి ఆశప్ప	244	156	247	158	-	-	-	-
248	245 అ2/ 1/1	పట్టా	మెట్ట		ఎస్.కాశప్ప తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	244	156	247	158	-	-	-	-
249	245 అ2/ 1/2	పట్టా	మెట్ట		ఎస్.కాశప్ప తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	244	156	247	158	-	-	-	-
250	245 అ2/ 1/3	పట్టా	మెట్ట		ఎస్. రమేశ్ తండ్రి ఎస్ పెద్ద కాశప్ప	244	156	247	158	-	-	-	-
251	245 ఈ	పట్టా	మెట్ట		నరమోల్ల సాయమ్మ భర్త చిన్న భీంసప్ప	244	156	247	158	-	-	-	-
252	282	పట్టా	మెట్ట		అశోక్ కుమార్ రెడ్డి తండ్రి శివరాంరెడ్డి	281	401	311	285	-	-	-	-
253	282 ఇ	పట్టా	మెట్ట		నేరి రుక్మిణి భర్త విజయభాస్కర్‌రెడ్డి	281	401	311	285	-	-	-	-
254	282 అ	పట్టా	మెట్ట	0.13	నేరి నాగమ్మ భర్త ఎల్లనాథ్‌రెడ్డి	281	401	311	285	-	-	-	-
255	282 ఆ	పట్టా	మెట్ట		జగన్నాథ్ రెడ్డి తండ్రి బస్వంత్ రెడ్డి	281	401	311	285	-	-	-	-
256	282 ఈ	పట్టా	మెట్ట		ప్రభావతి భర్త వల్లభ రెడ్డి	281	401	311	285	-	-	-	-
257	295	పట్టా	మెట్ట	1.13	సుదాకర్ తండ్రి హాసేనప్ప	281	401	311	285	-	-	-	-
258	295/ అ	పట్టా	మెట్ట		కొన్ని కనూజ భర్త కొన్ని రవికుమార్	281	401	311	285	-	-	-	-
259	312/ 2	పట్టా	మెట్ట		ప్రవీణ్ కుమార్ గౌడ్ తండ్రి హన్మయ్య	313	372	370	311	-	-	-	-
260	312/ అ1/2	పట్టా	మెట్ట		ప్రవీణ్ కుమార్ గౌడ్ తండ్రి హన్మయ్య	313	372	370	311	-	-	-	-
261	312/ 1	పట్టా	మెట్ట	13.30	రంజిత్ కుమార్ తండ్రి హన్మయ్య	313	372	370	311	-	-	-	-
262	312/ అ1/1	పట్టా	మెట్ట		రాఘవేందర్ గౌడ్ తండ్రి హాసేనప్ప	313	372	370	311	-	-	-	-
263	312/ అ2	పట్టా	మెట్ట		బింగి రాజయ్య గౌడ్ తండ్రి హాసేనప్ప	313	372	370	311	-	-	-	-
264	312/ అ	పట్టా	మెట్ట		సావిత్రమ్మ భర్త హన్మయ్య	313	372	370	311	-	-	-	-
265	312/ అ2	పట్టా	మెట్ట		సావిత్రమ్మ భర్త హన్మయ్య	313	372	370	311	-	-	-	-
266	341/ ఇ	పట్టా	మెట్ట		గిద్దె నర్సప్ప తండ్రి వాగప్ప	3	342	356	340	-	-	-	-
267	341/ అ	పట్టా	మెట్ట		గిద్దె మోహన్ తండ్రి వాగప్ప	3	342	356	340	-	-	-	-
268	341/ 2	పట్టా	మెట్ట		ఈడ్డి హర్షవర్ధన్ గౌడ్ తండ్రి బుగ్గప్ప	3	342	356	340	-	-	-	-
269	341/ 1/2	పట్టా	మెట్ట	3.31	ఈడ్డి అనంతరాములు గౌడ్ తండ్రి బుగ్గప్ప	3	342	356	340	-	-	-	-
270	341/ అ	పట్టా	మెట్ట		గిద్దె సంజీవమ్మ భర్త నర్సప్ప	3	342	356	340	-	-	-	-
271	341/ 1/1/2	పట్టా	మెట్ట		గోవర్ధన్ గౌడ్ తండ్రి బుగ్గప్ప	3	342	356	340	-	-	-	-
272	341/ 1/1/1	పట్టా	మెట్ట		జనార్దన్ గౌడ్ తండ్రి బుగ్గప్ప	3	342	356	340	-	-	-	-
273	354/ ఆ/1/ 1/1/1	పట్టా	మెట్ట		భీమప్ప తండ్రి తిప్పన్న	355	362	357	353	-	-	-	-
274	354 /ఈ	పట్టా	మెట్ట		రాళ్ళప్ప తండ్రి బస్సప్ప	355	362	357	353	-	-	-	-
275	354 /ఈ	పట్టా	మెట్ట		మీనా భర్త మోహన్ బెలంగ్ జాధవ్	355	362	357	353	-	-	-	-
276	354 /రు2	పట్టా	మెట్ట		వాగుబాయి చిన్న నర్సప్ప తండ్రి మొగులప్ప	355	362	357	353	-	-	-	-
277	354 /ఉ	పట్టా	మెట్ట		పెద్ద ఉసెనప్ప తండ్రి నర్సప్ప శివపురం	355	362	357	353	-	-	-	-
278	354 రు1	పట్టా	మెట్ట		సాయప్ప తండ్రి నర్సప్ప శివపురం	355	362	357	353	-	-	-	-
279	354 /ఇ	పట్టా	మెట్ట		కావలి నర్సింగమ్మ భర్త లక్ష్మప్ప	355	362	357	353	-	-	-	-
280	354 /రు1	పట్టా	మెట్ట		బస్సప్ప మేదరి తండ్రి బస్సప్ప	355	362	357	353	-	-	-	-
281	354 /రు	పట్టా	మెట్ట		వి. రాజు తండ్రి వాగుబాయి పెద్ద ఊసేనప్ప	355	362	357	353	-	-	-	-
282	354/ అ1	పట్టా	మెట్ట	18.17	మహమూద్ మహమూద్ తండ్రి అబ్దుల్ సత్తార్	355	362	357	353	-	-	-	-
283	354/ ఆ/1/ 1/1/2	పట్టా	మెట్ట		అశోక్ బుగ్గప్ప బసమొల్ల తండ్రి బుగ్గప్ప	355	362	357	353	-	-	-	-
284	354/ అ2	పట్టా	మెట్ట		మహమూద్ తండ్రి ఉట్కూర్ అబ్దుల్ ఖాదర్	355	362	357	353	-	-	-	-
285	354/ ఆ/1	పట్టా	మెట్ట		మహమూద్ అమీర్ తండ్రి మహమ్మద్ హాసేన్	355	362	357	353	-	-	-	-
286	354/ ఆ/2	పట్టా	మెట్ట		మహమూద్ సలాం తండ్రి మహమ్మద్ హాసేన్	355	362	357	353	-	-	-	-
287	354/ ఆ/2	పట్టా	మెట్ట		బసమొల్ల భీమప్ప తండ్రి బసమొల్ల ఊసేనప్ప	355	362	357	353	-	-	-	-
288	354/ ఆ/1/2	పట్టా	మెట్ట		బసమొల్ల వెంకటప్ప తండ్రి బసమొల్ల ఊసేనప్ప	355	362	357	353	-	-	-	-
289	354/ ఆ/1/ 1/2	పట్టా	మెట్ట		నవీన్ కుమార్ బాసమొల్ల తండ్రి అశోక్	355	362	357	353	-	-	-	-
290	355/ అ2	పట్టా	మెట్ట		కావలి శివమ్మ భర్త సాయప్ప	356	2542		341	-	-	-	-
291	355/ అ1/1	పట్టా	మెట్ట		జి. నాగమణి భర్త వెంకటరెడ్డి	356	2542		341	-	-	-	-
292	355/ ఆ/1	పట్టా	మెట్ట	14.08	జి. శ్రీనివాస్ తండ్రి నారాయణ	356	2542		341	-	-	-	-
293	355/ అ1/2	పట్టా	మెట్ట		జి. శ్రీనివాస్ తండ్రి నారాయణ	356	2542		341	-	-	-	-
294	355/ ఆ/2	పట్టా	మెట్ట		జి. మహిపాల్ తండ్రి నారాయణ రెడ్డి	356	2542		341	-	-	-	-
295	356	పట్టా	మెట్ట	1.29	కుర్వ మొగులమ్మ భర్త కుర్వ లాలప్ప	356	2542		341	-	-	-	-
296	357/ ఇ	పట్టా	మెట్ట		వాగేందర్ తండ్రి బస్సప్ప	355	362	358	354	-	-	-	-
297	357/ అ1	పట్టా	మెట్ట	15.28	మదిరె పార్వతమ్మ భర్త కప్పప్ప	355	362	358	354	-	-	-	-
298	357/ అ2	పట్టా	మెట్ట		మదిరె బస్వరాజ్ తండ్రి కప్పప్ప	355	362	358	354	-	-	-	-
299	357/ అ	పట్టా	మెట్ట		బస్సప్ప మేదరి తండ్రి బస్సప్ప	355	362	358	354	-	-	-	-
300	358	పట్టా	మెట్ట		పెల్లి తిప్పన్న తండ్రి బుగ్గప్ప	254	359	251	357	-	-	-	-
301	358/ అ	పట్టా	మెట్ట		పెల్లి రామప్ప తండ్రి బుగ్గప్ప	254	359	251	357	-	-	-	-
302	358/ ఈ/1	పట్టా	మెట్ట		రఘురామ్ తండ్రి రాములు	254	359	251	357	-	-	-	-
303	358/ ఇ/1/1	పట్టా	మెట్ట	1.25	బాకలి విజయ భర్త రాములు	254	359	251	357	-	-	-	-
304	358/ అ1/1	పట్టా	మెట్ట	1.25	వడ్ల వెంకటరాములు తండ్రి బ్రహ్మయ్య	254	359	251	357	-	-	-	-
305	358/ అ1/2	పట్టా	మెట్ట		వడ్ల రఘువీరా చారి తండ్రి వడ్ల బ్రహ్మయ్య	254	359	251	357	-	-	-	-
306	358/ ఇ/2	పట్టా	మెట్ట		యెర్ర విజయలక్ష్మి భర్త సాయిబన్న	254	359	251	357	-	-	-	-
307	358/ అ2	పట్టా	మెట్ట		లక్ష్మి ఆశమ్మ భర్త సాయిబన్న	254	359	251	357	-	-	-	-
308	358/ ఈ/2	పట్టా	మెట్ట		ఎర్ర సాయిబన్న తండ్రి చిన్న నర్సప్ప	254	359	251	357	-	-	-	-
309	358/ ఇ/1/2	పట్టా	మెట్ట		వర్కాపూర్ శ్రీనివాస్ తండ్రి ఆశన్న	254	359	251	357	-	-	-	-
310	361/ ఆ/ఆ	పట్టా	మెట్ట		గిద్దె అనంత్ రెడ్డి తండ్రి భీమప్ప	362	423	360	377	-	-	-	-
311	361/ అ	పట్టా	మెట్ట		గిద్దె సావిత్రమ్మ భర్త అనంత్ రెడ్డి	362	423	360	377	-	-	-	-
312	361/ ఆ/1	పట్టా	మెట్ట	4.26	జి. వెంకట్ రెడ్డి తండ్రి దేవేంద్రప్ప	362	423	360	377	-	-	-	-
313	361/ ఆ/2	పట్టా	మెట్ట		జి భీం రెడ్డి తండ్రి దేవేంద్రప్ప	362	423	360	377	-	-	-	-
314	361/ ఆ/3	పట్టా	మెట్ట		జి నర్సిరెడ్డి తండ్రి దేవేంద్రప్ప	362	423	360	377	-	-	-	-
315	362/ 2	పట్టా	మెట్ట		తిమ్మనోళ్ళ అనసూయ భర్త రాంరెడ్డి	357	360	358	363	-	-	-	-
316	362/ 4	పట్టా	మెట్ట		గిద్దె నర్సప్ప తండ్రి వాగప్ప	357	360	358	363	-	-	-	-
317	362/ 1/1	పట్టా	మెట్ట		వేమా రెడ్డి తండ్రి తిమ్మప్ప	357	360	358	363	-	-	-	-
318	362/ ఆ/1	పట్టా	మెట్ట		కుర్వ లాలప్ప తండ్రి వర్సప్ప	357	360	358	363	-	-	-	-

(మిగతా 13వ పేజీలో)

భద్రాద్రి రామయ్యకు 1.52కోట్ల ఆదాయం

భద్రాచలం,సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : భద్రాద్రి సీతారామచంద్ర స్వామి వారికి హుండీల ద్వారా రూ. 1.52 కోట్ల ఆదాయం సమకూరింది. 76 రోజులకు సంబంధించిన హుండీల ఆదాయాన్ని బుధవారం దేవస్థానం ఈవో దామోదర్‌రావు ఆధ్వర్యంలో లెక్కించారు. మొత్తం రూ.1.52కోట్ల నగదుతో పాటు 89గ్రాముల బంగారం, 1,020 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు.

ఆలయ ఆదాయాన్ని బట్టి సిబ్బంది ఉండాలి

» కమిషనర్‌కు అర్చక, ఉద్యోగుల జేఏసీ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న అర్చక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్‌కు అర్చక, ఉద్యోగుల జేఏసీ విజ్ఞప్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక దేవాలయాల్లో సరిపడా సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపింది. నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శైలజా రామయ్యర్‌ను జేఏసీ ఛైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కృష్ణమాచారి తదితరులు బుధవారం కలిశారు. ఆలయ ఆదాయాన్ని బట్టి సిబ్బంది సంఖ్యపై తక్షణం నిర్ణయం తీసుకోవాలని కోరారు.

దసరా బోనస్ ఇవ్వండి: ఆర్టీసీ ఉద్యోగ సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): దసరా పండగ సందర్భంగా ఉద్యోగులకు నెల జీతం బోనస్‌గా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగ సంఘం యాజమాన్యాన్ని కోరింది. ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు సిబ్బంది ఎంతో కష్టపడ్డారని, మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేశారని ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న తెలిపారు. ఏటా సింగరేణి ఉద్యోగులకు దసరా, దీపావళి పండగలకు ఆనవాయితీగా బోనస్‌లు ఇస్తున్నారని, అదే తరహాలో తమకు ఇవ్వాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

గణేష్ చందా ఇవ్వలేదని కుల బహిష్కరణ

జగిత్యాల రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గణేష్ చందా ఇవ్వలేదన్న కోపంతో.. నాలుగు కుటుంబాలను కుల బహిష్కరణ చేసిన అమానుష ఘటన జగిత్యాల జిల్లా కల్లెడ గ్రామంలో చోటు చేసుకుంది. గణేష్ నవరాత్రులకు సంబంధించిన చందా ఇవ్వలేదని కుల పెద్దలు తమ కుటుంబాలను కులం నుంచి వెలివేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమతో ఎవరైనా మాట్లాడితే రూ.25 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించినట్లు వాపోయారు. ఈ ఘటనపై బాధితులు బుధవారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బ్యాట్ కోసమే వెళ్లా.. అడ్డుకోవడంతో హత్య

» బాలిక సహస్ర హత్య కేసు నిందితుడి వెల్లడి

హైదరాబాద్‌సిటీ/సైదాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 12 ఏళ్ల బాలిక సహస్ర హత్య కేసులో నిందితుడైన మైనర్‌ను పోలీసులు జువెనైల్ హోంకు వెళ్లి విచారణ చేశారు. పోలీసులు పిటిషన్ దాఖలు చేయడంతో కోర్టు ఒక రోజు కస్టడీకి అనుమతిస్తూ.. జువైనల్ హోంకే వెళ్లి విచారించాలని ఆదేశించింది. దాంతో కూకట్‌పల్లి ఏసీపీ, ఇన్‌స్పెక్టర్‌లు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు, బాలుడితల్లితో కలిసి సైదాబాద్‌లోని జువెనైల్ హోంకు వెళ్లారు. అక్కడే కస్టడీలోకి తీసుకుని ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విచారించారు. తల్లిని వేరే గదిలో ఉంచి విచారించినట్లు తెలిసింది. క్రికెట్ బ్యాట్ దొంగతనం చేయడానికే సహస్ర వాళ్లింటికి వెళ్లానని, ఇంట్లో ఎవరూ ఉండరని భావించి కత్తితో తాళం తీయాలనుకున్నానని పోలీసుల విచారణలో చెప్పాడని తెలిసింది. కానీ సహస్ర ఒంటరిగా ఉండడం, తనను అడ్డుకుని.. ఆమె తండ్రికి చెప్తానని బెదిరించడంతో ఆవేశానికి లోనై కత్తితో పొడిచానని చెప్పాడని సమాచారం.

రేవంత్‌రెడ్డిని ప్రజలు పట్టించుకోవట్లేదు

» కాంగ్రెస్‌కు ఓటేస్తే మన ఇళ్లు కూలగొట్టే లైసెన్స్ ఇచ్చినట్లే

» మోదీ, రేవంత్.. ఒక్కటేనని మైనార్టీలు గుర్తించాలి: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జనానికి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు ఏమాత్రం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు డిస్‌కనెక్ట్ అయ్యారనేందుకు ఇదే నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్‌నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశం బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే.. జనాల ఇళ్లను కూలగొట్టేందుకు ప్రభుత్వానికి లైసెన్స్ ఇచ్చినట్టేనని వ్యాఖ్యానించారు. హైడ్రా పేరిట బిల్డర్ల వద్ద దోచుకున్న సొమ్మును పంచి జూబ్లిహిల్స్‌లో గెలిచేందుకు రేవంత్ కుట్రచేస్తున్నారని ఆరోపించారు. మోదీ, రేవంత్.. ఒక్కటేనన్న విషయాన్ని మైనార్టీలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీతను గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్న ఆయన.. పరోక్షంగా ఆమే పార్టీ అభ్యర్థి అని సంకేతాలిచ్చారు. కాగా, సోషల్ మీడియా పోస్టులపై కేసులు పెట్టడం చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య విజయమని, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పోస్టులను రీపోస్టు చేసిన శశిధర్‌గౌడ్ అలియాస్ నల్ల బాలుపై నమోదైన 3 కేసులను హైకోర్టు కొట్టివేయడం శుభ పరిణామమని తెలిపారు.

డెంగీతో ఏడేళ్ల బాలిక మృతి

లింగాల ఘనపురం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లాలో డెంగీతో ఏడేళ్ల బాలిక మృతి చెందింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగాలఘనపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన కౌడె ఉపేందర్-అనిత దంపతుల కుమార్తె సంహిత పది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతోంది. చికిత్స నిమిత్తం మొదట జనగామలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందింది.

జూరాల డ్యామ్ దగ్గర కొత్త బ్రిడ్జి

» రూ.121 కోట్లతో నిర్మాణం.. ఉత్తర్వుల జారీ

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డ్యామ్ దగ్గర కొత్త హై లెవల్ రోడ్ బ్రిడ్జి (హెచ్ఎల్ఆర్‌బీ) నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీన్ని డ్యామ్‌కు కొంత దూరంలో.. జోగులాంబ గద్వాల జిల్లా కొత్తపల్లి గ్రామం నుంచి వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామం వరకు నిర్మించాలని నిర్ణయించింది. ఈమేరకు రూ.121.92 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ జీవో నంబరు 408ను జారీ చేశారు. 10మీటర్ల వెడల్పు, ఫుట్‌పాత్‌తో బ్రిడ్జి, అప్రోచ్ రోడ్లు కలుపుకొని మొత్తం 10.5 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుపై డ్యామ్ కమ్ రోడ్డు ఉంది. ఇటీవల డ్యామ్ భద్రత అధికారుల పరిశీలన అనంతరం డ్యామ్‌పై ట్రాఫిక్ అధికంగా ఉండడం, వాహనాల రాకపోకలతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలుపుతూ ఆర్ అండ్ బీకి ఒక నివేదిక ఇచ్చారు. అందులో పలు సూచనలు చేశారు. దాని ప్రకారమే డ్యామ్‌కు కిలోమీటర్ దూరంలో మరో కొత్త బ్రిడ్జిని నిర్మించాలని గతంలోనే నిర్ణయించారు. ఆ నిర్ణయం మేరకు అప్పుడు.. గద్వాల జిల్లా ధరూర్ మండలం రేవులపల్లి నుంచి వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించారు. కానీ పలు సర్వేల అనంతరం గద్వాల జిల్లాలోని కొత్తపల్లి నుంచి వనపర్తి జిల్లా లోని జూరాల వరకు నిర్మించాలని నిర్ణయించారు. దీని ద్వారా గద్వాల, వనపర్తి, నారాయణపేట జిల్లాలకు విస్తృతంగా ప్రయోజనం చేకూరడం, ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతోపాటు వాణిజ్య, పర్యాటక రంగాలకు ఊతమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

12న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ: వీహెచ్

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) :స్వాతంత్ర్యోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం నల్లగొండజిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్మారక స్థూపాన్ని ఈ నెల 12న టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆవిష్కరిస్తారని పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు తెలిపారు.

658	344/అ	పట్టా		0.09	శీలం శశికళ భర్త ప్రభాకర్ రెడ్డి	340	343	342	345	-	-	-	-
659	344/అ1	పట్టా		0.08	శీలం శశికళ ప్రభాకర్ రెడ్డి	340	343	342	345	-	-	-	-
660	345/అ	పట్టా	తరి	0.07	శీలం నర్సిరెడ్డి తండ్రి శేషప్ప	344	352	342	352	-	-	-	-
661	345/ఆ	పట్టా	తరి	0.20	శీలం బసిరెడ్డి తండ్రి నాగప్ప	344	352	342	352	-	-	-	-
662	345/ఆ2	పట్టా	తరి	0.06	అంజనేయులు తండ్రి లక్ష్మారెడ్డి	344	352	342	352	-	-	-	-
663	345/అ1	పట్టా	తరి	0.07	శీలం వెంకటమ్మ భర్త శ్రీనివాస్ రెడ్డి	344	352	342	352	-	-	-	-
664	349/అ	పట్టా	తరి	1.01	శీలం ప్రభాకర్ రెడ్డి తండ్రి మల్ రెడ్డి	347	350	351	348	-	-	-	-
665	349	పట్టా	తరి	1.01	శీలం ప్రభాకర్ రెడ్డి తండ్రి మల్ రెడ్డి	347	350	351	348	-	-	-	-
666	351/అ1	పట్టా	మెట్ట	0.33	శీలం నర్సిరెడ్డి తండ్రి బుగ్గప్ప	337	370	352	313	-	-	-	-
667	351/ఈ	పట్టా	మెట్ట	0.33	శీలం నర్సిరెడ్డి తండ్రి శేషప్ప	337	370	352	313	-	-	-	-
668	351/ఇ	పట్టా	మెట్ట	2.17	శీలం శ్రీనివాస్ రెడ్డి తండ్రి బసిరెడ్డి	337	370	352	313	-	-	[illegible]	-
669	351/ఆ2	పట్టా	మెట్ట	0.32	శీలం మహేందర్ తండ్రి బుగ్గప్ప	337	370	352	313	-	-	[illegible]	-
670	351/అ1	పట్టా	మెట్ట	1.08	శీలం మల్ రెడ్డి తండ్రి నర్సప్ప	337	370	352	313	-	-	-	-
671	351/అ	పట్టా	మెట్ట	1.09	శీలం మల్ రెడ్డి తండ్రి నర్సప్ప	337	370	352	313	-	-	-	-
672	351/ఈ1	పట్టా	మెట్ట	0.32	అంజనేయులు తండ్రి లక్ష్మారెడ్డి	337	370	352	313	[illegible]	2	[illegible]	-
673	351/ఈ2	పట్టా	మెట్ట	0.32	శీలం వెంకటమ్మ భర్త శ్రీనివాస్ రెడ్డి	337	370	352	313	-	-	-	-
674	351/అ3	పట్టా	మెట్ట	0.32	శీలం కవిత భర్త శీలం మహిపాల్	337	370	352	313	-	-	-	-
675	401/1	[illegible]	మెట్ట	0.02	హెచ్. శివకుమార్ తండ్రి మహంతయ్య	393	399	402	403	-	-	-	-
మొత్తం	ఎ. 411.31 గుంటలు												

భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (కేంద్ర చట్టము నెం. 30/2013)లో న్యాయమైన నష్టపరిహారం మరియు పారదర్శక హక్కు యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొనబడిన వారందరికి ఈ ప్రకటన రూపొందించబడింది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, నారాయణ పేట మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నారాయణపేట భూసేకరణ వారి కార్యాలయములో ఏదైనా పని దినములలో పరిశీలించుకొనవచ్చును. తెలంగా ప్రభుత్వం/కలెక్టర్ - కం - సరియైన ప్రభుత్వము పదరు చట్టం యొక్క సెక్షన్ 12లో తెలిపిన మరియు నిర్దేశిత విధంగా వారి పనిని సరిగా చేపట్టుట కొరకు అవసరమైన అన్ని ఇతర చట్టాలను చేయుటకు & భూమిలోనికి ప్రవేశించుటకు మరియు సరిగా చేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తుపల్లాలు తీసుకొనుటకు సబ్ సాయిల్ త్రావ్వుటకు లేదా బోర్ వేయుటకు రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు అతని సిబ్బందిని అధికారిగా అధికారమిచ్చుటకు.

చట్టం సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ యొక్క ముందస్తు ఆమోదాలు లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు/కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూముల పై ఏదేని ఋణభారములు సృష్టించుటకు కారణమగుట లేదా ఏదేని లావాదేవి ఏ వ్యక్తి చేయరాదు.

పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్మెంట్ కొరకు ఆసక్తి/ ప్రభావితమయే వ్యక్తులందరి నుండి క్లెయింలు మరియు సేకరణకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే భూమిలో ఆసక్తి గల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేది నుండి 60 (అరువది) రోజుల లోపల భూమిలో ఆసక్తి గల వ్యక్తులచే జిల్లా కలెక్టర్ / అధికృత సమక్షంలో సమర్పించవచ్చు.

సం/-	సం/-	సం/-
భూసేకరణ అధికారి & రాజస్వమండలాధికారి నారాయణపేట	అదనపు కలెక్టర్(రెవెన్యూ) నారాయణపేట	జిల్లా కలెక్టర్, నారాయణపేట

DIPR R.O.No. 579/LA/PP-Agency/Advt.I/2025-26

సంచార జాతులు అభివృద్ధి చెందాలి: పొన్నం

» రవీంద్రభారతిలో సంచార జాతుల దినోత్సవం

రవీంద్రభారతి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సంచార జాతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని బీసీ సంక్షమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సంచార జాతుల అభివృద్ధికి రూ.400 కోట్లు ప్రకటించగా.. ఇప్పటికే రూ.100 కోట్లు విడుదల చేశామని తెలిపారు. సంచార జాతులకు ఇళ్ల నిర్మాణాలు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. బుధవారం రవీంద్ర భారతిలో సంచారయుక్త జాతుల దినోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ సంచార జాతుల సంఘం అధ్యక్షుడు తీపిరిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, గౌరవ అతిథులుగా మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు హాజరయ్యారు. సంచార జాతులపై సర్వే జరుగుతోందని, వాస్తవ పరిస్థితులు తెలుస్తాయన్నారు. సంచార జాతులు మంచి చదువులతో ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఎంపీ ఈటల మాట్లాడుతూ..ధైర్యానికి, సాహసానికి, త్యాగానికి కొదువ లేని కులాలు సంచార జాతులని అభివర్ణించారు.

ఏపీ గవర్నర్‌ను కలిసిన తెలంగాణ గవర్నర్

» విజయవాడ రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వక భేటీ

అమరావతి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఉదయం రాజ్‌భవన్‌కు వచ్చిన జిష్ణుదేవ్ వర్మను అబ్దుల్ నజీర్ సాదరంగా ఆహ్వానించారు. ఇద్దరు గవర్నర్లు కాసేపు ముచ్చటించుకున్నారు. తెలంగాణ గవర్నర్‌ను ఏపీ గవర్నర్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే తెలంగాణ గవర్నర్ కూడా ఏపీ గవర్నర్‌ను సత్కరించి జ్ఞాపిక అందించారు.

కలుషిత సెలైన్ కాటేసిందా!?

» ఏపీలోని తురకపాలెంలో జ్వర బాధితులకు తొలుత ఆర్ఎంపీ దగ్గరే చికిత్స

» తర్వాత రోగం ముదిరి ఆస్పత్రుల పాలై మృతి

» క్లినిక్‌ను సీజ్ చేసిన వైద్య ఆరోగ్యశాఖ

గుంటూరు మెడికల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఏపీలోని తురకపాలెంలో వరుస మరణాలకు స్థానిక ఆర్ఎంపీ నిర్వాకమే కారణమా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తురకపాలెంలో సంభవించిన మిస్టరీ మరణాలపై లోతుగా అధ్యయనం చేస్తున్న జాతీయ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ దర్యాప్తు బృందాలు.. ఆర్ఎంపీ క్లినిక్‌ను పరిశీలించడంతో కీలక సమాచారం వెలుగుచూసింది. గ్రామంలో జ్వర బాధితులందరూ మొదట ఆ ఆర్ఎంపీ దగ్గరే చికిత్స పొందినట్టు అధికారులు గుర్తించారు. వీరికి సదరు ఆర్ఎంపీ కలుషిత సెలైన్లు ఎక్కించడంతో పాటు శక్తివంతమైన యాంటీబయాటిక్ మందులు వాడినట్లు విచారణలో తేలింది. ఆర్ఎంపీ దగ్గర చికిత్స పొందిన తర్వాతే రోగుల ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించి ఆస్పత్రుల్లో చేరినట్లు పలు బాధిత కుటుంబ సభ్యులు వైద్య నిపుణులకు తెలిపారు. బాధితుల్లో పలువురు మృతిచెందడంతో ఆర్ఎంపీ క్లినిక్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయలక్ష్మి బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పలు శక్తివంతమైన యాంటీబయాటిక్ మందులు స్వాధీనం చేసుకుని క్లినిక్‌ను సీజ్ చేశారు. ప్రస్తుతం ఆర్ఎంపీని అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు.

ఆశ్రమ సీఆర్‌టీలకు వేతనాలు చెల్లించాలి: డీటీఎఫ్

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల(సీఆర్‌టీ)కు వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీలకు ఆరు నెలలుగా వేతనాలు నిలిచిపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, వెంటనే బకాయిలు విడుదల చేయాలని డీటీఎఫ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణే ధ్యేయం

» నీట్ పేరెంట్స్ అసోసియేషన్

హైదరాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణనే ధ్యేయంగా పనిచేస్తామని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణాచారి అన్నారు. హైదరాబాదు ఎల్బీనగర్ లో జరిగిన నీట్ పేరెంట్స్ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా మల్లోజు సత్యనారాయణాచారి, ఉపాధ్యక్షునిగా బొడ్డుపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా పొడిశెట్టి రమేష్ నియామకమయ్యారు. ప్రధాన సలహాదారుగా బీరెల్లి కమలాకర్ రావు, సంయుక్త కార్యదర్శులుగా డి.రఘుపతి, రాజు, కోశాధికారిగా ఎం. శ్రీధర్‌లను ఎన్నుకున్నారు.

గ్రూప్-1పై హైకోర్టు తీర్పును అమలు చేయాలి ఆర్.కృష్ణయ్య

రాంనగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలుచేయాలని, అవకతవకలపై న్యాయ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారుల తప్పిదాలు, అవకతవకల వల్లనే ఈ సమస్య తలెత్తిందన్నారు.మూల్యాంకనంలో లోపాలున్నాయని చెప్పారు. ఒక్క నిరుద్యోగికి కూడా అన్యాయం జరగకుండా ప్రభుత్వం రీవాల్యుయేషన్ చేయించాలని కోరారు.



రామకృష్ణమఠంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

సంస్కారం లేని విద్య.. దండగ కుటుంబ వ్యవస్థను రక్షించుకోవాలి

» మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

కవాడిగూడ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సంస్కారం లేని విద్య పరమ దండగ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులతోపాటు గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠంలో ఉన్న స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్సీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడినప్పుడే అది మనల్ని కాపాడుతుందన్నారు. స్వామి వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్సీ ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా వేలాదిమందిని సంస్కారవంతులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని, సన్మార్గంలో పయనించాలని సూచించారు. పాశ్చాత్య వ్యామోహాలకు లోనుకాకుండా స్వదేశీ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని కోరారు. రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద స్వామి, నిత్యంకుంట నందాజీ తదితరుల పాల్గొన్నారు.

గోవాలో భూకబ్జా కేసు.. హైదరాబాద్‌లో ఈడీ సోదాలు

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గోవాలోని అంజునాలో భూకబ్జా కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)-పణాజీ జోనల్ కార్యాలయ అధికారులు వరుసగా రెండు రోజులపాటు హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించారు. గోవాతో పాటు, హైదరాబాద్‌లోని 13 ప్రాంతాల్లో ఈడీ పత్యేక బృందాలు ఈ సోదాలు జరిపాయి. ఈ కేసులో అరోపణలు ఎదుర్కొంటున్న యశ్వంత్ సావంత్‌తో పాటు మరికొందరి ఇళ్ల, కార్యాలయాల్లో సోమ, మంగళవారం జరిగిన సోదాల్లో రూ.72 లక్షల నగదు, ఏడు వాహనాలు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గోవాలోని కమ్యూనిడాడే భూముల కబ్జాకు సంబంధించి నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తోంది.



భోజన ప్లేట్లతో విద్యార్థుల ఆందోళన

కేజీబీవీలో పురుగుల అన్నం

» ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లో విద్యార్థుల ఆందోళన

నార్నూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన అన్నంలో పురుగులు రావడంతో వారు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. పాఠశాలలో వడ్డించే భోజనంలో తరచుగా పురుగులు వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు. బియ్యాన్ని సరిగా శుభ్రం చేయకుండానే అన్నం వండుతున్నారని, అందుకే పురుగులు ప్లేట్లలోకి వస్తున్నాయని వారు ఆరోపించారు. తమ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. భోజన నాణ్యత, ఇతర మౌలిక వసతులపై పూర్తి వివరాలు సేకరించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కల్వకుంట్ల కుటుంబంతో ఖజానా ఖాళీ: వివేక్

సిరిసిల్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కల్వకుంట్ల కుటుంబం పాలనలో తెలంగాణ ఖజానా ఖాళీ అయ్యిందని రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై కవిత చేసిన ఆరోపణలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సకల జనుల ఆధ్వర్యంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి రాగుల రాములు అధ్యక్షతన మంత్రి వివేక్ వెంకటస్వామికి సిరిసిల్లలో బుధవారం సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులో ఉన్నా సరే ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతిపై హత్యాచారం.. దోషికి 20 ఏళ్ల జైలు

» రూ.1.50 లక్షల జరిమానా.. సిద్దిపేట జిల్లా కోర్టు తీర్పు

» బాలికపై అత్యాచారం కేసులో దోషికి 20 ఏళ్ల జైలు

» సంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు తీర్పు

కోహెడ, సంగారెడ్డి క్రైం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): యువతిపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి సిద్దిపేట జిల్లా కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.1.5 లక్షల జరిమానా విధించింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన 21 ఏళ్ల యువతిని అత్యాచారం, హత్య చేసిన కేసులో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట్‌కు చెందిన పింగళి నరేందర్ రెడ్డి (44) నిందితుడు. నేరం చేసినట్లు నిందితుడు ఒప్పుకోవడంతో పోలీసులు అతడిని మొదట జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు. తర్వాత దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఇరువర్గాల మధ్య 2013 నుంచి వాదనలు కొనసాగుతుండగా, దాదాపు 13 ఏళ్ల తర్వాత సిద్దిపేట మొదటి అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు బుధవారం తుది తీర్పు వెల్లడించింది. మరో కేసులో బాలికపై అత్యాచార నేరం రుజువు కావడంతో దోషికి సంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఝార్ఖండ్‌కు చెందిన కడంబాల జ్ఞానేశ్వర్ అలియాస్ దుర్గాప్రసాద్ (20) జిన్నారం మండలం బొల్లారంలో నివాసముంటూ 2019 మే 3న ఓ ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయాధికారి జయంతి బుధవారం తీర్పునిచ్చారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు మృతి

చింతూరు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. కాంకేర్ జిల్లా అద్నర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు బలగాలు అక్కడికి చేరుకున్నాయి. దీంతో ఇరుపక్షాల మధ్య కాల్పులు జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఒక తుపాకిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

'గాంధీ సరోవర్'కు 98.20 ఎకరాలు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జి హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మిస్తామని వివరించారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ: రేవంత్ అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సీఎం పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ మోగించిన యోధురాలు ఐలమ్మ అని పేర్కొన్నారు. సమ్మక్క-సారక్క, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని గుర్తు చేశారు.

రాజీనామా చేసి.. పోటీ చేద్దాం.. గెలుపెవరిదో చూద్దాం

» కిషన్‌రెడ్డికి రాజాసింగ్ సవాల్

» ప్రస్తుత కమిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రతిన

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కమిటీని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కనుసన్నల్లో వేశారని, ఈ కమిటీతో ప్రభుత్వం ఏర్పడితే తాను రాజకీయ సన్యాసం చేస్తానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యానించారు. రాజీనామా చేసి, స్వతంత్రంగా పోటీ చేసి ఎవరు గెలుస్తారో చూద్దామంటూ ఆయన కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. పార్టీలో తాను ఏ పదవులూ ఆశించలేదని, అయితే పార్టీ నుంచి తనకు ఎలాంటి సహకారమూ లభించలేదన్నారు. అధ్యక్షుడు రాంచందర్‌రావును రబ్బర్ స్టాంప్‌గా మార్చారని, బీజేపీని డమ్మీ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ కుట్రలు చేశారని ఆయన చెప్పారు.

వేరే పార్టీల్లో చేరను

ఇతర పార్టీల్లో చేరనని, ఎప్పటికీ బీజేపీలోనే ఉంటానని రాజాసింగ్ స్పష్టం చేశారు. కేంద్ర పెద్దల పిలుపు కోసం ఎదురుచూస్తున్నానని, వారిని కలిసి పార్టీని నాశనం చేస్తున్నది ఎవరో చెబుతానన్నారు. పార్టీ పెద్దలు చెప్పినట్లు నడుచుకుంటానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలను పరిరక్షించాలని, మతమార్పిడిలను కఠినంగా అరికట్టాలని కూటమి ప్రభుత్వానికి రాజాసింగ్ సూచించారు. హిందువుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందుతారని చెప్పారు. ముస్లింల కోసం కష్టపడినా వారు ఓట్లు వేయరని రాజాసింగ్ వ్యాఖ్యానించారు.



ఆ అధికారం సుప్రీంకు ఉంది

(మొదటి పేజీ తరువాయి)



గవర్నర్‌కు కానీ, రాష్ట్రపతికి కానీ విచక్షణాధికారం ఉంటుందని వాదించారు. ఎన్నికల తర్వాత లేదా ఎవరికీ మెజారిటీ రాని సందర్భంలో, మంత్రి మండలి ఉనికిలో లేనప్పుడే గవర్నర్, రాష్ట్రపతి వ్యక్తిగత విచక్షణతో వ్యవహరించే అవకాశం ఉందని న్యాయస్థానం కూడా భావించినట్టు ఆయన తెలిపారు. అలాంటి సందర్భాల్లో కాకుండా.. ఎన్నికైన ప్రభుత్వ చట్టబద్ధ నిర్ణయాన్ని అమలు చేయకుండా వీల్లేకుండా నిలిపివేసి, వివక్షను పాటించడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి అపకారం చేయడమేనని తెలిపారు. ఉమ్మడి జాబితాలో ఉన్న అంశానికి ఆమోదం తెలపకపోతే కేంద్ర చట్టాలు అమలవుతాయని, అయితే అంత మాత్రాన ఏ ఆమోదమూ తెలపకుండా కొనసాగించడం సరైంది కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆ వాదన తప్పు..

కేంద్రం తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. 1970 నుంచి రాష్ట్రాల శాసనసభలు పంపిన బిల్లుల్లో 90 శాతం నెలరోజుల్లోపే గవర్నర్ల ఆమోదం పొందాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మొత్తం 17,150 బిల్లులు గవర్నర్ల వద్దకు వస్తే కేవలం 20 సందర్భాల్లో మాత్రమే వారు వాటిపై ఎలాంటి నిర్ణయమూ తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టారని తెలిపారు. అందులో ఏడు బిల్లులు.. ఇటీవలికాలంలో తమిళనాడు ప్రభుత్వం రూపొందించనవేనని వెల్లడించారు. గవర్నర్లు కేవలం 'పోస్టుమ్యాన్'లు కారని.. అలా భావిస్తే గవర్నర్ల రాజ్యాంగబద్ధమైన పాత్ర కేవలం అలంకారప్రాయంగా మారుతుందని ఆందోళన వెలిబుచ్చారు. "గవర్నర్ అంటే బుగ్గకార్లు, పెద్ద ఇల్లు ఉండే పోస్టుమ్యాన్‌లాంటివారని వారు వాదిస్తున్నారు. ఈ వాదన రాజ్యాంగపరంగా తప్పు" అని పేర్కొన్నారు. ఏదైనా బిల్లు తన వద్దకు వచ్చినప్పుడు ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ దానికి ఆమోదం తెలపొచ్చు (లేదా) ఆమోదం నిలిపివేయవచ్చు (లేదా) రాష్ట్రపతి పరిశీలనకు పంపవచ్చు (లేదా) అసెంబ్లీకి తిరిగి పంపొచ్చు అని గుర్తుచేశారు. అయితే.. విపక్ష పాలిత రాష్ట్రాలు ఈ నాలుగు ఆప్షన్లలో 'ఆమోదం నిలిపివేత' అనేది తాత్కాలిక ఆప్షన్‌గా భావించి.. ఆ బిల్లును గవర్నర్ అసెంబ్లీకి తిప్పి పంపాలనుకుంటున్నాయని.. కానీ ఆ వాదన వల్ల రాజ్యాంగంలో పేర్కొన్న 'విత్‌హోల్డ్ (ఆమోదం నిలిపివేయడం)' అనే పదమే నిరర్థకం అయిపోతుందని తుషార్ మెహతా వాదించారు. గవర్నర్ కూడా శాసనవ్యవస్థలో ఒక భాగమని.. ఆయనకు ఓటింగ్ హక్కులు లేకపోయినప్పటికీ, ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ ఆమోదంతోనే బిల్లులు ఆమోదం పొందుతాయని, శాసనప్రక్రియలో గవర్నర్‌కు కూడా స్థానం ఉంటుందని గుర్తుచేశారు. "గవర్నర్ ప్రభుత్వ అధికారి కాదు. అధికార పక్షం ఏజెంట్ కూడా కాదు. గవర్నర్ అధికార పార్టీల ఆదేశాల ప్రకారం వ్యవహరించాల్సిన అవసరం లేదు. కొన్ని సందర్భాల్లో ఆయన ఎలాంటి పక్షపాతం లేని తటస్థుడైన మధ్యవర్తిలా ఉండాలి.. ముఖ్యంగా ఏదైనా బిల్లు విషయంలో కేంద్ర, రాష్ట్రాల ప్రయోజనాల మధ్య సంఘర్షణ నెలకొన్నప్పుడు" అని తుషార్ మెహతా పేర్కొన్నారు. అయితే, 1970 నుంచి ఆమోదం పొందిన, పొందని బిల్లులపై కేంద్రం గణాంకాలు ఇవ్వడంపై రాష్ట్రాల తరఫున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మనుసింఘ్వి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో తాము ఇలాంటి వివరాలను ఇవ్వకుండా అడ్డుకున్నారని.. కాబట్టి ఇప్పుడు కేంద్రాన్ని అనుమతించడం తప్పని వాదించారు. వారి వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. "వారు ఇలాంటి వివరాలనే ప్రస్తావించాలనుకున్నప్పుడు మీరు అభ్యంతరం తెలపడంతో మేము అందుకు వారిని అనుమతించలేదు. ఇప్పుడు మీకు అందుకు అనుమతి ఇస్తే వారికి అన్యాయం జరిగినట్టు అవుతుంది" అని పేర్కొంది. కాగా.. గత 55 ఏళ్లలకే కేవలం 20 బిల్లులనే గవర్నర్లుపెండింగ్‌లో పెట్టారని తుషార్ మెహతా చెప్పినప్పుడు.. 2014 తర్వాతే ఇలాంటి వివాదాలు ఎక్కువయ్యాయని కపిల్ సిబల్ ధర్మాసనానికి తెలిపారు.

అటవీ శాఖ సిబ్బంది ఆటవిడుపు!

» జిల్లా కార్యాలయంలోనే పేకాట

» సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోలు వైరల్



అటవీ శాఖ కార్యాలయంలో పేకాట ఆడుతున్న సిబ్బంది

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అది అటవీశాఖ జిల్లా కార్యాలయం.. శాఖాపరంగా పనులపై వచ్చే ప్రజలకు సేవలందించాల్సినది.. కానీ దాన్ని పేకాట స్థావరంగా మార్చేశారు కొందరు ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది. అటవీశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో చోటు చేసుకున్న ఘటన ఇది. ఆ కార్యాలయంలోని కొందరు సిబ్బంది, ఉద్యోగులు కలిసి పేకాట ఆడుతున్న వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా కావడంతో ప్రజలు మండిపడుతున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ చట్టాన్ని రక్షించాల్సిన ఉద్యోగులే ఇలాంటి చర్యలకు పాల్పడటం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే కార్యాలయంలో పేకాట ఆడటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా జిల్లా కార్యాలయాన్ని పేకాట అడ్డాగా మార్చినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని జిల్లాలో జోరుగా చర్చ సాగుతోంది. దీనిపై ఆ శాఖ ఉన్నతాధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు. అయితే ఈ వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో పోలీసులు ఆరా తీస్తున్నట్టు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి శాఖాపరంగా ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.

18 మంది ఎంపీవోలకు పదోన్నతులు

హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పలు జిల్లాలకు చెందిన 18 మంది మండల పంచాయతీ అధికారుల(ఎంపీవో)కు డివిజనల్ పంచాయతీ అధికారులు(డీఎల్‌పీవో)గా రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ జి.సృజన ఓ ప్రొసీడింగ్ జారీ చేశారు. అడహక్ పద్ధతిన ఎంపీవోలకు పదోన్నతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్, నిర్మల్, జగిత్యాల, సిద్దిపేట, మెదక్, సిరిసిల్ల, భూపాలపల్లి, ఆసిఫాబాద్, ఖమ్మం, హన్మంకొండ, మంచిర్యాల జిల్లాల పరిధిలోని ఆయా డివిజన్లను డీఎల్‌పీలుగా పదోన్నతి పొందినవారికి కేటాయించినట్లు తెలిపారు

బీజేపీ, కాంగ్రెస్‌ల నిర్లక్ష్యం.. రైతులకు మరణ శాసనం: హరీశ్



హైదరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో నెలకొన్న యూరియా సంక్షోభంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం పెట్టుకోవడం తప్ప పరిష్కరించడం లేదని, బీజేపీ, కాంగ్రెస్‌ల నిర్లక్ష్య వైఖరి రైతులకు మరణ శాసనంగా మారిందని మాజీమంత్రి హరీశ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పత్తి పూత దశలో, వరి పొట్టదశలో ఉందని, ఇప్పుడు యూరియా వేయకపోతే దిగుబడి రాదంటూ రైతులు పడుతోన్న ఆవేదన చూస్తే గుండె తరుక్కుపోతోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పనికిమాలిన దృష్టి మళ్లింపు రాజకీయాలు మాని, యూరియా సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలున్నా తెలంగాణకు శూన్య హస్తాలే మిగిలాయని, రైతుల సమస్యలు వారికి ఏమాత్రం పట్టడం లేదన్నారు.

బోధన్‌లో ఐఎస్ లింకులు!

(మొదటి పేజీ తరువాయి)

అదుపులోకి తీసుకొని బోధన్ కోర్టులో ప్రవేశపెట్టి ఢిల్లీకి తీసుకెళ్లినట్లు సమాచారం. అతడి నుంచి ఐఎస్ఐఎస్‌కు సంబంధించిన సమాచారాన్ని సేకరించడంతో పాటు ఓ ఎయిర్ పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే స్థానిక పోలీసులు, ఢిల్లీ పోలీసులు ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. 23 సంవత్సరాల ఆ యువకుడు తల్లివద్ద ఉంటున్నట్లు తెలుస్తోంది. తండ్రితో ప్రస్తుతం ఆ కుటుంబానికి సంబంధాలు లేనట్లు సమాచారం.

పిడుగుపాట్లకు 9 మంది బలి

పొలం పనుల్లో ఉన్న రైతులు, కూలీలపై పిడుగుల మృత్యుపాశం



భూమ్‌పూర్ సర్వేష్



పులికల్ సౌభాగ్య



గడిపూడి వీరభద్రరావు



పాయం నర్సయ్య



మహేష్ (ఫైల్)

అయిజ/పెంబి/మధిర రూరల్/సత్తుపల్లి/కామేపల్లి/గుండాల/కొత్తగూడెం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల, నిర్మల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పిడుగుపాట్లకు తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. గద్వాల జిల్లా అయిజ మండలం భూమ్‌పూర్‌లో పత్తిచేలో పనికి వెళ్లిన ముగ్గురు కూ లీలు మృత్యువాత పడ్డారు. బుధవారం సాయంత్రం 4గంటల సమయంలో వర్షం రావడంతో వారు చేలో నుంచి గట్టుపైఉన్న తాటిచెట్టు దగ్గరకు వెళ్లారు. ఆ చెట్టుపై పిడుగుపడడంతో బోయ సర్వేసు(24), ఈడిగ పార్వతి(34), సౌభాగ్య(36) అక్కడికక్కడే మృతిచెందారు. జ్యోతి, రాజు అనే ఇద్దరికి తీవ్ర గాయాలు కావటంతో ఆస్పత్రికి తరలించారు.

✦ నిర్మల్ జిల్లా పెంబి మండలం గుమ్మెన ఎంగ్లాపూర్ గ్రామానికి చెందిన ఆలకుంట ఎల్లయ్య (37), ఆయన భార్య లక్ష్మి (32), మేనమామ బండారి వెంకన్న (50) పత్తి చేనులో కలుపు తీయడానికి వెళ్లారు. సాయంత్రం ఉరుములతో వర్షం మొదలవడంతో మంచె కిందికి వెళ్లారు. మంచెపై పిడుగు పడటంతో ముగ్గురూ అక్కడికక్కడే చనిపోయారు.

ఫోన్ మాట్లాడి కట్ చేయగానే..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేర్వేరుచోట్ల పిడుగులు ఇద్దరు రైతులతో పాటు ఓ యువకుడిని బలి తీసుకున్నాయి. మధిర సమీపంలోని మడుపల్లికి చెందిన రైతు గడిపూడి వీరభద్రరావు (53) పొలంలో కలుపు తీయించేందుకు బుధవారం ఉదయం తన భార్య పద్మతో పాటు పది మంది కూలీలతో వెళ్లాడు. సాయంత్రం వర్షం మొదలై పిడుగుపడటంతో వీరభద్రరావు అక్కడికక్కడే మృతిచెందాడు. వీరభద్రరావు తన తమ్ముడితో ఫోన్‌లో మాట్లాడి కట్ చేసిన తర్వాత రెండు నిమిషాల వ్యవధిలో పిడుగుపడింది. అతని జేబులో ఉన్న ఫోన్ పగిలిపోయింది.

ఫోన్ మాట్లాడుతుండగా..

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మహేష్ (32) కూడా పిడుగుపాటుకు బలయ్యాడు. అతను పశువులను మేతకు తోలుకుని గ్రామ శివారుకు వెళ్లగా సాయంత్రం 4 గంటల సమయంలో భారీ వర్షం మొదలైంది. ఆ సమయంలో ఫోన్ మాట్లాడుతున్న మహేష్‌కు అతి సమీపంలో పిడుగుపడటంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యు లు తెలిపారు.

✦ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం చీమలగూడెం గ్రామానికి చెందిన పాయం నర్సయ్య (50) రోజులాగానే బుధవారం తన మొక్కజొన్న చేనులో కోతులు పడకుండా కాపలాకు వెళ్లాడు. సాయంత్రం ఉరుములు, మెరుపులతో వర్షం మొదలవడంతో చేనులోని మంచె వద్దకు వెళ్లాడు. మంచెను ఆనుకొని ఉన్న చెట్టుపై పిడుగు పడటంతో నర్సయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. రాత్రి 8 గంటల వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతగ్గా.. నర్సయ్య విగతజీవిగా కనిపించాడు.

✦ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురంలో గుగులోత్ బావ్‌సింగ్ అనే రైతు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం స్టేషన్ బేతంపూడిలో ఈసం రాజమ్మ, కొడెం పాపమ్మ, గొగ్గెల శిరీష అనే వ్యవసాయ కూలీలు పిడుగుపాట్లకు గాయపడ్డారు. వీరంతా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

యూరియా కోసం అర్ధరాత్రి నుంచే బారులు!

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతన్నల ఆందోళనలు

» ఎరువుల పంపిణీ కేంద్రాల వద్ద ధర్నాలు, రాస్తారోకోలు

» సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో కుర్చీల ధ్వంసంతో ఉద్రిక్తత

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)



సూర్యాపేట జిల్లా నెమ్మికల్ మన గ్రోమోర్ షాప్ వద్ద క్యూలైన్‌లో ఉంచిన పాస్ పుస్తకాలు, చెప్పులు, కవర్లు

యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలైన్లలో వేచి ఉంటున్న రైతన్నలు.. కొన్ని సందర్భాల్లో సహనం కోల్పోయి ఆందోళనలకు దిగుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని మిరుదొడ్డికి రెండు లారీల యూరియా రాగా, టోకెన్ల కోసం రైతులు ఒక్కసారిగా రైతువేదిక లోపలికి దూసుకెళ్లారు. టోకెన్లు ఇవ్వకుండా సిబ్బంది చేతులెత్తేయడంతో విచక్షణ కోల్పోయిన రైతులు.. అక్కడ ఉన్న కుర్చీలను ధ్వంసం చేశారు. కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా.. పోలీసులు వచ్చాక పరిస్థితి అదుపులోకి వచ్చింది. తూప్రాన్, చిన్నశంకరంపేటలోని సూరారంలో రైతుల మధ్య తోపులాట చోటు చేసుకోవడంతో గందరగోళం నెలకొంది. యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ నిజాంపేటలోని ఎరువుల దుకాణం ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. శివ్వంపేట పీఏసీఎస్ కార్యాలయం, కుకునూరుపల్లి, హవేలీ ఘనపూర్, వెల్దుర్తి మండల పరిధిలోని హస్తాల్‌పూర్, మంగళపర్తి రైతు వేదికలు, ఆగ్రోస్ కేంద్రాల వద్ద రైతులు అధిక సంఖ్యలో క్యూ కట్టారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో రైతులు బైఠాయించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలంలోని ఆత్మకూరు(ఎస్), నెమ్మికల్, ఏపూర్‌లో పోలీసుల పహారా మధ్య యూరియా పంపిణీ చేశారు. అర్ధరాత్రి నుంచే రైతులు బారులు దీరగా.. ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. నెమ్మికల్ సొసైటీ వద్ద 400మీటర్ల మేర తమ వెంట తెచ్చుకున్న వస్తువులను రైతులు క్యూలో ఉంచారు. ఏపూర్‌లో రైతుల మధ్య తోపులాట జరగ్గా.. పోలీసులు నచ్చజెప్పి సముదాయించారు. తమకు యూరియా ఇప్పించాలంటూ కొత్తగూడెం జిల్లా సరిహద్దు మండలాల్లో ఉంటున్న తమ బంధువులు, తెలిసిన వారిని ఛత్తీస్‌గఢ్ రైతులు రైతులు ఆశ్రయిస్తున్నారు. క్యూలైన్లో నిలుచున్నందుకు రోజు కూలీగా రూ.300 వరకు ఇస్తున్నట్లు తెలుస్తోంది. జగిత్యాల జిల్లా పెగడపల్లిలో యూరియా అందలేదంటూ రైతులు ఆందోళన చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లో ప్రధాన రహదారిపై అన్నదాతలు బైఠాయించారు. హనుమకొండ జిల్లాలోని పరకాలలో ప్రధాన రహదారిపై రైతుల గంట పాటు ధర్నా నిర్వహించారు. రాజకీయబలం ఉన్న వారికే బస్తాలు అందుతున్నాయన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని కాన్వాయిగూడేనికి చెందిన కాసాని ఐలయ్య(44).. ప్రమాదానికి గురై మరణించగా.. యూరియా కోసం వెళ్లి వస్తున్న క్రమంలో ఇలా జరిగిందని బంధువులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భూక్యా తండాకు చెందిన భూక్యా నర్సింగ్ యూరియా కోసం మండల కేంద్రానికి బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి గురికాగా, తీవ్ర గాయాలయ్యాయి.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84, RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.